05-12Pg1exHMNWJQEABR:Layout 1 1/1/02 6:26 AM Page 1

సండే వార్త
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 305, పేజీలు : 12 వెల : 6.50

కొండచరియలు విరిగిపడి 47 మంది మృతి 5లో

మణిపూర్‌లో మళ్లీ హింస.. 13 మంది మృతి

# ముంచెత్తుతున్న 'మిచౌంగ్'

- కోస్తాతీరంలో ముందుకు వచ్చిన సముద్రం
- పలు రైళ్ల రాకపోకలు రద్దు
- నిలిచిపోయిన విమానాలు
- విద్యాసంస్థలకు సెలవులు
- రంగంలోకి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు
- నేడు మచిలీపట్నం - బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం
- స్వర్ణముఖి బ్యారేజీ పది గేట్లు ఎత్తివేత
- తిరుమలలో పర్యాటక కేంద్రాలు మూసివేత

**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి :** నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది. జనజీవనం పూర్తిగా స్తంభించింది. పలు రైళ్లను రద్దు చేశారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలోని ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. రహదారులు ఏరులై పారుతు న్నాయి. రోడ్డు మార్గంలో వర్షం నీరు ప్రవహిస్తుండటంతో పలు ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. నెల్లూరు తదితర ప్రాంతాల్లో సుమారు పది గంటల నుంచి విద్యుత్‌కు అంతరాయం కలిగింది. రోడ్లపై చెట్లు కూలిపోయాయి. విద్యుత్ స్థంభాలు ఈదురుగాలులకు వంగిపోయాయి. పంటచేలల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. సిఎం జగన్ స్వయంగా తుఫాను పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేక కంట్రోల్‌రూంలు ఏర్పాటుచేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు సిబ్బంది నిమగ్నమయ్యారు. ఎన్‌ఆర్‌ఎఫ్ బృందాలు ప్రజలకు సహకరించడంలో నిమగ్నమయ్యాయి. నెల్లూరు, బాపట్లతో పాటు పలు ప్రాంతాల్లో సముద్రం సుమారు కిలోమీటరు వరకు ముందుకు వచ్చింది. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. చెన్నైకి 90 కిలోమీటర్లదూరంలో కేంద్రీకృతమైన తుఫాను ప్రస్తుతం గంటకు పదికిలోమీటర్ల వేగంతో ముందుకు సాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. తీవ్ర తుఫాను ప్రభావంతో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. నెల్లూరుకు సమీపంలోని స్వర్ణముఖినది పొంగిపొర్లడంతో బ్యారేజీ గేట్లనుఎత్తివేశారు. కొన్నిగేట్లు మొరాయించడంతో వరద నీరు గేట్ల పైనుంచి ప్రవహిస్తోంది. కృష్ణా, స్వర్ణముఖి, గోదావరి నదులు, సముద్రతీర ≫2



బాపట్ల సమీపంలో సముద్రతీరంలో తుపాను ప్రభావంతో ఈదురుగాలులు

## తుపాను బాధితులకు తక్షణ సాయం అందించండి

### బాధిత జిల్లాలకు రూ. 2 కోట్ల నిధులు

### సహాయక చర్యలు స్వయంగా పర్యవేక్షిస్తా

### దెబ్బతిన్న గుడిసెలకు రూ. 10 వేలు తక్షణ సాయం

### యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం అంచనా

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాన్‌ను అత్యంత సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఎక్కడిక్కడ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి. యుద్ధప్రాతిదికన సహాయక చర్యలు అందించాలన్నారు. తుఫాను బాధితులను ఆదుకోవడానికి ఎంత ఖర్చయిన ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లా యంత్రాంగానికి సహాయక చర్యలకు నిధులు కేటాయించామన్నారు. చిన్న ఫోన్ కాల్ వచ్చిన అధికార యంత్రాంగం స్పందిస్తుందన్నారు. బంగాళా ఖాతంలో తీవ్రవాయుగుండం తుఫాను ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా తీసుకోవాల్సిన సహయక చర్యలపై సిఎం జగన్ సోమవారం ఉదయమే అన్ని తన మజిలీ కార్యాలయం నుంచి సిఎం జగన్ ఎనిమిది జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నత అధికార యంత్రాంగంతో వర్చువల్ సమీక్షాసమావేశం నిర్వహించారు. తుఫాను సహాయకచర్యలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వారికి అవసరమైన సదుపాయాలు సమకూర్చడంపై కీలక ఆదేశాలు జారీ చేసారు. విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగకుండా చూడటం, రోడ్లపై పడిన చెట్లు తొలిగించడం, రవాణా వ్యవస్థకు ఇబ్బంది కలుగకుండా చర్యలు వంటి అంశాలపై ఆయన అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను సందర్భంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం అంత అలస్వతం లేకుండా వ్యవహరించాన్నారు. హుద్‌హుద్ లాంటి పెద్ద, పెద్ద తుఫాన్లను చూసిన అనుభవం మనకు ఉంది. తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉంటూ యంత్రాంగాం సీరియస్‌గా ఉండాల్సిన అనుభవం ఉందన్నారు. బాపట్ల సమీపంలో మంగళవారం సాయంత్రం తుఫాను తీరందాటే అవకాశం ఉంది వాతావరణ అధికారులు ≫2



# 18 నుంచి కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు

### 1,42,34,464 మందికి కొత్తగా కార్డులు ఇచ్చే ఏర్పాట్లు: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపుల్లో గుర్తించిన రోగుల విషయంలో వైద్యఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టిని పెట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆ రోగులకు సకాలంలో మందులు అందించడం ముఖ్యమైన విషయమన్నారు. అంతేకాకుండా ఆస్పత్రుల్లో మందులకు కొరత లేకుండాచూడాలని ఆదేశించారు. జనవరి1 నుంచి రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష -2 ప్రారంభించాలన్నారు. ఈ రెండో దశ కార్యక్రమంలో గుర్తించని దీర్ఘకాలిక రోగులుంటే వారికి అన్ని వైద్య సహకారం అందించాలన్నారు. సోమవారం తన మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించే విషయంలో ఎక్కడా తగ్గొదన్నారు. ఆరోగ్యశ్రీపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కమ్యూనిటీ హెల్ ఆఫీసర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కరులు ఈ విషయంలో విస్తృత ప్రచారం సాగించాలన్నారు. కొత్త ఆరోగ్యశ్రీకార్డులను ఈ నెల 20 నుంచి ఇవ్వాలని భావించామన్నారు..అయితే ముందస్తు షెడ్యూల్‌ను అనుసరించి 18నుంచే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 1,42,34,464 మందికి కొత్తగా కార్డులు ఇచ్చే ఏర్పాట్లుప్రతి ఒక్కరి ఫోన్లో ఆరోగ్యశ్రీ, దిశ యాప్‌లు ఉండాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్యచికిత్సలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. దీర్ఘకాలిక రోగులతో బాధనడుతున్న వారికి సకాలానికి మందులు అందించాలన్నారు. ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేదనే మాట వినపడకూడదన్నారు, ఖాళీలు ఉండకూడదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూత నిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న అంశంపై నిరతరం సమీక్ష చేయాలన్నారు. దిగువ స్థాయి వైద్య సిబ్బంది నుంచి సకాలానికి ఇండెంట్ వస్తే వారికి తగిన సమయానికి మందులు ఇచ్చేందుకు వీలు అవుతుందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రతి గ్రామానికి వెళ్తున్నందున అదే సమయంలో వారికి మందులు అందాయా?., లేవా? అనే దానిపై పరిశీలన చేయాలన్నారు. చైనాలో ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్9ఎన్‌వైరస్ దృష్ట్యా ఇక్కడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి మూడు అంశాలు ప్రధానంగా అమలు చేయాలన్నారు, చికిత్స అవసరమై వారిని ఆస్పత్రులకు పంపించే రోగులకు రూ.500లు ఖర్చులకు ఇవ్వాలన్నారు. అధికారుల నివేదికలను అనుసరించి ప్రస్తుత అంచనాలను బట్టి కంటి చికిత్సలు కాకుండా ఇతర వైద్య చికిత్సలు అవసరమైన వారు 86,690 మంది ఉన్నారన్నారు. ఇందులో 73,602 మందిని ఇప్పటికే చికిత్సకు పంపారు. వీరందరికి పరీక్షలు చేసిన తరువాత వీరిలో చాలా మందికి వైద్యులు మందులు ఇచ్చారన్నారు. వైద్య పరీక్షల తరువాత 16,128 మందిని అడ్మిట్ చేసినట్లు అధికారులు తెలిపారని వారందరికి మంచి చికిత్స అందాలన్నారు. ఇందులో 15,786 మందికి సర్జరీలు, ట్రీట్‌మెంటులు పూర్తయ్యాయని అధికారుల వెల్లడించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి. వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ముర్వా తిరుమల కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జె. నివాస్, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి మంజుల. డిహెచసమణి. ఏపీఎంఎస్‌డీఐడీసీ వీసీ అండ్ ఎండీ డి. మురళిధర్‌రెడ్డి, సెకండరీ హెల్త్ డైరెక్టర్, ఆరోగ్యశ్రీ సీఈఓఎస్ వెంకటేశ్వర్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్. గుల్జార్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సోమవారం రాప్తాడులో జరిగిన వైఎస్సార్సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రలో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

# బడుగులకు మరింత మేలు

### రాప్తాడు బస్సుయాత్ర సభలో మంత్రి మేరుగ నాగార్జున

### సామాజిక సాధికార బస్సుయాత్రకు పోటెత్తిన జనం

**అనంతపురం, డిసెంబరు 4 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం జరిగిన వైఎస్సార్సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం పోటెత్తారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన బస్సు యాత్రకు వేల సంఖ్యలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. రాప్తాడులోని జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద సోమవారం సాయంత్రం జరిగిన సామాజిక సాధికారత సభకు వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, అధ్యక్షత వహించారు. సభలో బాపట్ల ఎంపి నందిగామ సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్‌గెలిస్తే.. ఆంధ్రలో టిడిపి వారి హడావుడి ఏంటి..? పెళ్లిళ్ల వంటి శుభ కార్యక్రమాలు జరిగినప్పుడు బయట విస్తర్లు పడవేస్తే.. కుక్కలు మొరిగినట్లుగా టిడిపి వారి చేష్టలు ఉన్నాయని, ఆయన ధ్వజమెత్తారు. టిడిపి ఆవిర్భావానికి కారకుడైన నందమూరి తారక రామారావుకే టిడిపి ≫2



రాప్తాడు బస్సు యాత్రలో పాల్గొన్న జనం

# రాజధాని అమరావతే..

### మళ్లీ స్పష్టంచేసిన కేంద్రం

**విజయవాడ, డిసెంబరు4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతేనని కేంద్రం మరో స్పష్టం చేసింది. రాజ్యసభలో ఎంపీ జావెద్‌ఖాన్ అడిగిన దేశంలో 36శాతం రాష్ట్రాలకు రాజధా నులు, మాస్టర్ ప్లాన్లులేవన్న విషయం నిజమేనా అంటూ వేసిన ఒక ప్రశ్నకు కేంద్ర పట్టణాభి వృద్ధి శాఖ సహాయ మంత్రి కిశోర్ కిశోర్ లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. దేశంలో 28 రాష్ట్రా లకు రాజధానులున్నాయని స్పష్టం చేసారు. ఆయన విడుదల చేసిన రాజధానుల జాబితాలో ఎపి రాజధానిగా అమరావతిని పేర్కొన్నారు. ఇక రాజధానులన్నింటి మాస్టర్‌ప్లాన్లు ఉన్నాయ న్నారు. అయితే త్రిపుర రాజధాని అగర్తల, నాగాలాండ్ రాజధాని కోహిమలు మినహా అన్ని రాష్ట్రాల రాజధానుల మాస్టర్ ప్లాన్లుకు ఆమోదం లభించిం దన్నారు. ఎపిలో అమరావతిని శాసన రాజధానిగా. విశాఖ పరిపాలనా రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానులుగా చేయాలని సిఎం జగన్ ప్రతిపాదించింది. ఆ మేరకు అసెంబ్లీ తీర్మానం చేసింది. అనంతర పరిణామాల్లో ఈ మూడు రాజధానులపై అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వం రద్దు చేసుకుంది.

అయితే మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. ఇందుకు న్యాయపరమై అంశాలను పరిగ ణనలోకి తీసుకుని తిరిగి బిల్లులు అసెంబ్లీ ఆమోద నిమిత్తం ప్రకటించింది. ఎపిలో హైకోర్టును కర్నూలు హైకోర్టు మార్పు ప్రతిపాదన, రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టుల పరిధిలోనిద న్నారు. ఇరు వైపుల సమన్వయంతో హైకోర్టు మార్పుపై నిర్ణయం తీసుకోవచ్చు నని కేంద్రం స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఉన్న నిబంధనలను అనుసరించి సిఎం జగన్ విశాఖలోను మజిలీ కార్యాల యాన్ని ఏర్పాటు చేసి పరిపాలన చేస్తామని వెల్లడించారు. ఆ దిశలో కొన్ని చర్యలు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో కేంద్రం అమరావతే రాజధాని అని ప్రకటించడమే కాకుండా మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం లభించిందని స్పష్టం చేపింది.

# 90% మందికి సంక్షేమ ఫలాలు

### 5 యేళ్లలో రూ.5 లక్షల కోట్ల వ్యయం

### ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదల సంక్షేమమే లక్ష్యం

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఐదేళ్లలో సిఎం జగన్మోహన్‌రెడ్డి ఏం చేయవచ్చో, ఎలా చేయవచ్చో, ఎంత చేయవచ్చో చేసి చూపించారు. గతంలో ఎన్నడూ, ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఎపిలో ఏదో ఒక విధంగా 90 శాతం మందికి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ఆయనకే దక్కింది. గత బడ్జెట్లలో నీకెంత, నాకెంత అన్న స్థాయి నుండి ఇప్పుడు రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మార్చే గ్రోత్ ఇంజన్‌గా ప్రతీ పైసా ప్రజల కోసమే ఖర్చు చేసి నిరూపించారు. ఈ మేరకు వీటికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించింది. ఏటా రాష్ట్ర బడ్జెట్ రూ.2 లక్షలకోట్లు కాగా, సిఎం జగన్మోహన్‌రెడ్డి హయంలోని ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లతో రాష్ట్ర ప్రజల బాగోగులను ఏ విధంగా మార్చారనేది నిశితంగా పరిశీలిస్తే అర్థమవుతోంది. ఈ ఐదేళ్లలో మొత్తంగా రూ.5 లక్షల కోట్లు ప్రజల బాగు కోసం ఖర్చు చేసి, వారి జీవన ప్రమాణాలు పెంచారు. ఇందులో ప్రత్యక్ష లబ్ధి కింద రూ.3లక్షల కోట్లుకాగా, పరోక్షంగా మరో రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసి 90 శాతం మందికి సంక్షేమ ఫలాలను అందించారు. ఏటా సంక్షేమ క్యాలెండర్‌ను ముందుగానే ప్రకటించి, అందులో పేర్కొన్న సమయాలకు అనుగుణంగా లంచాలు, వివక్షతకు తావు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పధకాలను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం ఉచితంగా అందించారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్‌తో సహా 3,257 వైద్య ప్రకియలకు ఉచిత చికిత్సలతో 46,12,892 మందికి రూ.9,194 కోట్ల విలువైన సేవలు అందించారు. చికిత్స అనంతరం ఆరోగ్య ఆసరా ద్వారా రూ.1,190 కోట్లతో ఇప్పటి వరకూ 19,74,040 మంది రోగుల బాగోగులను పట్టించుకున్న నేత సీఎం జగన్.

ఇక మహిళా సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అక్కచెల్లెమ్మలకు ఉద్యోగ, రాజకీయ సాధికారతకల్పించిన ఏకైకా నాయకుడు జగనేకావడం విశేషం. మహిళా సంక్షేమం కోసం రూ.2.50 లక్షల కోట్లు, కేబినెట్‌లో మంత్రి పదవులు, నామినేటెడ్ పనులు, పోస్టులు, కాంట్రాక్టులలో 50శాతం రిజర్వేషన్ ఇచ్చిన నాయకుడు చరిత్రలో ఇంకెవరూ లేరు. అనతికాలంలోనే దాదాపు 6.50 లక్షల ఉద్యోగులు కల్పించి నిరుద్యోగులకు అండగా నిలిచారు. ఇక భూ సంస్కరణలో కొత్త శకానికి తెరతీసి, భూ వివాదాలకు చరమగీతం పాడటమే కాకుండా, భూ లావాదేవీలను సులభతరం చేసి, ప్రజల ఆస్తులకు భరోసా ఇచ్చిన నేతగా జగనన గుర్తింపు తెచ్చుకున్నారు. కరవు మండలాల్లో వలసలకు స్వస్తి పలికి, నవరత్నాల అమలుతో ఇంటింటా ఆనందం, ఊరూరా సంతోషం తెచ్చారు.

# మిజోరంలో జడ్పీఎందే హవా



### 27 సీట్లతో ప్రభుత్వం ఏర్పాటుకు రెడీ

**ఐజ్వాల్, డిసెంబరు 4:** ఈశాన్య రాష్ట్రం మిజోరమ్‌లో ప్రాంతీయ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేస్తోంది. బిజెపి, కాంగ్రెస్‌లను వెనక్కినెట్టి మిజోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పిఎం) అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేసే మెజార్టీ స్థానాలు గెలుచుకుంది. మొత్తం 40 స్థానాల్లో 27 స్థానాలను జడ్‌పిఎం గెలిచింది. ముందు నుంచి ఫ్రంట్‌రన్నర్‌గా ఉన్న మిజోనేషనల్ ఫ్రంట్‌కు 10 స్థానాలు మాత్రమే లభించాయి. బిజెపికి రెండుస్థానాలురాగా కాంగ్రెస్ ఒకే ఒక్క ≫2

## రైతుల నష్ట నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలి: చంద్రబాబు



**అమరావతి, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంపై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందనే సమాచారం ఆందోళన కల్గిస్తోందని ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సూచించారు. తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగానష్టపోయే అవకాశం ఉందని, ఈనేపథ్యంలో పక్కా ప్రణాళిక ద్వారా అన్నదాతలకు నష్టం జరగ కుండా చూడాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని కోరారు.. గతంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం రైతులు తీవ్రంగా నష్టపోయినా.. ప్రభుత్వం తగురీతిలో స్పందించలేదన్నారు. పంట చేతికొచ్చే సమయంలో తుఫాన్ అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని, ధాన్యం కొనుగోలులోఆంక్షలు తొలగించాలన్నారు. తుఫాన్ బాధిత ప్రజల కోసం షెల్టర్లు, అవసరమైన ఆహారం అందించేం దుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.. టిడిపి కార్యకర్తలు, నేతలు తుఫాన్ బాధితులకు అండగా నిలవాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పలు జిల్లాలపై తుఫాన్ ప్రభావం తీవ్రంగాఉండే అవకాశం ఉందన్నారు.

05-12Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:19 AM Page 1





రైల్వేకోడూరు నియోజకవర్గంలో కొట్టుకుపోయిన కాజ్‌వే



నెల్లూరులో భారీ వర్షాలకు జలమయమైన రోడ్లు

# ముంచెత్తుతున్న 'మిచౌంగ్'

≫ ప్రాంతాల్లో నివాసితులను ఆయా జిల్లాల అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి, వారికి భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నారు. రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, పరిస్థితులను సమీక్షిస్తున్నారు. స్వయంగా సీఎం జగన్, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పరిస్థితులను సమీక్షించి, అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. ఎక్కడికక్కడ సహాయకచర్యలకు క్షేత్రస్థాయి సిబ్బందిని పురమాయిస్తున్నారు. కొన్ని చోట్ల వాతావరణం చల్లబడి, ముసురు వాతావరణం ఏర్పడింది. ఎడ తెరిపిలేకుండా సన్నటి జల్లులతో వానపడుతోంది. తుఫాను ప్రభావిత జిల్లాలన్నింటిలోను ముందస్తు జాగ్రత్త చర్యగా సోమ, మంగళవారాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. తుఫాను కారణంగా మంచుపట్టినట్లు రహదారులపై ముసురు వాతావరణం ఉండటంతో వాహనాల ప్రయాణం ఇబ్బందిగా మారింది. పలు వాహనాలను రోడ్లపక్కగా నిలిపివేశారు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలి రోడ్లపై పడ్డాయి. దాంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది ఏర్పడింది, వాటిని తక్షణ చర్యల్లో భాగంగా రహదారుల నిర్వహణ సంస్థలు, పోలీసులు క్రేనులతో వాటిని తొలిగిస్తున్నారు. విజయవాడ, విశాఖ, గుంటూరు, కాకినాడ, ఏలూరు తదితర నగరాల్లో మోస్తరు వానలైనా ఎడతెరిపిలేకుండా కురుస్తున్నాయి. విజయవాడలో వర్షం ప్రభావం సామాన్య, మధ్యతరగతి జీవనంపై పడింది. తిరుమలలోని తుఫాను ప్రభావం ఉంది. భారీ వర్షాలతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తిరుమలలో పర్యాటక ప్రాంతాలను మూసివేశారు. శ్రీకాళహస్తి సమీపంలోని సర్వముఖి ఆనకట్టవద్ద 2,004 క్యూసెక్కుల మేర నీటి ప్రవాహం కొనసాగుతోంది. వర్షాల కారణంగా నది ప్రవాహం పెరుగుతూ వస్తోంది. దీంతో దిగువ ప్రాంతాల వారిని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని లంక మిట్టకు ముంపు ప్రమాదం పొంచి ఉందని సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు. ఉమ్మడిగోదావరి జిల్లాల్లో వాన ప్రభావం ఉంది. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో కొన్ని జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురుగాలులతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. వరద నీటితో వాగులు,వంకలు పొంగిప్రవహిస్తున్నాయి. ఈదురుగాలులకు విద్యుత్తు తీగలు తెగిపడటంతో కరెంటు సరఫరాను నిలిపివేయడం జరిగింది. వానలో సైతం ఈ తీగలను గుర్తించి తొలగించే ప్రయత్నంలో విద్యుత్తు సిబ్బంది పనిచేస్తున్నారు. తుఫాను కారణంగా బాపట్ల మండలం సూర్యలంక అదవి పల్లెపాలెం తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. సముద్రంలో అలలు ఎగిసిగిసి పడుతున్నాయి, తుఫాను ప్రభావంతో నెల్లూరు నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. 13 పునరావాస కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. దాదాపు 250 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. తుఫాను కారణంగా ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి పాఠశాలలకు విద్యాశాఖ సెలవు ప్రకటించింది., ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తుఫాను ప్రభావం కనిపిస్తోంది. తీర ప్రాంతమైన సూళ్ళూరుపేటలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుంది. తుఫాను ప్రభావంతో దాదాపుగా కోస్తాంధ్ర,రాయలసీమ ప్రాంత జిల్లాల్లో వానలు పడుతున్నాయి.,ఉత్తాంధ్రలోను అక్కడక్కడ వానలు కురుస్తున్నాయి.

# తెలంగాణలో ఇంకా తేలని 'సిఎం'

## కాంగ్రెస్‌లో ఏకాభిప్రాయం రాకపోవడంతో ప్రమాణ స్వీకారం వాయిదా

**హైదరాబాద్, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి ఎంపిక వ్యవహారం ఉత్కంఠతకు తెరలేపింది. సిఎల్‌పి నేత ఎంపిక చేసే బాధ్యత అదిష్ఠానంకు గెలిచిన ఎమ్మెల్యేలు ఇచ్చారు. సిఎల్‌పి నాయకుడు ఎవరనేది ఇంకా అధిష్ఠానం ప్రకటించలేదు. సిఎం పేరు అదిగో ఇదిగో ఇప్పుడే తొందరలోనే ప్రకటిస్తాం. ఏడుగంటలకు ప్రమాణస్వీకారం వుంటుంది అని హడావిడిచేశారు. సిఎం ఎవరనేది అదిష్ఠానం ప్రకటించకుండా వాయిదా వేసింది. ఏఐసిసి పరిశీలకుడు కర్నాటక ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్‌తో పాటు నలుగురు ఎఐసిసి పరిశీలకులను ఢిల్లీకిరమ్మని హైకమాండ్ పిలవడంతో వారు వెళ్లి పోయారు. టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డివైపు కాంగ్రెస్ అదిష్ఠానం మొగ్గుచూపిందని ఆయన పేరు ప్రకటన లాంఛనమే అని తొలుత ప్రచారం జరిగింది. తూర్పు జగ్గారెడ్డి మినహా కాంగ్రెస్ పార్టీలోని హేమాహేమీలు ఎమ్మెల్యేలుగా గెలుపొందటంతో ముఖ్యమంత్రి కుర్చీని ఆశించే ఔత్సాహికుల సంఖ్య ఎక్కువైంది. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సిఎం రేసులో ముందంజలో వుండగా మిగితా నాయకులు ఎన్నిల ప్రచారకార్యక్రమంలో తమ నియోజకవర్గాలకు మాత్రమే పరిమితమై ముఖ్యమంత్రి పరుగుపందెంలో వెనకబడినారు. రేవంత్‌రెడ్డి 63నియోజకవర్గాలలో 87 సమావేశాలలో పాల్గొని ప్రచారం చేశారు.రేవంత్‌కు సిఎం పదవి ఇస్తారనే ప్రచారంతోనే వీరంతా డికేను కలిసినట్లు ప్రచారం జరుగుతుండటంతో సిఎల్‌పి సమావేశంకు ముందు కాంగ్రెస్ సీనియర్లు ఉత్తమ్ కుమార్‌రెడ్డి కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భట్టివిక్రమార్క, దామోదర రాజనర్సింహా, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుతో డికె శివకుమార్ భేటి అయ్యారు.రేవంత్‌కు సిఎం పదవి ఇస్తారనే ప్రచారంతోనే వీరంతా డికేను కలిసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ భేటి అనంతరం వీరంతా సిఎల్‌పి సమావేశం కోసం ఎల్లా హోటల్‌కు బయలుదేరారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపిక బాధ్యత ఇస్తూ సిఎల్‌పి తీర్మానం చేయగానే ఈ అంశంను ఏఐసిసి పరిశీలకులు మల్లికార్జున ఖర్గేకు తెలిపారు. సిఎం అభ్యర్థి పేరును హైకమాండ్ వెంటనే ప్రకటిస్తుందని ఆ వెనువెంటనే సాయంత్రం ఏడుగంటలకు ముఖ్యమంత్రితో పాటు నలుగురు మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేస్తారని హడావిడి చోటు చేసుకుంది. మరోవైపు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారంకు ఏర్పాట్లు చకచక జరిగింది. టెంట్లు, మైకులు కుర్చీలు పెద్ద ఎత్తున రాజ్‌భవన్‌కు చేర్చారు. ప్రమాణస్వీకారం వాయిదా పడిందని తెలియగానే జిఎడి, ప్రోటోకాల్, ఐండ్‌పిఆర్ ఇతర శాఖల అధికారులు రాజ్‌భవన్‌నుంచి వెళ్ళి పోయారు. సోనియాగాంధీ ఇంట్లో జరిగే పార్లమెంటు వ్యూహారచన సమావేశం కంటే ముందే సిఎం అభ్యర్థి ప్రకటన వెలువడుతుందని ప్రచారం జరిగింది. ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన వెలువడలేదు.రేవంత్‌రెడ్డి తోపాటు మంత్రులుగా సీతక్క, భట్టీవిక్రమార్క, ప్రమాణస్వీకారం చేయనున్నారనే వార్తలతో మాజీ పిసిసి చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అలక బూనారు. తనకు ఇప్పుడే మంత్రి పదవిఇవ్వాలని ఆయన డిమాండ్‌చేశారని ప్రచారం జరుగుతోంది. ఢిల్లీలో పార్లమెంటు వ్యూహారచన సమావేశంలో తెలంగాణ అంశమే చర్చకు రాలేదని జయరాం రమేష్ తెలిపారు. మంగళవారం ఉదయం వరకు ఉత్కంఠత నెలకొనే అవకాశం వుంది. సిఎం ఎవరనేది తేల్చేందుకు శివకుమార్ వెంట నలుగురు ఏఐసిసి పరిశీలకులు ఢిల్లీ వెళ్లారు. కాగా, సిఎల్‌పి నాయకుడి పేరు ప్రకటన ఆలస్యం కావడమంటూ ఏమిలేదని కాంగ్రెస్‌కు ఒక విధానం వుంటుందని తెలంగాణ ఇంచార్జ్ మాణికరావ్‌ఠాక్రే మీడియాకు తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:04/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 248920
2nd Prize Rs.7000/- 75115
3rd Prize Rs.3500/-
13745 16263 25460 31186 35192
40229 45086 49130 64553 70306
4th Prize Rs.200/-
1760 3041 4027 4913 5362 6496 7322
7613 8702 9001
5th Prize Rs.100/-
1447 1638 1651 3301 3878 3918 6057
7182 7675 7907
6th Prize Rs.50/-
0005 1895 3460 5140 6722 8091 9318
0191 2006 3648 5348 6953 8165 9436
0212 2014 3870 5635 6998 8181 9459
0243 2113 4007 5747 7102 8285 9569
0458 2236 4054 5811 7171 8356 9656
0484 2297 4188 5849 7199 8624 9803
0738 2356 4311 5886 7204 8682 9854
0957 2543 4467 5889 7208 8700 9889
0982 2629 4613 5978 7375 8718 9895
1034 2643 4756 6129 7481 8780 9908
1094 2865 4768 6175 7945 8817
1288 2932 4813 6256 7961 8987
1629 2933 4831 6355 8019 9025
1680 3020 4981 6538 8029 9216
1766 3310 5048 6541 8062 9233

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 391978
2nd Prize Rs.7000/- 26209
3rd Prize Rs.3500/-
07268 07350 19096 27016 34503
42550 44929 46424 51770 60252
4th Prize Rs.200/-
0268 2036 3264 6148 7112 7387 7435
7682 9384 9970
5th Prize Rs.100/-
0728 1580 1769 3589 5021 6950 7543
7561 8502 9251
6th Prize Rs.50/-
0072 2463 3587 4716 6269 7823 9016
0124 2628 3614 4812 6530 8047 9049
0205 2647 3650 4985 6555 8172 9090
0776 2683 3675 5368 6741 8175 9132
0915 2795 3699 5437 6879 8201 9255
0964 2837 3933 5532 6999 8302 9391
1142 2899 3956 5617 7007 8355 9710
1200 3026 3974 5623 7017 8427 9724
1528 3049 4047 5709 7089 8448 9858
1577 3168 4057 5741 7326 8459 9964
1586 3282 4258 5749 7336 8702
2018 3314 4461 5884 7372 8703
2094 3453 4499 5967 7575 8795
2132 3461 4607 6038 7660 8832
2146 3549 4624 6219 7750 8887

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:04/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 449273
2nd Prize Rs.7000/- 78595
3rd Prize Rs.3500/-
07997 26979 39125 41786 51810
53939 57310 69870 99107 99138
4th Prize Rs.200/-
0072 0238 0699 1988 2119 3132 5132
7723 8392 8556
5th Prize Rs.100/-
0222 0405 1052 1993 2173 6287 6365
8759 8992 9740
6th Prize Rs.50/-
0070 2020 3432 4664 5779 7129 8722
0399 2203 3545 4844 5824 7139 8921
0488 2223 3796 4915 5863 7174 8952
0685 2242 3890 4925 5948 7328 9074
0763 2375 3893 4942 5979 7512 9147
0842 2514 3913 4973 6001 7701 9187
0933 2638 3972 5030 6106 7709 9281
1003 2734 3996 5296 6193 7735 9345
1021 2736 4085 5349 6391 7765 9370
1229 2783 4276 5448 6488 7890 9450
1311 2792 4301 5518 6545 8017
1631 2869 4411 5546 6600 8285
1797 3016 4431 5682 6714 8324
1940 3262 4463 5689 6844 8344
1971 3337 4573 5767 7079 8621

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 779365
2nd Prize Rs.7000/- 62557
3rd Prize Rs.3500/-
27047 30899 35149 36779 51489
70347 72187 74822 82223 97154
4th Prize Rs.200/-
0234 0896 1296 1743 6481 6807 7342
7968 9059 9520
5th Prize Rs.100/-
1106 1877 2358 2820 2967 3160 4970
6774 8008 9003
6th Prize Rs.50/-
0118 1688 2966 4994 7382 8437 9697
0279 1717 3289 5073 7399 8609 9706
0295 1896 3393 5210 7487 8746 9716
0309 2015 3773 5585 7553 8867 9753
0313 2131 3797 5708 7565 8946 9767
0387 2144 3826 5720 7600 9122 9825
0599 2179 4038 5812 7814 9132 9868
0804 2238 4139 5977 7831 9158 9891
0807 2346 4180 6099 7868 9356 9934
1221 2386 4185 6120 7895 9402 9961
1356 2428 4301 6134 8021 9418
1389 2669 4403 6550 8099 9436
1464 2795 4462 6993 8108 9443
1498 2822 4727 7127 8301 9626
1682 2915 4864 7159 8320 9650

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:04/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 561852
2nd Prize Rs.7000/- 19920
3rd Prize Rs.3500/-
09198 11567 31083 32588 55372
66875 76993 81649 84782 97751
4th Prize Rs.200/-
2716 2816 2967 6306 7332 7467 7837
8587 9130 9787
5th Prize Rs.100/-
0276 2886 2941 3226 4026 6823 7889
8865 9140 9921
6th Prize Rs.50/-
0085 1547 3590 4554 5901 7706 9072
0218 1591 3694 4741 6120 7968 9120
0330 1602 3695 4776 6236 8040 9141
0595 1690 3822 4883 6345 8118 9377
0749 1702 3867 5022 6604 8338 9398
0759 1746 3869 5129 6748 8376 9461
1101 1895 3957 5198 6780 8483 9541
1122 1924 3982 5240 6841 8590 9646
1229 1931 3990 5296 6886 8869 9760
1288 1970 4196 5421 6887 8872 9818
1305 2460 4201 5432 6912 8928
1374 2561 4222 5548 7030 8987
1454 2609 4231 5560 7240 8993
1478 2710 4375 5614 7546 9019
1488 3543 4542 5759 7688 9058

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 831467
2nd Prize Rs.7000/- 17470
3rd Prize Rs.3500/-
03902 07060 07120 31291 70250
75351 76047 81731 83239 84221
4th Prize Rs.200/-
0645 2521 5014 5168 6455 6964 7520
8123 8323 8745
5th Prize Rs.100/-
2312 2501 3749 3797 4286 5521 7731
8470 8558 8586
6th Prize Rs.50/-
0009 1757 2983 4362 5501 7148 9060
0278 1790 2991 4590 5595 7270 9200
0301 1793 3077 4638 5654 7700 9215
0325 1879 3080 4665 5846 7789 9365
0417 1892 3207 4708 6067 7797 9388
0458 2310 3252 4787 6167 7819 9577
0711 2383 3349 4823 6269 7943 9829
0765 2427 3526 4835 6311 8012 9898
0811 2510 3781 5011 6383 8177 9929
0959 2577 3893 5085 6386 8288 9953
1316 2687 4023 5090 6388 8292
1393 2781 4143 5139 6746 8851
1402 2785 4202 5336 6767 8936
1425 2848 4204 5424 6805 9038
1680 2864 4297 5456 7133 9053

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:04/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 746103
2nd Prize Rs.7000/- 22589
3rd Prize Rs.3500/-
05681 30584 34392 64744 65503
66421 85559 89113 91929 96544
4th Prize Rs.200/-
0913 2159 3073 4578 4962 5339 5990
6400 7657 9378
5th Prize Rs.100/-
0435 1009 1208 2681 4243 5018 6891
7368 8027 8672
6th Prize Rs.50/-
0057 1263 2547 4136 5629 7626 9354
0155 1311 2850 4229 5667 7761 9477
0229 1355 2881 4263 5850 7782 9595
0380 1765 3019 4527 6030 8024 9628
0381 1795 3110 4549 6240 8079 9646
0406 1821 3197 4628 6288 8229 9721
0592 1849 3233 4638 6444 8283 9776
0653 1903 3354 4683 6517 8383 9782
0684 2029 3398 4913 6813 8428 9790
0838 2047 3410 4973 6906 8649 9959
0855 2102 3445 5011 6943 8665
0943 2112 3624 5278 7052 8776
1096 2333 3896 5436 7139 8940
1168 2349 4027 5540 7174 9137
1216 2418 4029 5572 7425 9189

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 697522
2nd Prize Rs.7000/- 07545
3rd Prize Rs.3500/-
03031 11741 17628 39277 57410
60051 62027 85291 92283 95586
4th Prize Rs.200/-
0394 0454 2202 2236 3125 4189 6168
7245 9926 9990
5th Prize Rs.100/-
0187 1265 2637 2930 3565 5304 7098
7748 7827 8243
6th Prize Rs.50/-
0085 1980 3240 4849 6998 8025 9249
0288 2013 3342 4895 7088 8087 9269
0369 2016 3467 5042 7108 8110 9336
0389 2060 3492 5151 7120 8131 9362
0408 2112 3607 5488 7144 8500 9536
0453 2124 3880 5618 7336 8626 9558
0580 2139 3940 5664 7387 8661 9694
0609 2173 4234 6151 7438 8667 9729
0626 2191 4255 6238 7473 8684 9768
0632 2379 4406 6285 7477 8775 9974
0656 2718 4411 6287 7592 8905
0686 2901 4617 6315 7719 8952
0853 2943 4696 6337 7901 9015
1309 3184 4706 6391 7951 9056
1508 3210 4782 6861 7959 9065

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:04/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 128413
2nd Prize Rs.7000/- 24963
3rd Prize Rs.3500/-
06062 08952 21304 27572 43366
46160 59701 67544 75811 82956
4th Prize Rs.200/-
0170 0455 0747 0878 2513 5004 6351
7231 7795 8891
5th Prize Rs.100/-
0418 4014 4040 4171 4544 6544 6576
6898 8779 9224
6th Prize Rs.50/-
0173 1542 3634 5140 6934 8265 8999
0240 1612 3679 5329 7013 8454 9206
0255 1835 3886 5349 7071 8455 9241
0597 1991 3957 5356 7083 8474 9419
0614 2555 4013 5433 7313 8506 9426
0708 2653 4019 5645 7333 8509 9437
0718 2662 4036 5691 7342 8596 9473
0724 2819 4056 5763 7476 8649 9545
0768 2853 4277 5932 7577 8651 9555
0800 2914 4282 6072 7768 8711 9620
0869 2980 4468 6370 7811 8725
0929 3026 4503 6483 7874 8738
1067 3322 4532 6677 7970 8776
1397 3426 4624 6753 8089 8796
1501 3478 5072 6873 8196 8873

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 938924
2nd Prize Rs.7000/- 54517
3rd Prize Rs.3500/-
02404 10551 37776 54294 61331
63811 64627 72946 93423 98991
4th Prize Rs.200/-
1487 2032 2207 2410 2783 3219 4422
5663 6016 6583
5th Prize Rs.100/-
1281 4218 4748 5415 5636 5931 7277
7279 7978 9487
6th Prize Rs.50/-
0346 1935 3454 4389 5746 7309 8312
0546 1940 3578 4421 5754 7360 8494
0603 1992 3938 4550 5785 7405 8709
0735 2081 3947 4615 5799 7534 8729
0758 2095 3951 4682 5800 7567 8868
0973 2172 4008 4691 5838 7664 8956
0985 2535 4049 4902 6003 7726 9254
1025 2554 4135 5051 6142 7743 9296
1050 2620 4198 5104 6242 7954 9337
1242 2745 4267 5174 6312 7987 9678
1245 2860 4271 5444 6459 8001
1403 2868 4287 5533 6508 8010
1417 2948 4342 5660 6756 8016
1561 2955 4372 5681 6926 8047
1738 3110 4375 5714 7004 8225

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:04/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 187749
2nd Prize Rs.7000/- 76852
3rd Prize Rs.3500/-
19238 19750 21182 21404 32169
32597 32798 43591 54722 65937
4th Prize Rs.200/-
0420 0781 0945 2267 2304 3215 3525
3881 9807 9893
5th Prize Rs.100/-
0663 1335 1359 2247 2650 2812 3590
8629 8734 9843
6th Prize Rs.50/-
0001 1638 2595 4653 6662 7967 9372
0099 1639 2697 4680 6706 8008 9395
0101 1782 2804 4715 6930 8009 9425
0110 1862 2897 4753 6942 8038 9538
0169 1866 2913 4797 6957 8308 9575
0204 1902 2985 4973 6977 8314 9705
0364 2027 3052 5039 7093 8348 9721
0422 2056 3251 5086 7119 8400 9773
0443 2074 3379 5303 7135 8495 9813
0648 2305 3538 5471 7232 8684 9925
0871 2386 3725 5477 7391 8686
1121 2403 3729 6113 7464 8993
1158 2423 3836 6277 7707 9143
1323 2428 3856 6464 7884 9310
1396 2480 3976 6628 7932 9341

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 475453
2nd Prize Rs.7000/- 86387
3rd Prize Rs.3500/-
18700 29592 31703 42241 53435
64215 75700 86843 97205 97999
4th Prize Rs.200/-
0040 1114 2203 2459 3591 3860 5278
5642 6648 8243
5th Prize Rs.100/-
1564 2616 5178 5637 5663 5878 7311
8112 8712 8917
6th Prize Rs.50/-
0108 1568 3226 4646 6278 7273 9002
0473 1815 3305 4721 6303 7278 9059
0480 1844 3436 4951 6503 7489 9061
0686 1846 3554 5022 6515 7558 9183
0716 2108 3762 5201 6530 7564 9184
0852 2136 3834 5364 6579 7678 9209
0853 2154 4063 5383 6681 7792 9213
0945 2223 4105 5387 6683 8014 9214
0956 2344 4130 5388 6759 8088 9264
1016 2512 4259 5399 6820 8403 9434
1037 2595 4290 5657 6923 8436
1118 2623 4405 5697 6943 8461
1193 2652 4436 5969 7135 8537
1250 3104 4551 5987 7222 8925
1397 3111 4578 6187 7253 9000

# సాయం అందించండి

≫ చెబుతున్నారు.ఈ విషయాన్ని అన్ని స్థాయిల అధికార యంత్రాంగం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. గంటలకు 110 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న విషయాన్ని గమనించాలన్నారు. అత్యవసర ఖర్చులకు జిల్లాకు రూ.రెండు కోట్ల చొప్పున నిధులు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసారు.

ప్రతి జిల్లాకు సీనియర్ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించామని తెలిపారు.వీరంతాకూడా జిల్లాల యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తారు. పశువులకు ఎలాంటి ప్రాణ నష్టం రాకూడదన్నారు.ఆ మేరకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.కోతకు వచ్చిన ఖరీఫ్ పంటను కాపాడకోవడం అన్నది చాలా ముఖ్యమన్నారు,నిన్న ఒక్క రోజే 97 వేల టన్నుల ధాన్యాన్ని సేకరించామన్నారు.6.5లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. పంటకోయని ప్రాంతాల్లో వీలైనంత మేర కోయకుండా వాయిదా వేసుకుంటే మంచిది అధికారులు చెప్పుతున్నారు.దీనిపై రైతులకు అవగాహన కల్పించాలి. కోసి ధాన్యాన్ని వెంటనే సేకరించడంపై అధికారులు దృష్టిపెట్టాలి.యుద్దప్రాతిపదికన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడంపై అధికారులు శ్రద్దపెట్టాలన్నారు. తేమ,రంగులాంటి అంశాలను పట్టించుకోకుండా రైతులకు అండగా నిలవాలనా న్నరు.తుఫాను దృష్ట్యా రైతులకు తోడుగా నిలవాల్సి ఉందన్నారు.

అన్ని రకాలుగా రైతులకుతోడుగా నిలవడంఅన్నది అత్యంత ప్రాధాన్యత్తో కూడిన అంశంగా భావించాలన్నారు. 308 శిబిరాలు ఏర్పాటు గుర్తించామని,అప్పటి వరకు 181 తెరిచామన్నారు. అవసరమైన ప్రతి చోట పునారావాస శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఇప్పటికే 5 ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్,5 ఏస్టీఆర్ఎఫ్‌టీమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.ఇతర రాష్ట్రాలకు లేని,మనకు మాత్రమే ఉన్న మరో బలం ఏంటంటే గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ అన్నారు.విలేజీ క్లినిక్స్ అర్బీకేలు కుడా మనకు ఉన్నాయన్నారు.ఇది మనకు ఉన్న పటిష్టమైన బలమన్నారు.ఇతర రాష్ట్రాలకు ఇటువంటి వ్యవస్థలేదన్నారు.అందువలన ఈ యంత్రాంగాన్ని బాగా వినియోగించుకోవాలన్నారు.ప్రజల ప్రాణాలను రక్షించడంలో,తుఫాను వల్ల భారీ వర్షాల వల్ల దెబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వీరి సేవలను వినియోగించుకోవాలన్నారు.సహాయక శిబిరాల్లో వచ్చే ప్రజలకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు.మనం ఉంటే ఎలాంటి సదుపాయాలు కోరుకుంటామో, అలాంటి సదుపాయాలు ఉండాలన్నారు. మందులు, మంచినీరు,మంచి ఆహారం అందించాలన్నారు. కాస్త డబ్బు ఖర్చైనా పర్వాలేదు,సదుపాయాల విషయంలో ఎలాంటి లోటూ రాకూడదన్నారు.క్యాంపు నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వారు ఇంటికి వెళ్లాలన్నారు.ప్రతి ఒక్కరికి రూ.1000,లేదా కుటుంబానికి గతంలో మాదిరిగా కాకుండా రూ.2500లు ఇవ్వాలన్నారు.క్యాంపులకు రాకుండా ఇళ్ళలోకి నీళ్లు చేరిన కుటుంబాల వారి 25 కేజీల బియ్యం,కిలో కందిపప్పు,లీటరు నూనె,కిలో ఉల్లిపాయలు,కిలో బంగాళా దుంపలు ఇవ్వాలన్నారు.ఈ రేషన్ వారికి సక్రమంగా అందించాలన్నారు.గాలులు,వర్షాలు వల్ల గుడిసెలు వంటివి దెబ్బతింటే తక్షణం రూ.10వేలు ఇవ్వాలన్నారు.బాధితుల పట్ల దయతో బాధ్యతతో,మానవత్వంతో సానుభూతితో అందించాలన్నారు.పరిహారాన్ని సకాలంలో అందించాలన్నారు.తుఫాను తగ్గుముఖం పట్టిన 24గంటల్లో వీటిని అందించాలన్నారు.

గ్రామ సచివాలయాలు,వాలంటీర్ల వ్యవస్దను వినియోగించుకుని బాధితులను గుర్తించి వెంటనే వారికి ఇవ్వాల్సి నవి ఇవ్వాలన్నారు.ఎమర్జెన్సీ సర్వీసులు నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. జనరేటర్లును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గర్బిణీలను ఆస్పత్రులకు తరలించాలన్నారు.తుఫాను వల్ల వచ్చే వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాలు యుద్ద ప్రాతిపదికన నిర్వహించాలన్నారు. తుఫాను,వర్షాలు తగ్గాక పంటలకు జరిగిన నష్టంపై వెంటనే ఎన్యుమరేషన్ పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు రవాణా సౌకర్యాలకు అంతరాయం ఏర్పడితే వెంటనే యుద్ద ప్రాతిపదికన వాటిని సరిచేయాలన్నారు,సాధారణ పరిస్థితులను తీసుకురావడంపై ప్రత్యేకాధికారులు దృష్టి పెట్టాలన్నారు. తాను కుడా ప్రజల దగ్గరకు వెళ్ళి, కలెక్టర్లు బాగా చేసారా? లేదా; అని అడుగుతానన్నారు. బాగానే చేసారనే ప్రజలు సంతోషంగా తనకు చెప్పాలన్నారు.తుఫాను బాధిత ప్రాంతాలో తిరుగుతాను,ప్రభుత్వ యంత్రాంగం పనితీరు అడిగి తెలుసుకుంటాను,సహాయం అందలేదు,బాగా చూసుకోలేదన్నా మాట బాధితుల నుంచి వినిపించకూడదన్నారు.సంతృప్తకరస్దాయిలో తుఫాను బాధితులందరికి సహాయంవ అందాలన్నారు. హోం మంత్రి తానేటి వనిత,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాద్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ది శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి,వివిధశాఖల ఉన్నతాధికారులు జి,సాయిప్రసాద్,ఎస్ఎస్ రావత్,బి.రాజశేఖర్,వి.విజయానంద్, మువ్వా తిరుమల కృష్ణబాబు, గోపాలకృష్ణ దివ్వేది, ప్రదుమ్మ, అరుణ్‌కుమార్, జి,వీరపాండియన్, ఎస్.సురేష్ కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బడుగులకు మరింత మేలు

≫అధినేత చంద్రబాబునాయుడు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి అని ఆయన దుయ్యబట్టారు. జన్మభూమి కమిటీల పేరుతో టిడిపి కార్యకర్తలు రాష్ట్రాన్ని దోచుకునే విధంగా చేసి, పాలన కొనసాగించిన చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ది చెప్పాలన్నారు. చంద్రబాబుకు తోడుగా నిలిచిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కూడా చంద్రబాబు నుంచి వెన్నుపోటు తప్పదని ఆయన జోస్యం చెప్పారు. సింహం సింగిల్‌గానే వస్తుంది అన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీ సింగిల్‌గానే పోటీ చేస్తుందని, దమ్ముంటే టిడిపికి పొత్తుల్లేకుండా బరిలోకి దిగాలని సవాల్ విసిరారు. సామాన్య వ్యవసాయ కూలీ అయిన తనను ఢిల్లీలో సభలో కూర్చునే విధంగా చేనసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సిఎం జగన్ వల్ల అణగారిన వర్గాలకు ఎన్నో ఉన్నత పదవులు రానించాయని, స్కూళ్లల్లో ఇంగ్లీష్ విద్యను ప్రవేశ పెట్టారని, అమ్మఒడి ద్వారా పేద పిల్లల భవిష్యత్తునే మార్చే విధంగా చేశారని, ఆయన వివరించారు. రాబోయే ఎన్నికల్లో రాప్తాడులో ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డి, ఎంపిగా గోరంట్ల మాధవ్‌ను, సిఎంగా వైఎస్ జగన్‌ను చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందనిప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసింది అంతా ఇంతా కాదని వెల్లడించారు. అంబేద్కర్ లాంటి ఎందరో మహానుభావులు బడుగు బలహీన వర్గాలకు ఏ మేలు చేయాలనుకున్నారో ఆ మేళ్లను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా చేసి చూపించి అణగారిన వర్గాల్లో మహానేతగా నిలిచిపోయారని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని దీని వల్ల అణగారిన వర్గాలకు రాబోయే రోజుల్లో ఇంకా మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ఎన్నికల ద్వారా రాజకీయాలంటే సినిమాల్లో నటించినంత ఈజీ కాదని పవన్ కల్యాణ్‌కు అర్థమైందన్నారు. హాజరైన ప్రజలను చూస్తే రాప్తాడు ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డిని, మళ్లీ అత్యంత మెజార్టీతో గెలిపించుకోవాలని, ఎంపిగా గోరంట్ల మాధవ్‌ను గెలుపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోమంత్రి గుమ్మనూరు జయరామ్ సభలో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవరత్నాలు పథకాల ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేశారని, సొఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి అంతా ఇంతా కాదని వివరించారు. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ముగ్గురు పెళ్లాలకే న్యాయం చేయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ సామాన్య ప్రజలకు ఏం చేస్తారని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రాప్తాడు నుంచి ప్రకాష్‌రెడ్డి మళ్లీ గెలిపించి సిఎంకు గిఫ్ట్‌గా ఇవ్వాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. టిడిపి హయాంలో రాప్తాడులో రక్తం పారిందని, వైఎస్సార్సీ హయాంలో ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎక్కడా గొడవలు, కక్షలు లేకుండా రక్తపాతం లేకుండా చర్యలు తీసుకున్నారని ఆయన వివరించారు. ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ..సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు వెనక్కు తగ్గడని ఆయన సామాన్యుల పాలిట, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో మేలు చేశారని వెల్లడించారు. రాప్తాడులో ప్రకాష్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య తదితరులు ప్రసంగించారు. ఈ కార్య సభలో ఎమ్మెల్యేలో అనంత వెంకటరామిరెడ్డి, డాక్టర్ సిద్దారెడ్డి, మడకశిర తిప్పేస్వామి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ రంగన్న, వైఎస్సార్సీ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చందు, ఎడిసిసి బ్యాంకు అధ్యక్షులు లిఖిత, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీఎందే హవా

≫ స్థానంలో గెలిచి తన ఉనికిని కాపాడుకుంది. 21స్థానాల మెజార్టీ మార్కును జడ్‌పిఎం దాటి ఎక్కువ స్థానాలు సాధించడంతో ఇపుడు ఈశాన్యరాష్ట్రంలో జడ్‌పిఎం ప్రభుత్వం రాబోతోంది. రెండు పర్యాయాలు రాష్ట్రాని పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ఒకే ఒకస్థానం లభించి అందరినీ ఆశ్చర్యపరిచింది. మాజీ ఐపిఎస్ అధికారి అయిన జడ్‌పిఎం చీఫ్ ముఖ్యమంత్రి అభనయర్థి లాల్దుహోమా, స్టార్ ఇండియన్ ఫుట్ బాలర్ జెజెలాల్‌పెక్లువాలు కూడా విజేతలుగా నిలిచారు. ప్రస్తుత ముఖ్యమంత్రిజెఓరాంతంగా తన ఐజ్వాల్‌ఈస్ట్ వన్ సీటును కోల్పోయారు. డిప్యూటి చీఫ్ మినిష్టర్ తాన్లుయియా, కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు లాల్‌స్వాతావంటివారు ఓటమి పాలయిన వారిలో ఉన్నారు. జడ్‌పిఎం పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులందరినీ ఐజ్వాల్‌కు రావాలని ఆదేశాలు జారీ చేసారు. 2018 ఎన్నికల తర్వాత ఆరు ప్రాంతీయ కూటములనుంచి ఆవిర్భవించిన పార్టీగా జడ్‌పిఎం ఏర్పడింది. 2018లోనే పార్టీ ఎన్నికల్లోపోటీచేసి స్వతంత్ర అభ్యర్థులుగా ఎనిమిది మంది గెలిచారు. అయితే ఆనాడు పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపురాక పోవడంతో అందరూ స్వతంత్రులుగానే పోటీ చేసారు. ఐపిఎస్ అధికారిగా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చిన లాల్దుహోమా మాట్లాడుతూ ఇవేమీ కొత్తకాదని ముందుగానే ఊహించానని, తాను అంచనావేసినట్లే గెలిచినట్లు చెప్పారు. రాష్ట్ర గవర్నర్ హరిబాబును కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరతామన్నారు. జడ్‌పిఎం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను భర్తీచేసేందుకు కృషిచేస్తుందని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అష్టమి రా.12.37, పుబ్బ రా.3.37,
వ.రా.9.35-11.24, దు.ఉ.8.36-9.21,
2) రా.10.04-11.32
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** వాస్తవ పరిస్థితులను బేరీజు వేయడంలో నిర్ణయాలు తీసుకొనడంలో వెనుకటి చురుకుదనం లోపిస్తుంది.

**వృషభం:** డాక్యుమెంట్స్ లోపాలను గుర్తించి నష్టపోకుండా జాగ్రత్త పడతారు. వాహన యోగం.

**మిథునం:** న్యాయ నిపుణుల సలహాలు అవసరమవుతాయి. పొదుపు పథకాలకు గండి పడుతుంది.

**కర్కాటకం:** క్రిమినల్ కేసులకు సంబంధించి పరోక్షంగా ఇబ్బందులు ఎదురవుతాయి.

**సింహం:** ప్రతి విషయాన్ని సూక్ష్మదృష్టితో పరిశీలిస్తారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు

**కన్య:** మీ ఆలోచనలు సవ్యమైన దారిలో ఉండటం వలన ఫలితాలు కూడా మెరుగ్గా ఉంటాయి.

**తుల:** సన్నిహిత మిత్రులతో కలిసి నూతనమైన వ్యాపారాన్ని మొదలు పెట్టడానికి సమాలోచనలు సాగిస్తారు.

**వృశ్చికం:** మీ పై ప్రచారంలో ఉన్న అపవాదులను రూపుమాపుకునే ప్రయత్నాలకు గాను శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. వృద్ధాశ్రమాలను సందర్శిస్తారు.

**మకరం:** మీ మిత్రవర్గంలోని ఒకరితో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**కుంభం:** మెరుగైన జీవితాన్ని సాగించడానికి అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తారు. యోగా చేయండి.

**మీనం:** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విందు కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

05-12Pg3exHMNWJQECR:Layout 1 1/1/02 5:51 AM Page 1



# 'మిచౌంగ్'తో తిరుమలలో నిండిన జలాశయాలు

### గోగర్భమ్, పాపవినాశనం డ్యామ్‌గేట్లు అర్థరాత్రి ఎత్తివేత, భారీవరదనీటితో రేణిగుంట విమానాశ్రయం రన్‌వే మూసివేత




**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో శేషాచలంకొండల్లోని ఐదు జలాశయాలు వరదనీరుతో నిండుకున్నాయి. కొండల్లోంచి వస్తున్న భారీగా వరదనీరుతో పూర్తిస్థాయిలో జలాశయాలు నీటిసామర్థ్యం చేరింది. నీటితో నిండిపోవడంతో సోమవారం రాత్రి గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనం డ్యామ్ గేట్లను ముందు జాగ్రత్తగా తెరచి నీటిని వదిలారు. ఈ కారణంగా లోతటు ్లప్రాంతాల్లోని ప్రజలను టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, అటవీశాఖ అధికారులు తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారుల సహకారంతో సురక్షితప్రాంతాలకు తరలించారు. ఆదివారం ఉదయం నుండి సోమవారం ఉదయం 8గంటల వరకు తిరుమలలోనే 10 సెంటీమీటర్లు వర్షం కురిసింది. మిగిలిన ఆకాశగంగ, కుమారధార, పసుపుధార జలాశయాలు పూర్తి సామర్థ్యంతో నిండిపోయాయి. తిరుపతిజిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తుండటంతో సోమవారం ఉదయం నుండి రేణిగుంట విమానాశ్రయం రన్‌వేపైకి వరదనీరు చేరడంతో తాత్కాలికంగా మూసివేశారు. హైదరాబాద్, విజయవాడ,విశాఖపట్నంనుండి వచ్చిన పలు విమానాలు రేణిగుంటలో ల్యాండింగ్ సమస్యతో వెనక్కువెళ్ళాయి. వాతావరణం పూర్తిగా మారడంతో విమానాలు దిగేందుకు అనుకూలించలేదు. తిరుపతినుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన విమాన ప్రయాణీకులు కూడా తిరుపతికి తిరుగుముఖం పట్టారు. తిరుపతి జిల్లాలో దాదాపు అన్ని మండలాలు, ముఖ్య పట్టణాల్లో పరిస్థితి వరదనీటితో జలమయంగా మారింది.

**తిరుమలలో నిండుకున్న జలాశయాలు:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మూడురోజల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో తిరుమలలోని ప్రధాన జలాశయాలన్నీ వరదనీటితో నిండిపోయాయి. తిరుమలఅంతటా ప్రధాన తాగునీటిని అందిస్తున్న గోగగర్భమ్‌డ్యామ్‌కు పూర్తిస్థాయిలో నీరు చేరింది. 2,894అడుగుల సామర్థ్యం కాగా సోమవారం సాయంత్రానికి 2,890 అడుగుల మేర వరదనీరు నిండిపోయింది. పాపవినాశనమ్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 697.14 అడుగులు కాగా 694అడుగులపైగా నీరు చేరింది. ఆకాశగంగ జలాశయమ్ 865మీటర్లు పూర్తిస్థాయి సామర్థ్యం కాగా 861అడుగులు వర్షపునీటితో కళకళలాడుతోంది. కుమారధార తీర్థమ్ డ్యామ్ పూర్తిస్థాయినీటి మట్టం 898.24 మీటర్లుకాగా 897మీటర్లు నీరుచేరింది. పసుపుధారడ్యామ్ సామర్థ్యం 898.28మీటర్లు కాగా 896మీటర్లు వరదనీటితో జలకళ సంతరించుకుంది. కొండపై జలాశయాలన్నీ పూర్తిస్థాయిలో నిండిపోవడంతో మళ్ళీ భారీవర్షం కురిస్తే గేట్లు తెరిచే అవకాశం ఉందని టిటిడి నీటి విభాగం వర్గాలు తెలిపాయి. కాగా సోమవారం రాత్రికి గోగగర్భమ్‌డ్యామ్, పాపవినాశనమ్ డ్యామ్ గేట్లు తెరిచి వరదనీటిని విడుదల చేశారు. వరదనీటితో నిండినజలాశయాలతో మరో ఏడాది వరకు తిరుమలకు తాగునీటి కష్టాలు తొలగిపోయినట్లేనని టిటిడి అధికారులు సమాచారం.

**రేణిగుంటవిమానాశ్రయం రన్‌వే మూసివేత:** తుఫాన్ ప్రభావంతో భారీవర్షాలతో తిరుపతికి సమీపంలోని రేణిగుంట విమానా శ్రయం రన్‌వేపైకి వరదనీరు చేరింది. వరదనీటితో విమానాశ్రయం మునగడంతో రన్‌వేను తాత్కాలికంగా సోమవారం రాత్రి వరకు మూసివేశారు. మళ్ళీ సోమవారం రాత్రి భారీ వర్షాలు కురిస్తే మంగళవారం కూడా ఇదే పరిస్థితి ఎదురుకానుంది. ముందుజాగ్రత్తగా విమానాల సర్వీసులను రద్దుచేసే సూచనలు ఉన్నాయనేది విమానాశ్రయ వర్గాల సమాచారం. మిచౌంగ్ తుషాన్‌తో తిరుపతి ,చిత్తూరుజిల్లాలు పూర్తిగా వరదనీటితో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



## ముంచుకొస్తున్న 'మిచౌంగ్'

### అప్రమత్తంగా ఉండండి

### ప్రజలకు ఆసరాగా నిలవండి

### టిడిపి శ్రేణులకు లోకేష్ పిలుపు

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి మిచౌంగ్ తుఫాన్ ముప్పు పొంచి ఉందని, విపత్తుల సంస్థ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని టిడపిఇ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. తుఫాన్ సహాయక చర్యల్లో టిడిపి నేతలు , కార్యకర్తలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మిచౌంగ్ తుఫాన్ తీవ్రత దృష్ట్యా యువగళం యాదయాత్రకు విరామం ప్రకటించానని తెలిపారు. విపత్తుల సంస్థ జారీ చేసిన హెచ్చరికలను ప్రజలు ఎప్పటికపుడు గమనిస్తూ జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావొద్దని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా మొబైల్ ఫోన్లు, చార్జింగ్ ఉంచుకోవాలని , శిథిల భవనాల్లో అస్సలు ఉండొద్దని హెచ్చరించారు. టిడిపి కేడర్ స్వచ్ఛందంగా తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాలని, ప్రజలకు అండగా నిలవాలని లోకేష్ పిలుపునిచ్చారు.

## ఆగిన యువగళం 7నుంచి పునఃప్రారంభం

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తుఫాన్‌కారణంగా రెడ్ అలర్ట్ ప్రకటించినందున టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రకు 3 రోజులపాటు విరామం ప్రకటించినట్టు పార్టీ పేర్కొంది.ప్రస్తుతం పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి తీరంలో పొన్నాడ శీలంవారిపాకల వద్ద యువగళం పాదయాత్ర చేరుకుని ఉంది. తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం,ఈదురు గాలులు వీస్తున్నాయి.. తుఫాన్ ప్రభావం తగ్గాక ఈనెల 7న మళ్లీ శీలంవారి పాకల నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు.

# యుద్ధ వీరులకు నివాళులర్పించిన ఇఎన్‌సి

### ఎట్ సీ వార్ మెమోరియల్ వద్ద నేవీ డే వేడుకలు



**విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త:** నేవీ దినోత్సవం సందర్భంగా సోమవారం యుద్ధ వీరులకు ఈఎన్‌సీ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో గల అమరవీరుల స్తూపంవద్ద నివాళులర్పించారు. విక్టరీ ఎట్ సీ వార్ మెమోరియల్ వద్ద వైస్ అడ్మ్‌రాజేష్ పెంధార్కర్ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీసు కమిషనర్ సాయి కాంత్ వర్మ, జీవిఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ,మాజీ వైస్ ప్రెసిడెంట్ నేవీ ఫౌండేషన్ వైజాగ్ చాప్టర్ ఎడిఎంటి సుధాకర్ అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ 1612 లో సూరత్ లో మొదటి నావికా స్థావరం స్థాపించబడినప్పుడు భారత నౌకాదళం యొక్క ప్రయాణం తరచుగా బ్రిటీష్ ఇండియా కంపెనీతో ముడిపడి ఉండేదని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ భారతదేశం యొక్క సముద్ర వారసత్వం తోపాటు సముద్రయాన వారసత్వం 10 ,11 వ శతాబ్దాలలో చోళ సామ్రాజ్యం నాటివి అని మరాఠా నౌకాదళం శతాబ్దాలుగా పరివర్తనకు ఇటీవలి ఉదాహరణ అని అన్నారు ప్రారంభ రోజుల నుండి నేటి ఆధునిక సాంకేతికంగా అభివృద్ధి చెందిన శక్తి వరకు భారత నౌకాదళం అద్భుతమైన వారసత్వాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ట్రఫాల్గర్ యుద్ధం జ్ఞాపకార్థం నేవీ డే (అప్పటి రాయల్ ఇండియన్ నేవీ) యొక్క మొదటి పునరావృతం 21 అక్టోబర్ 1944 న జరుపబడిందని చెప్పారు. 1972 మే లో సీనియర్ నేవల్ అధికారి కాన్ఫరెన్స్ సందర్భంగా నేవీ డే ప్రస్తుత అవతార్‌లో ఉండేదని నేవీ డే అప్పటి నుండి 1971 నాటి భారతదేశం - పాకిస్తాన్ యుద్ధంలో అరేబియా సముద్రం బంగాళాఖాతంలో జరిగిన అత్యంత విజయవంతమైన నౌకాదళ చర్య జ్ఞాపకార్థం జరుపుకుంటారని వివరించారు. దీని ప్రకారం నేవీ వీక్ ప్రతి ఏడాది డిసెంబర్ 1 నుండి 7 వ తేదీ వరకు నిర్వహించబడుతుందని అయితే డిసెంబర్ 4 వ తేదీ న నేవీడే గా గుర్తించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ఈఎన్‌సీ లోని సిబ్బంది తోపాటు సేశ సేవకు మాజీ ఉద్యోగులు అధికారులు, అనాధికారులు పాల్గొన్నారు.

## పుణ్య స్నానాలకు వెళ్లి శారదానదిలో ఇద్దరు మహిళలు మృతి

### జోగారావుపేటలో విషాదం

**కశింకోట డిసెంబరు 4 ప్రభాతవార్త:** కార్తీక మాసం పురస్కరించుకొని పుణ్యస్నానాలకు శారదా నదిలోకి దిగిన ఇద్దరు మహిళలు నీటి ప్రవాహంలో చిక్కుకొని మృతి చెందిన ఘటన అనకాపల్లి జిల్లా కశింకోట మండలం జోగారావుపేటలో చోటుచేసుకుంది. కశింకోట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కార్తీక సోమవారం మూడవ వారం కావడంతో జోగారావుపేటకు చెందిన 5గురు మహిళలు నదిస్నానానికి సోమవారం తెల్లవారుజామున శారదానదికి వెళ్ళారు.నదిలో స్నానాలు చేసి దీపాలు వెలిగించి నదిలో వదులుతున్న సమయంలో నలుగురు మహిళలు కాలుజారి నదిలో పడడంతో అక్కడ లోతు ఎక్కువడా ఉండడంతో ఒక మహిళ తేరుకొని ఒడ్డుకు చేరుకుంది.మిగతా ముగ్గురు మునిగిపోతుండగా ఒడ్డున ఉన్న ఆమే చీరఅందించి ఒకరిని అతిక ష్టం గా ఒడ్డుకు లాగి కాపాడకలిగింది. ఆమే అప్పటికే స్మృహ కోల్పోయింది. వారిలో మారేపురెడ్డి లక్ష్మి(40),అరట్ల మంగ(35) మృతి చెందారు. మృతులు వ్యవసాయ కుటుంబాలకు చెందినవారు. విషయం తెలుసుకున్న కశింకోట అదనపు ఎస్సై జె.నాగేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతులు మారేపురెడ్డి లక్ష్మి(40),అరట్ల మంగ(35)(ఫైల్)

## రేవంత్‌రెడ్డి చంద్రబాబు శిష్యుడే: జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయమని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రేవంత్‌రెడ్డిని చంద్రబాబు నాయుడు రాజకీయాలు తీసుకొని వచ్చారని, చంద్రబాబునాయుడు శిష్యుడే రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం తాడిపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో టిడిపి, కాంగ్రెస్ రెండు మిత్ర పక్షాలన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత పంపకాల విషయంలో నెలకొన్న విభేదాలు పరిష్కరించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. మరో ఐదు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు వస్తాయని ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవుతారని జోష్యం చెప్పారు. గురుశిష్యులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ముఖ్యమంత్రులు అయితే తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నెలకొని ఉన్న విద్యుత్ సమస్య, సాగునీటి సమస్యతోపాటు మరికొన్ని సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడి చక్కని పరిపాలన అందించే వారికే తమ మద్దతు ఉంటుందని ప్రస్తుతానికి చంద్రబాబు నాయుడు మాత్రమే మంచి పరిపాలన అందించగల వ్యక్తికి ఆయనకు జై కొట్టామన్నారు. మాజీ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వానికి అయినా ప్రజల నుంచి వ్యతిరేకత ఉంటుందన్నారు. వ్యతిరేకతను ప్రభుత్వానికి అనుకూలంగా మలుచుకుంటే విజయం సాధిస్తారని విస్మరిస్తే పరాజయం పాలవుతారని పేర్కొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జలదిగ్బంధలో శ్రీకాళహస్తి: తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మిచౌంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి సూచించారు. సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని స్వర్ణముఖినది నీటి ఉధృతిని పరిశీలించి పోలీసు అధికారులకు పలుసూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవనానికి ఎలాంటి ముప్పు లేకుండా జిల్లాలో ఎక్కడా ప్రాణనష్టం కలగకుండా ఉండాలని ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు తెలిపారు. 24గంటలు క్షేత్రస్థాయిలో పోలీసు సిబ్బంది అందుబాటులో ఉండి సహాయక చర్యలకు సిద్దంగా ఉండాలన్నారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో సోమవారం ఆయన ఏర్పేడు మండలం కోబాక గ్రామం, కొత్తవీరాపురం, మరియు శ్రీకాళహస్తి పట్టణ పరిసరాల్లో లోతట్టు ప్రాంతాలల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి చేస్తున్న సహాయ చర్యలను పర్యవేక్షించారు. రాష్ట్ర వాతావరణశాఖ సమాచారం మేరకు రాగనున్న 24గంటల్లో కూడా ప్రజలు పోలీసులు ఇతరశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదముంపు కలగబోయే లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు సురక్షితంగా ముందుగానే చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసులు, ఇతరశాఖల సమన్వయం తో సమిష్టిగా పనిచేసి ప్రజలకు ఎలాంంటి ఇబ్బందులు కలడకుండా తాగునీరు, ఆహారంతో పాటు వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. భయంకరమైన ఈదురుగాలులలో కూడిన భారీ వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప ప్రజలు దయచేసి తమ ఇండ్లనుంచి బయటకురావద్దన్నారు. ముఖ్యంగా చిన్నారులను బయటకు పంపించరాదన్నారు. ప్రజలుకు ఎప్పుడు ఎక్కడ ఎలాంటి ఆపత్కాలం ఎదురైనా తక్షణమే 100,112, 8099999977 నంబర్లను కాల్‌చేసిన వెంటనే పోలీసులు స్పందించి సాయం అందిస్తారన్నారు. ఈపర్యటనలో అదనపు శాంతిభద్రతల డిఎస్పీ కులశేఖర్, డిఎస్పీలు గిరిధర్, ఎస్పీ భవ్యకిషోర్, భీమరావు, శ్రీకాళహస్తి సిఐలు అంజూయాదవ్, మల్లిఖార్జున, ఏర్పేడు సిఐ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణముఖినదిలో నీటి ప్రవాహ ఉధృతిని పరిశీలిస్తున్న ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

**జలదిగ్బంధంలో శ్రీకాళహస్తి పట్టణం:** ఆదివారం ఉదయం నుంచి సోమవారం రాత్రి వరకు ఈదురు గాలులతోకూడిన వర్షం పడడంతో పట్టణం జలదిగ్బందంలో ఇరుక్కుపోయింది. ముఖ్యంగా పట్టణంలో ప్రధాన ప్రాంతాలైన సన్నిధి వీధి, జయమారావువీధి, దక్షిణకైలాస్‌నగర్, రంగయ్యబడి, నగరివీధి, నెహ్రూవీధి, తేరువీధి, బజారువీధి, బలరాం సినిమా థియేటర్, పెద్ద మసీదువీధుల్లో మోకాలి లోతు నీళ్ళు రావడంతో ఈమార్గాల్లో ఉన్న ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా జయరామారావు వీధిలో ద్విచక్రవాహనాలు వర్షంపునీటిలో సగం మునిగిపో యాయి. ఇక దక్షిణకైలాస్‌నగర్ కాలనీ మొత్తం జలమయం కావడంతో ఈ ప్రాంతంలోని పలువురు ప్రజలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ముఖ్యంగా కాలువగట్లపైనే కట్టడాలు కట్టడంతోనే ఈపరిస్థితి నెలకొంది. ఇక ఓటేరు కాలువ మార్గంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మిచెంగ్ తుఫాను ఎన్నడూ లేనివిధంగా శ్రీకాళహస్తి పట్టణాన్ని జలదిగ్బందం చేసిందని చెప్పవచ్చు.

# తిరుమల సమాచారం

## తిరుపతి జిల్లాను వణికిస్తున్న తుఫాన్

### శ్రీవారిమెట్టుమార్గం మూసివేత

### తిరుమలలో పాపవినాశనం మార్గం బంద్

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్‌తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లాపై తీవ్రంగా చూపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్‌గా మారి బలమైన వర్షాలు కురుస్తుండటంతో గత మూడురోజులుగా తిరుమల, తిరుపతి,రేణిగుంట, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు,గూడూరు, నాయుడుపేట ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొన్నిచోట్ల 24గంటల్లో 20మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. తుఫాన్ ప్రభావం తిరుమల, తిరుపతిలో తీవ్రంగా ఉంది. జలాశయాలు, చెరువులు నీటితో నిండిపోయి ప్రధాన రహదారులన్నీ జలమయంగా మారాయి. దీంతో తిరుమలకు ప్రధాన నడకమార్గమైన చంద్రగిరి శ్రీవారిమెట్టుమార్గంలో వరదనీరు ఉధృతంగా చేరడంతో నడకదారిని ,మెట్టుమార్గాన్ని మూసివేశారు. భక్తుల రాకపోకలను నిలిపివేశారు. తిరుమలకొండపై భారీగా వరదనీరు ప్రవహిస్తుండటంతో పాపవినాశనం మార్గం మూసివేశారు. జాపాలి ఆలయం, ఆకాశగంగ, శ్రీవారి పాదాలు వెళ్ళే దారులను మూసివేసి భక్తులను అనుమతించడం లేదు. సోమవారం ఉదయం నుండి మంగళవారం వరకు ఈ ఆంక్షలు అమలు కానున్నాయి. తుఫాన్ ప్రభావంతో భారీగా గాలులు వీస్తుండటంతో కొండపై పాపవినాశనం మార్గంలో, పలుకాటేజీల వద్ద భారీ చెట్లు నేలకొరిగాయి. ఏఎన్‌సి ప్రాంతంలో గాలికి సోమవారం మధ్యాహ్నం ఓ వృక్షం విరిగి రోడ్డుపై పడింది. వర్షంతో భక్తులు ఎవరూ అక్కడ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఎడతెరిపి లేకుండా సోమవారంఉదయం నుండి వర్షాలు కురుస్తుండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలయం పరిసరాలు పూర్తిగా జలమయంగా మారాయి. వరదనీటితో భక్తులు కూడా ఆలయంవెలుపలకు వచ్చిన తరువాత లడ్డూల కౌంటర్లకు చేరుకోవడానికి తంటాలు పడుతున్నారు. తిరుపతి నుండి బయలుదేరే రైళ్ళను దక్షిణమధ్యరైల్వే రద్దు చేసింది. రైల్వేప్రయాణీకులు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మంగళవారం తుఫాన్ నెల్లూరు-కావలి మధ్యలో రామతీర్థం వద్ద తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తల హెచ్చరికలతో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.తిరుపతి జిల్లాలో ఇప్పటికే పూర్తిస్థాయిలో రక్షణచర్యలకు ఉపక్రమించారు. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా పునరావాసకేంద్రాలకు తరలిస్తున్నారు.




## కపిలతీర్థంలో స్నానాలు రద్దు

### వరదనీటి ఉధృతితో భక్తులను అనుమతించరు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండల్లోంచి పవిత్రమైన ఔషధమూలికలతో కలిసి వరదనీరు మాల్వాడి గుండం మీదుగా పవిత్రమైన శైవాలయంకపిల తీర్థం జలాశయానికి చేరుతోంది. కొండల్లోంచి వరదనీరు భారీగా పరఒళ్ళు తొక్కుతూ ఉధృతిగా వస్తుండటంతో కపిలతీర్థంలో భక్తులను స్నానాలకు అనుమతించడంలేదు. కార్తీకమాసంలో పవిత్రమైన నదీస్నానంకు తిరుపతి పరిసరాల్లోని ప్రజలేగాక అయ్యప్ప భక్తులు తెల్లవారుజాము నుంచి నిరంతరాయంగా పుణ్యస్నానాచాలరిస్తారు. అలాంటిది తుఫాన్ ప్రభావంతో వరదనీరు భారీగా చేరుతుండటంతో కొండల్లోంచి దుముకుతున్న వరద ఉధృతికి బండరాళ్ళు, విషపురుగులు వచ్చే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో భక్తులను స్నానాలకు టిటిడి అనుమతించడంలేదు. సెక్యూరిటీ సిబ్బందిని నియమించి భక్తులు ఎవరూ జలపాతం వైపు వేళ్ళకుండా నియంత్రిస్తున్నారు.

## ప్రమాదవశాత్తూ క్యూలైన్‌లో కాలుజారిపడిన భక్తుడు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తుఫాన్‌తో భారీగా కురుస్తున్న వర్షాలతో వెంకన్న దర్శనానికి వచ్చిన భక్తుడు సోమవారం ఉదయం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్‌లో ఆలయంలోనికి వస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారింది. క్రిందపడిన అతనికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న టిటిడివిజిలెన్స్ సిబ్బంది వెంటనే విజయకుమార్ భక్తుడిని 108లో అశ్వనీకి తరలించారు. క్యూలైన్‌లో వరదనీటికి అదుపుతప్పి కాలుజారడంతో క్రిందపడ్డాడు.

## నేడు అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని ప్రజలఆయురారోగ్యంకోసం తిరుమలలో నాద నీరాజనం వేదికపై నేటి ఉదయం 5వవిడత అయోధ్యకాండ అఖండపారాయణం జరగనుంది. ఉదయం 7గంటలనుంచి 9గంటలవరకు అయోధ్యకాండలోని 186శ్లోకాలను ఏకధాటిగా పారాయణం చేస్తారు.



## భగవంతుని నామస్మరణతోనే మోక్షం

### వరాహ మహాదేశికన్ స్వామి

**తిరుమల,డిసెంబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు నిరంతరం భగవంతుని నామస్మరణ చేయడంతోనే మోక్షం కలుగుతుందని రంగనాథ శ్రీమద్ ఆండవన్ ఆశ్రమం మఠాధిపతి వరాహ మహాదేశికన్ స్వామితెలిపారు. శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం సోమవారం ఉదయం శిష్య బృందంతోకలసి గోవిందుడిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఏపిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం

### ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం

### ఘనంగా రోశయ్యకు నివాళులు



కె రోశయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల స్ఫూర్తితో ఏపిలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి కృషి చేస్తామని ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం అన్నారు. సోమ వారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె రోశయ్య వర్ధంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి ఇతర కాంగ్రెస్ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపికి ప్రత్యేక హోదా సాధించటం, ఏపి ఆత్మ గౌరవం నిలబెట్టడం, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పూర్తి అండదండలందించడమే ధ్యేయంగా తాము అధికారంలోకి వచేస్తే పనిచేస్తామని 2024 ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 13న విజయవాడలో ఏపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ సమా వేశంలో ఎన్నికల రోడ్‌మ్యాప్‌ను రూపొందించి ముందుకెళతామన్నారు. కార్యక్రమంలో ఏపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, ఉపాధ్యక్షులు గుర్నాథం, నగర పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి నరహరి, పార్టీ నేతలు కొలనుకొండ శివాజీ, ఖుర్షీద్ పాల్గొన్నారు.

5-12Pg4 :Layout 1 1/1/02 5:37 AM Page 1



వార్త

మౌనంగా భరించడం కంటే,
పోరాడి ఓడటం మేలు.
- ఆర్థర్ ప్రోక్లో

# భారతావనిలో పౌష్టికాహారలేమి?

భారత్‌లో గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైశాతంపైగా భారత్‌లోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు చెబుతున్నాయి. ఐదు సంవత్సరాల్లోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరు,యేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపలే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడించాయి. ఈ భూమ్మీద పుట్టినవారికి ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైన తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది ప్రభుత్వాలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వకపోతే ఆ పాపం పాలకులదే. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా పర్వాలేదు ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారు? అర్హులకు ఎంతవరకు అందిసున్నారో? అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా కూడా పోషకాహారలోపం పెచ్చరిల్లిపోతున్నది. ఇటీవల ప్రపంచ ఆహార విధాన నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2021లో పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు డెబ్బై ఏడుకోట్లకు చేరింది. 2014తో పోలిస్తే 34 శాతంఅధికం. భారత్‌లో పోషకాహారం ప్రధానంగా సూక్ష్మ పోషకాహార సమస్య అధికంగా ఉంది. 2019-21 మధ్య కాలంలో అఫ్ఘానిస్థాన్‌లో ముప్పైశాతం, భారత్‌లో పదహారుశాతం, పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా పోష కాహార లోపంతో బాధపడుతున్నవారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా దేశంలో ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు 1975లోనే ఆనాటి కేంద్రప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకం (ఐసీడీఎ) ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం,తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అయినా భారత్‌లో పోషకాహార లోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022లో ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వ స్థానంలో ఉంది. ఈ పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్పైశాతానికిపైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడం లేదు. మరో 19 శాతం ఎత్తుకు తగిన బరువులో లేరు. 32శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటు న్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్, అసొం, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగాఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల నుండి 49యేళ్లవరకు ఉన్న బాలికలు, మహిళల్లో దాదాపు 57శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. భారత్‌లో 80శాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు ఎన్నోసార్లు వెల్లడించాయి. పౌష్టికాహారలోపాన్ని అధిగమించేందుకు 2024 నాటికి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందిస్తామనిప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నిరోధించేందుకు మూడు వేల మూడువందల యాభైనాలుగు కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేకమైన పథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. పథకాలు, ఉద్దేశాలు అన్నీ సక్రమంగా ఎంతో సంతృప్తినిచ్చే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలావరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డుస్థాయిలో పెరిగిపోతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం చూసుకున్నా ముప్పైకోట్ల టన్నులకుపైగా దిగుబడులు వస్తున్నాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికీ తిండిగింజలు అందించలేకపోతున్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో పారిశుధ్యసౌకర్యాలు లేకపోవడం వల్ల అంటు వ్యాధులకు కేంద్రంగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో సమస్యలు పెరుగుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం వారికి పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని ఏనాడో 'కాగ్' చురకలు అంటించింది. అయితే నివేదికలను పట్టించుకున్నవారే లేరు. మాతాశిశు సంక్షేమంపై జరుగుతున్నది నిర్లక్ష్యానికి మచ్చుతునకే పౌష్టికాహార లోపం. ఒక పథకం రూపొందించి దాని అమలుకు వ్యవస్థను ఏర్పాటు చేసినా వాటిపై సక్రమ పర్యవేక్షణకు ఎలాంటి పటిష్టమైన ఏర్పాట్లు చేయకపోవడంవల్ల వచ్చే నష్టాలు అన్నీఇన్నీకావు. ఇవి పాలకులకు తెలియందికాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే లక్ష్యాలను చేరుకోవడం సులువు అవుతుంది. దీనికి పాలకుల చిత్తశుద్ధి అవసరం. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే లక్ష్యసాధన కష్టసాధ్యమే అవుతుంది. అందుకోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరం ఉంది.

మనల్ని అభినందించే అబద్ధాన్ని ఆశతో అమాంతంగా స్వీకరిస్తాం కాని, మనకు చేదు కలిగించే నిజాన్ని మాత్రం నెమ్మదిగా తీసుకుంటాం.



డైనిస్‌డై డెరాట్

ప్రతి ఒక్కరికీ తనను గురించి ఇతరులు ఏమి చెబుతున్నారో తెలిస్తే, ప్రపంచంలో మనకు నలుగురు మిత్రులు కూడా మిగలరు.



బ్లెయిసే పాస్కల్

## ప్రజావాక్కు



### తగిన బుద్ధి చెప్పారు

ప్రపంచంలో అతిపెద్దప్రజాస్వామిక దేశమనది. నిష్పక్షపాత, స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థ దానికి ఆధారం. ప్రజా తీర్పే శిరోధార్యం. అయితే ప్రస్తుత దేశవ్యాప్త రాజకీయాలలో పార్టీ ఫిరాయింపుదార్లు ఎక్కువవుతున్నారు. ఒక పార్టీ గుర్తు మీద పోటీ చేసి, గెలిచి తదనంతరం నైతికత అనేదే లేకుండా స్వార్థ ప్రయోజనాలు, డబ్బుకు అమ్ముడుపోవడమే పనిగా కొంత మంది అభ్యర్థులు ఆయారాం, గయారాం రాజకీయాలు చేస్తూ పార్టీలు మారుతున్నారు. వీరివల్ల ప్రజాతీర్పుకే గ్రహణం పడుతుంది.సిద్ధాంతాల భావజాలం తుంగలో తొక్కి అవకాశ వాద రాజకీయాలు చేసే ఇటువంటి అభ్యర్థులను బహిష్కరించాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో రాజ్యాధికారానికి మూలం ప్రజలే అన్న విషయం గుర్తించాలి. ఈగోడ మీద పిల్లులని ప్రోత్సహించే నాయకులకు రాజకీయపార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. పార్టీ ఫిరాయింపుల చట్టానికి పటిష్టమైన సవరణ తీసుకువచ్చి దేశ సమగ్రతను సార్వభౌమత్వాన్ని సుస్థిరం చేయాలి.

-సుగంధ శ్రీనివాస్, ఊటూర్, కరీంనగర్‌జిల్లా

### ప్రాణాలకే ప్రమాదం

ప్రస్తుతకాలంలో సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకు రెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి. ఏ చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినా వైద్యుడి దగ్గరికి వెళ్లి సంప్రదించకుండా సొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్ మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్‌దుకాణాల్లో తెచ్చుకుని వేసుకుంటున్నారు. అలాగే యాంటిబయటిక్స్ వినియోగం పరిమితికి మించి పెరుగుతూ వస్తోంది.వీటివల్ల తాత్కాలికఉపశమనం లభించిన దీర్ఘకాలికంగా నష్టాలేఎక్కువగా ఉన్నాయి.అలాగే వీటి వినియోగం వల్ల శరీరంలో యాంటీబయటిక్స్ నిరోధకత పెరిగి మందులకు లొంగని బ్యాక్టీరియాఏర్పడి ప్రాణాలుకోల్పోవలిసి వస్తోంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ప్రత్యేక కోర్టులు అవసరం

రెండువేల పదహారు వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం రాష్ట్రంలోని వివిధ వైకల్యాలతో బాధపడుతున్న వికలాంగులు వివిధ రకాలైన వివాదాలు సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకకోర్టులను ఏర్పాటు చేయాలి. వికలాంగులకు సంబంధించిన భూములను ఇతరులుఆక్రమించడం, దాడులు చేయడం, దౌర్జన్యాలుచేయడం, దూషించడం జరుగుతుంది. వికలాంగుల కుటుంబ సమస్యలు,సివిల్,క్రిమినల్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు అవసరం.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### చేయెత్తి జై కొట్టిన ఓటర్లు

చేతులతో కార్‌ను నెట్టివేసి చేయెత్తి జై కొట్టిన తెలంగాణ ఓటర్లు అత్యంతజాగరూకత, విజ్ఞతతో కాంగ్రెస్‌పార్టీకి తమను పాలించే అధికారం ఓటుద్వారా ఇవ్వడం ఒక గొప్పమార్పు.ప్రభుత్వ పనితీరు,సంక్షేమ పథకాలఅమలుతీరు, అభివృద్ధితో అవినీతి పెరగడం,పౌరులకు స్వేచ్ఛ లేకపోవడం,పోలీసులతో అణచివేత, ఎంతటి గొప్పనాయకుడినైనా అధికార, పోలీసుబలగంతో హింసించడం, శాసనసభ్యులు, మంత్రుల అహంకార ప్రవర్తన, ప్రగతి భవన్‌తలుపులు సామాన్యులకు మీడియా వారికి మూసుకుపోవడం, నిరుద్యోగుల పరీక్షల వల్ల మానసిక ఆవేదన మొదలగు వాటితో బిఆర్‌ఎస్ ఐదుసంవత్సరాల దీర్ఘ సెలవు ప్రజలు తమ ఓటు ద్వారా నిర్ణయించారు.ఎన్నుకున్న కాంగ్రెస్‌పార్టీ కూడా అత్యంత జాగ్రత్తగా ప్రభుత్వాన్ని ప్రజల కోసం నడిపించాలి. అవినీతి, బంధుప్రీతి, స్వార్థరహితంగా, లేకపోతే వారికి కూడా దీర్ఘసెలవు లభించగలదు. ప్రజలు జాగరూకతతో ఉన్నారు. ఇదివరకటిలాగ కాదు. తెలంగాణఓటర్లు విజ్ఞత ప్రదర్శించారు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండజిల్లా

### యువతకు ఆదర్శం

సొంత గడ్డపై క్రికెట్ వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లి వండేల్లో యాభై శతకాలుసాధించడం ద్వారా సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించడం జరిగింది. దీని ద్వారా ఇండియా ఖ్యాతి విశ్వవిఖ్యాతి అయ్యేలా చేశాడు.రెండు దశాబ్దాలుగా మొక్కవోని దీక్షతో జట్టుకు ప్రాతినిధ్యం వహించగలిగాడంటే అందుకు విరాట్‌లోని పట్టుదల, ఫిట్‌నెస్, క్రమశిక్షణలే కారణం. ఆ లక్షణాలే విరాట్‌ను ఉన్నత శిఖరాలపై నిలబెట్టాయి. రెండో ఇన్నింగ్స్‌లో విలువైన పరుగులు చేస్తూ ఛేజ్ మాస్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. వండే క్రికెట్ చరిత్రలో సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన అనేక రికార్డుల్ని కింగ్ కోహ్లి సునాయాసంగా అధిగమించి, కొత్త రికార్డులు నెలకొల్పాడు.అతనుయువతరానికి ఆదర్శప్రాయుడు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### తెలంగాణ ఉద్యమకారుల మనవి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన 119 నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఘన విజయంసాధించడం చాలాసంతోషకరం.జూన్ రెండు 2014వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులను వారి ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలను పరిశీలించి ముఖ్యమంత్రి నూతనంగా మొదటి సంతకం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం


# ఇది నిరుద్యోగుల విజయమా?

**కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ పార్టీలతోపాటు బిఆర్‌ఎస్ పార్టీ సైతం బలమైన వాగ్దానాలతో ముందుకు వెళ్లాయి. కెటిఆర్ లాంటి ప్రధా నమైన నాయకుడు సైతం నిరుద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడాడు. అయినప్పటికీ నిరుద్యోగులు నమ్మలేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ప్రకటన తేదీతోసహా తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇలాంటి అనుకూల ప్రకటనలు ఉద్యోగార్థుల్లో నూతన ఆశలు రేకెత్తించాయి. కాంగ్రెస్‌కి మద్దతు ఇవ్వాలని యువత ఆలోచించింది. అంతేకాకుండా బిఆర్‌ఎస్ అభ్యర్థులపై నిరుద్యోగులు పోటీ చేయాలనుకున్నారు. ఇటీవల ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాల్లోని కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బర్రెలక్క (శిరీష) అనే యువతి ఎన్నికల్లో నిలబడింది. నిరు ద్యోగంతో విసిగి వేసారిన ఈ యువతి పోటీ చేయడం పలువురి దృష్టిని ఆకర్షించింది. గట్టిపోటీని కూడా ఇచ్చింది. యువతలోని అసహనానికి, మార్పుకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు.దీన్ని ప్రతినాయకుడు గుర్తించాలి.**



సంపతి రమేష్ మహారాజ్

నీళ్లు, నిధులు, నియామకాలు ఈ మూడు లక్ష్యాలపై తెలంగాణ ఏర్పాటైంది. రాష్ట్ర సాధనలో విద్యార్థులు, యువత పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రంలో మన ఉద్యోగాలు మనకే వస్తాయని అప్పటి ఉద్యమ నేతగా ఉన్న కెసిఆర్ విద్యార్థులు, యువతలో భారీగా ఆశలు రేకెత్తించారు. ప్రత్యేక రాష్ట్రం అనంతరం కెసిఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ఈ తొమ్మిది సంవత్సరాల అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగార్థులు అనేక రూపాల్లో అసంతృప్తికి లోనయ్యారు. ముఖ్యంగా సమయానికి ఉద్యోగ ప్రకటనలు రాకపోవడం, నియామకాలు తరచూ కోర్టు కేసులతో ఆగిపోవడం, టిఎస్పీఎస్సీ పరీక్ష పేపర్లు లీకేజీ కావడం వంటివి యువతను విస్మయానికి గురి చేసింది. పేపర్ల లీకేజీలపై వేసిన సిట్ విచారణలో వందకుపైన నిందితులుగా తేలడం గమనార్హం. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు గుండెకాయ వంటి టిఎస్పీఎస్సీ పారదర్శకత విషయంలో యువత పెద్దఎత్తున ఆందోళన చేసింది. అయినప్పటికీ ప్రభుత్వం కంటితుడుపు చర్యలకే పరిమితమయింది. అంతేకాకుండా ప్రభుత్వంలోని అగ్రశ్రేణి మంత్రులు, ఎమ్మెల్యేలు నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యధోరణితో వ్యవహరించడం, చులకనగా మాట్లాడటం జరిగింది. దీంతో నిరుద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య అంతరాలు పెరిగాయి. యువత నైరాశ్యంలోకి వెళ్లింది. వాస్తవంగా ప్రభుత్వ ఉద్యోగంకోసం యువత గత పది సంవత్సరాల నుంచి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ చదివారు. మరోవైపు తమ పిల్లలు మంచి ఉద్యోగం సాధించాలని తల్లిదండ్రులు పడిన కష్టాలు అన్నీఇన్నీకావు. పరీక్షల తీర్పుతో కన్నబిడ్డల బాధచూడలేక తల్లడిపోయారు. ఇన్నాళ్లు నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఇటీవల శాసనసభ ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీల్లో ప్రధానంగా చర్చ జరిగింది.తెలంగాణ రాజకీయ క్షేత్రంలో ప్రజలు సైతం మార్పురావాలని కోరుకున్నారు. ఇదే అంశం అధికారపార్టీ పరాజయానికి కారణమైనదని మేధావివర్గాల అంచనా.గత యేడాది మార్చిలో 80,039 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించారు. అనంతరం వరుస నోటిఫికేషన్లను టిఎస్పీఎస్సీ, పోలీసు నియామక మండలి విడుదల చేశాయి. ఈ క్రమంలో టిఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారం నియామకాల ప్రక్రియలను కీలక మలుపు తిప్పాయి. దీని తర్వాత రాష్ట్రంలోని కాంగ్రెస్, బిజెపి, బిఎస్పి వంటి ప్రధాన రాజకీయ పార్టీలు నిరుద్యోగుల అంశంపై ప్రభుత్వంపై గళమెత్తాయి. అనంతర పరిణామాలతో బిఆర్‌ఎస్‌పట్ల నిరుద్యోగ యువతలో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు నోటిఫికేషన్ రావడంతో ఆ వ్యతిరేకతను తమవైపు తిప్పుకొనేందుకు అన్ని



పార్టీలు ప్రయత్నించాయి. మరోవైపు పట్టణాల్లో చదువుతున్న నిరుద్యోగులు గ్రామాలకు చేరి ఓటు చైతన్యం చేశారు. తమకు ఉద్యోగాలు ఇచ్చే పార్టీలకే ఓటు వేయాలని తల్లిదండ్రులను తమ కుటుంబ సభ్యులతో అభ్యర్థించారు. ఓటుతో తమ బిడ్డల జీవితాలను చక్కదిద్దుకోవాలని ఆలోచించారు. ఎన్నికల సమయంలో తెలంగాణవ్యాప్తంగా చేపట్టిన నిరుద్యోగ చైతన్య బస్సుయాత్ర కూడా యువతను మరింత ఆలోచింపచేస్తున్నది. దీనికి కాంగ్రెస్ నాయకత్వం వహించడం మరింత బలాన్ని చేకూర్చింది. దీంతో రాష్ట్రంలో మెజారిటీ నిరుద్యోగ యువత, వారి కుటుంబాలు ఓట్లు కాంగ్రెస్ గెలుపునకు కారణమైనట్లు నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు ఓట్లు రాబట్టేందుకు ప్రధాన పార్టీలన్నీ కూడా నిరుద్యోగుల అంశాన్ని ఎత్తుకున్నాయి. అయినప్పటికీ నిరుద్యోగులకు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చినంత భరోసా మిగతా పార్టీలు ఇవ్వలేకపోయాయి. గతంలో సైతం కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు, ఉద్యోగులకు మేలు జరిగిందని పలువురు భావించారు. మరోవైపు ఉద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన సిపిఎస్ రద్దు ప్రకటన సానుకూలంగా మారింది. ఈసారి వీరి ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారాయి. రెండు శాతం కన్నా తక్కువ ఓట్లతో అధికార పార్టీ ఓడిపోయినది. అనగా ఇందులో నిరుద్యోగులు, ఉద్యోగులే ఉంటారని విశ్లేషకులు అంచనా. వీరిని విస్మరిస్తే ఎలా ఉంటుందో తెలంగాణ ఎన్నికల సరళి స్పష్టం చేస్తుంది. రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయినప్పటికీ నియామకాల్లో తీవ్ర జాప్యం జరిగిన సంగతి అందరికీ తెలిసింతే. ఈ తరుణంలో నియామకాల అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది. గత కొన్ని నెలల క్రింద ప్రతిపక్షాలు సైతం ఇదే అంశంపై ప్రభుత్వంపై పోరాడాయి కూడా. ఇప్పుడు నియామకాల అంశం ప్రధాన ప్రచార అస్త్రంగా మారాయి. ప్రధానంగా తెలంగాణ యువత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరుకున్నది. అంతేకాకుండా వివిధ కేటగిరిలో పోస్టుల సంఖ్యను పెంచడం, ఉద్యోగ నియామకాలలో పారదర్శకత లాంటివి ప్రధాన డిమాండ్లుగా యువత అన్ని రాజకీయ పార్టీల ముందుంచాయి. దీని కనుగుణంగా కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ పార్టీలతోపాటు బిఆర్‌ఎస్ పార్టీ సైతం బలమైన వాగ్దానాలతో ముందుకు వెళ్లాయి. కెటిఆర్ లాంటి ప్రధానమైన నాయకుడు సైతం నిరుద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడాడు. అయినప్పటికీ నిరుద్యోగులు నమ్మలేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ప్రకటన తేదీతోసహా తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇలాంటి అనుకూల ప్రకటనలు ఉద్యోగార్థుల్లో నూతన ఆశలు రేకెత్తించాయి. కాంగ్రెస్‌కి మద్దతు ఇవ్వాలని యువత ఆలోచించింది. అంతేకాకుండా బిఆర్‌ఎస్ అభ్యర్థులపై నిరుద్యోగులు పోటీ చేయాలనుకున్నారు. ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బర్రెలక్క (శిరీష) అనే యువతి ఎన్నికల్లో నిలబడింది. నిరుద్యోగంతో విసిగి వేసారిన ఈ యువతి పోటీ చేయడం పలువురి దృష్టిని ఆకర్షించింది. గట్టిపోటీని కూడా ఇచ్చింది. యువతలోని అసహనానికి, మార్పుకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు.దీన్ని ప్రతినాయకుడు గుర్తించాలి. దీనికి అనుగుణంగా నూతనంగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడాలి. గెలిచిన అభ్యర్థులు స్వలాభం కోసం పార్టీలు మారే సంస్కృతిని విడనాడాలి. ప్రకటించిన హామీలను సరిగా అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి. ముఖ్యంగా ఉద్యోగ నియామకాలతో యువతను సమర్థ మానవ వనరులుగా తీర్చిదిద్దాలి. అభివృద్ధి సమపాలల్లో నడవాలి. అప్పుడే వారిని ప్రజలు విశ్వసిస్తారు. ●

# అసలైన జాతి నిర్మాతలు వలసకార్మికులే!

ఐ.ప్రసాదరావు

మనం రోజు అనేక సందర్భాల్లో సినిమా నటులను, సెలబ్రిటీలను, రాజకీయ నాయకులను, పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలను తరచూ గౌరవిస్తూ ఉంటాం. కొన్నిసార్లు వారు చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డులు ప్రదానం చేస్తూ ఉంటారు. కానీ ప్రజలకు, దేశ అవసరాలకు అనుగుణంగా నిర్మించే వివిధ టన్నెల్స్, బ్రిడ్జీలు, జాతీయ రహదారులు, రైల్వేలైన్లు, అందమైన భవనాలు, పెద్ద పెద్ద కంపెనీలు, విగ్రహాలు వంటి నిర్మాణాల్లో కీలకపాత్ర పోషించేది వలసకార్మికులే. వీరిని గుర్తించేది ఎవరు? దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి సగటున 35 నుంచి 40 శాతం మంది ప్రజలు వివిధ ప్రాంతాలకు వలస వెళుతూ వివిధ నిర్మాణాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. దీనికి ప్రధానకారణం ఆయా రాష్ట్రాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం. ఆ ప్రభుత్వాలు ఉచితాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచకపోవడమే. దీంతో పొట్టచేత పట్టుకుని, కుటుంబ సభ్యులను వదిలి ప్రతీ సంవత్సరం కొన్ని లక్షల మంది దేశంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మహారాష్ట్ర,కేరళ, న్యూఢిల్లీ, బెంగళూరు, చెన్నై, పంజాబ్, హైదరాబాద్ వంటి రాష్ట్రాలకు, నగరాలకు వలస వెళుతున్నారు. ముఖ్యంగా బీహార్, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి ఈ వలసలు ఎక్కువగా ఉంటున్నాయి అని తెలుస్తోంది. కొన్ని సందర్భాల్లో వలస కార్మికులు ప్రయాణ సమయాల్లోనే ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. ఎంత బాధాకరం. వీరి కుటుంబాలకు రక్షణ, భద్రత ఏది? వలస కార్మికులతోటే దేశ ప్రగతి జరుగుతుంది. అద్భుతమైన కట్టడాలు ఆవిష్కరింపబడుతున్నాయి. మనదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా విరాజిల్లుతోంది. గుజరాత్‌లోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహం, వివిధ జాతీయ రహదారులు, నూతన పార్లమెంట్ భవనం, తీగల వంతెనలు, సొరంగాలు, ఆనకట్టలు, బ్రిడ్జీలు, ఫ్లైఓవర్ బ్రిడ్జిటలు, గ్రీన్ బిల్డింగ్స్, అద్దాల భవంతులు, స్టూడియోలు ఇలా అనేక నిర్మాణాల్లో వలసకార్మికులు పాత్ర చిరస్మరణీయం. కానీ ఈ వలస కార్మికులను




కేవలం కూలీవారిగా మాత్రమే యజమానులు, సంస్థలు ప్రభుత్వాలు చూస్తున్నాయి. వీరి భద్రతకు, వేతనాలకు సరైన చట్టాలు అమలు చేయడం లేదు. ముఖ్యంగా ప్రమాదం సంభవించినప్పుడు సరైన పరిహారం, కుటుంబ సభ్యులకు భద్రత కల్పించడం లేదు. ఇంటర్ స్టేట్ మైగ్రేట్ వర్కుమెన్ యాక్ట్ 1979లో వచ్చింది. ఈ చట్టం ప్రకారం వలస కార్మికులకు నివాసం, సరైన వేతనాలు, ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు, పిల్లలకు విద్యవైద్యం వంటివి సమకూర్చాలి. కానీ ఇవి ఏమైన సక్రమంగా అమలు జరగడం లేదు. కొవిడ్ కాలంలో 2020-21సంవత్సరకాలంలో వలస కార్మికులు వెతలు, మన అందరికీ కన్నీళ్లు తెప్పించింది.నేటికీ మన కళ్లముందు కదలాడుతుంది. నేడు సిల్కియారా టన్నెల్ ఉత్తరకాశీలో సుమారు పదుల సంఖ్యలో వలసకార్మికులు చిక్కుకుని ఉన్న సంఘటన మనఅందరిలో ఆందోళన కలిగించింది. ప్రస్తుతం దేశమంతటా వారందరూ క్షేమంగా బయటపడాలని కోరుకున్నారు. ప్రజలు కోరుకున్నట్లే కార్మికులందరూ క్షేమంగా బయటపడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఉన్నకోట్ల వలస కార్మికుల భద్రత కోసం పదునైన చట్టాలు తయారుచేయాలి.వారి వేతనాల కోసం, కుటుంబ సభ్యుల విద్య,వైద్యం కోసం, ఆర్థిక భరోసా కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలి. దేశప్రజలకు అవసరమయ్యే వివిధ నిర్మాణాలు, సౌకర్యాలు నిర్మించుటలో వలస కార్మికుల పాత్ర మరువలేనిది. నిజమైన జాతి సంపద నిర్మాతలుగా వీరిని గుర్తించాలి. గౌరవించాలి. భవన నిర్మాణాల్లో, వ్యవసాయ రంగంలో, ఇటుక బట్టీల్లో, ప్రమాదకరమైన పరిశ్రమల్లో వీరు అందిస్తున్న సేవలు మరువలేనివి. దేశ జాతీయ ఉత్పత్తిలో వీరి పాత్ర ముఖ్యమైనదిగా అందరూ భావించాలి. శ్రీశ్రీ చెప్పినట్లు 'తాజ్ మహల్' సౌందర్యానికి కారకులైన శ్రామికులను మరువరాదు. అలాగే నేడు ఈ 21వ శతాబ్దంలో దేశానికి, ప్రజలకు అవసరమైన వివిధనిర్మాణాలు, సౌకర్యాలు నిర్మించుటలో వలస కార్మికుల సేవలు సదా కొనియాడదగినవి. వారే నిజమైన జాతి నిర్మాతలు అని గ్రహించాలి. వారి భద్రత కోసం ఇకనైనా మంచి నిర్ణయాలు పాలకులు తీసుకుంటారు అని ఆశిద్దాం. ముఖ్యంగా ప్రతీరాష్ట్రం ఆయా రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అప్పుడు మాత్రమే వలస కార్మికులు అనే మాట కనుమరుగు అవుతుంది. ●

# వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ సాధ్యమేనా?

డి.జె.మోహనరావు

నవంబరు 29న జరిగిన కేంద్ర కేబినెట్లో వ్యవసాయ రంగంలో వినియోగం కోసం మహిళా సంఘాలకు డ్రోన్‌లను అందచేస్తామని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయరంగంలో డ్రోన్ల అవశ్యకత, ఉపయోగాల గురించి పరిశీలిస్తే సుమారు 77 శాతం ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థూలజాతీయోత్పత్తిలో దాదాపు 17.5 శాతం వ్యవసాయ రంగం ద్వారా సమకూరుతుంది. ప్రస్తుతం ఈరంగం ఉత్పాదకతలో క్షీణత, వాతావరణ అనుకూలత, వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం,అధిక రసాయన మందులు వాడకం, నైపుణ్యంతో కూడిన మానవ వనరుల లేమి మొదలైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ సవాళ్లను అధునాతన సాంకేతికతల సహాయంతో పరిష్కరించవచ్చు. భారతదేశంలో డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయంలో ఉపయోగించడం సామాజిక, ఆర్థికపరంగా స్థిరమైన వ్యవసాయానికి దోహదం చేస్తుంది. నేల విశ్లేషణ, వ్యవసాయ రసాయనాలు, పంట పర్యవేక్షణ, నీటిపారుదల నిర్వహణ, పంట ఆరోగ్యం అంచనా, పశువుల పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ, జియో-ఫెన్సింగ్, పంట బయోమాస్, నష్టం అంచనా, మిడతల నియంత్రణ మొదలగు పనులలో డ్రోన్లు ఉపయోగపడతాయి. రైతుల సమయం, శ్రమ, నీటి ఖర్చులను తగ్గిస్తుంది. వివిధ రసాయన ప్రభావాల నుండి రైతులను రక్షిస్తుంది. మెరుగైన సామర్థ్యం కలిగిన డ్రోన్‌లు భూమిలోని పెద్ద పంట పొలాలను త్వరగా సమర్థవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి,పంటలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడానికి వీలుకల్పిస్తుంది. ఇది సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుంది. ఏదైనా వృక్ష సంపద లేదా పంట, కలుపు మొక్కలు, అంటువ్యాధులు, తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలలో వాస్తవ పరిస్థితిని అంచనా వేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఈ అంచనా ఆధారంగా ఈ ముట్టడిని ఎదుర్కోవడానికి అవసరమైన రసాయనాలను ఎంత పరిమాణంలో ఉపయోగించాలో తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది. దీనికి అయ్యే ఖర్చును తగ్గించుకోవచ్చు. డ్రోన్‌లు నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందించగలవు. క్రాప్ సర్వేయింగ్, మ్యాపింగ్, స్ప్రేయింగ్ వంటి ప్రస్తుతం చేతితో చేసే అనేక పనులను డ్రోన్‌లు ఆటోమేట్ చేయగలవు. దీనివల్ల రైతులకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది. మరింత సమర్థవంతమైన పంట వేయడం, సాంప్రదాయ పద్ధతుల కంటే డ్రోన్‌లను ఉపయోగించి పురుగుమందులు, ఎరువులను మరింత సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చు. ఇది రైతుల సమయాన్ని, డబ్బును ఆదా చేస్తుంది. ఇది పంట ఉత్పత్తి పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. యేటవాలులు లేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకోడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది ప్రమాదాలు, గాయాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడు



తుంది. నానో, యూరియా, నానోడిఎపిలను పిచికారీ చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇవి కొత్తరకాలైన ఎరువులు, ఇవి సాంప్రదాయక వాటి కంటే మరింత ప్రభావవంతమైన, పర్యావరణ అనుకూలమైనవి. ఈ ఎరువులు పంట ఉత్పాదకతను ఎనిమిది శాతం నుండి 25 శాతం పెంచుతాయి. పర్యావరణ ప్రభావాన్ని 50-70 శాతం తగ్గిస్తాయి. మాన్యువల్ కార్మికుల అవసరాన్ని తగ్గించడం, పురుగుమందులు ఇతర రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తాయి. పురుగుమందులు, ఎరువులు, ఇతర రసాయనాలను పంటలపై కచ్చితమైన, సమర్థవంతమైన పద్ధతిలో పిచికారీ చేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది వనరుల వృథాను తగ్గించడానికి, రైతులు, పర్యావరణాన్ని హానికరమైన రసాయనాల నుండి కాపాడడానికి సహాయపడుతుంది.పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా,అనుకూలమైన రీతిలో రవాణా చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. దీనివల్ల పంట కోత అనంతర నష్టాలను తగ్గించి రైతుల లాభాలను పెంచవచ్చు. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేయగలవు. రైతులకు వారి పంటల వివరణాత్మక వీక్షణను అందిస్తాయి. డ్రోన్‌లను వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయడానికి, భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడానికి కూడా ఉపయోగించవచ్చు. ఇది భూ వివాదాలను పరిష్కరించడానికి, భూమి హక్కుల భద్రతను నిర్ధారించడానికి సహాయపడుతుంది. డ్రోన్‌లు పంటల నాణ్యత, పరిమాణాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించగలవు. కూలీల లభ్యత లేక అధిక వ్యయం, పొలంలో రసాయనాలు వేసేటప్పుడు వాటిని తాకడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, పురుగులు లేదా జంతువుల కాటు వంటి అనేక సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంలో డ్రోన్లు హరిత సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలతో కలిపి ఈ ఇబ్బందులను నివారించడంలో రైతులకు సహాయపడతాయి. పంట ఆరోగ్యం, పెరుగుదల, దిగుబడిపై సమాచారాన్ని అందించగలవు. ఇది రైతుల సమస్యలను ముందుగానే గుర్తించి, తదనుగుణంగా దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు సహాయపడుతుంది. ఫిక్కీ నివేదిక ప్రకారం డ్రోన్ పరిశ్రమ 2030 నాటికి భారతదేశ ఉత్పాదక సామర్థ్యాన్ని సుమారు 50 బిలియన్ల డాలర్లకు మెరుగుపరుస్తుంది. ఐదు లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించగలదు. డ్రోన్‌లు పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా, సౌకర్యవంతంగా రవాణా చేయడానికి ఉపయోగించవచ్చు. ఇది పంట తర్వాత నష్టాలను తగ్గించడానికి, రైతుల లాభాలను పెంచడానికి సహాయపడుతుంది. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు రైతులకు అనేక ప్రయోజనాలను అందచేస్తుండగా, ఈ సాంకేతికతను అవలంబించకుండా నిరోధించే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్‌ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరాన్ని తగ్గిస్తుందని, తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది డ్రోన్‌లను స్వీకరించడానికి రైతులలో ప్రతిఘటనను, విముఖతను సృష్టించవచ్చు. డ్రోన్ సాంకేతికత,సామర్థ్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటే వ్యవసాయ రంగంలో వచ్చే సమస్యలను అధిగమించడమేకాక భారత దేశంలోని లక్షలాది మంది రైతుల జీవితాన్ని ఇవి మారుస్తాయి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

5-12Pg5:Layout 1 1/1/02 5:49 AM Page 1



# ముంచెత్తిన 'మిచౌంగ్' తుపాను



**చెన్నై, డిసెంబరు 4:** బంగాళా ఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుపాను తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలను చుట్టుముట్టింది. భారీ వర్షాలు కురుస్తున్నాయి. తమిళనాడు ఉత్తరకోస్తాలోని చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం, నాగపట్టణం, కడలూరు, తిరువళ్లూరుజిల్లాలు ఈ తుపాను వర్షాలకు అతలాకుతలం అయ్యాయి. చెన్నై నగరంలోని అనేక లోతట్టుప్రాంతాలు వర్షపునీట మునిగిపోయాయి. నెల్లూరు మచిలీపట్టణం మధ్య మంగళవారం మధ్యాహ్నానికి తీరం దాటుతుందన్న హెచ్చరికలతో కుంభవృష్టి వర్షాలు కురుస్తున్నాయి. మీనంబాక్కంలో 196 మిల్లీమీటర్లు, నుంగంబాక్కంలో 154.3 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది.

భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా సోమవారం మూతపడ్డాయి. ప్రైవేటు కంపెనీలు కూడా తమతమ ఉద్యోగులను ఇంటి నుంచే పని విధానానికి అనుమతించాలని ప్రభుత్వం కోరింది. సుమారు ఐదు వేలకుపైగా సహాయ శిబిరాలను కోస్తాజిల్లాల్లో ఏర్పాటుచేసారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నప్పటికీ భారీ వర్షంతో పార్కింగ్‌చేసిన కార్లు కూడా వర్షపునీటిలో కొట్టుకునిపోవడం కనిపించింది. మిచౌంగ్ తుపాను సమసనయలను అధిగమించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం అయిందని, భద్రతాప్రమాణాలను ప్రజలు పాటించాలని ముఖ్యమంత్రి కోరారు.

## తమిళకోస్తాలో కుండపోత వర్షం

కేవలం అత్యవసరాలకు మినహాయించి ప్రజలు ఎవ్వరూ బయటకు రావద్దని కోరారు. వ్యాసర్పాడి, బేసిన్‌బ్రిడ్జిని భారీ వర్షాల కారణంగా రాకపోకలు నిలిపివేసారు. దీనివల్ల ఆరురైళ్లను రద్దుచేసారు. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌నుంచి కోయంబత్తూరు, మైసూరు పోయే రైళ్లకు విఘాతం కలిగింది. రద్దుచేసిన రైళ్లప్రయాణీకులకు పూర్తిమొత్తం రీఫండ్ చేస్తామన్నారు.

మొత్తం 14 సబ్ వేలను కూడా మూసి వేసారు. వీటిలో ఎక్కువ వర్షపునీరు నిలిచిపోవడమే కారణమని తేలింది. మొత్తం 12 దేశీయ రూట్ల విమానాలు నాలుగు అంతర్జాతీయ విమానాలు కూడా రద్దుయ్యాయి. అలాగే బయటినుంచి వచ్చే ఆరు అంతర్జాతీయ విమానాలను బెంగళూరుకు బదలాయించారు. చెన్నై ఎయిర్‌పోర్టురన్‌వేను సోమవారం మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఎనిమిది ఎన్డీఆర్ఎఫ్, తొమ్మిది ఎస్డీఆర్ఎఫ్ బృందాలు తుపాను పీడిత విల్లుపురం, మైలాదుత్తరై, నాగపట్టణం, తిరువళ్లూరు, కడలూరు, చెంగల్‌పట్టు జిల్లాల్లో సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి.

చెన్నై బయట ఉన్న చెంమరమబాక్కమ్ రిజర్వాయరునుంచి నీటిని డిశ్చార్జి చేస్తున్నారు. 1500 క్యూసెకులవరకూ విడుదలచేసారు. దీనివల్ల లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీటిని కూడా బయటకు పంపించేందుకు వీలవుతుందని అంచనా.



## మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస

### 13 మంది మృతి

**ఇంఫాల్,డిసెంబరు 4 :** ఇరు జాతుల మధ్య వైరం కారణంగాఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి.కొద్ది రోజుల క్రితం శాంతి పునరుద్దరణలో భాగంగా తిరుగుబాటు వర్గంతో రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నాయి.దీంతో ఘర్షణలు తగ్గుతాయని భావించారు.కాని సోమవారం తెంగ్నౌపాల్ జిల్లా సైబాల్ సమీపంలోని లీతు గ్రామంలో రెండు తెగలకు చెందిన జనం మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఒకరినొకరు కర్రలు, రాళ్లతోకొట్టుకున్నారు. తుపాకులతో కాల్చుకున్నారు. 13 మంది మృతి చెందారు. అయితే, ఈ ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన వారు లీతూ గ్రామానికి చెందిన వారు కాదని అధికారులు ప్రాథమిక విచారణలో తేలింది. వేరే ప్రాంతం నుంచి వచ్చి ఈ గ్రూపు గ్రామంలోని మరో తెగకు చెందిన గ్రూపుతోఘర్షణకు దిగిందని భద్రతాధికారులు చెప్తున్నారు. స్థానికులు కాకపోవడంతో మరణించిన 13 మంది ఎవరనేది ఇంకా గుర్తించలేదు. ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కాగా, ఈ ఏడాది మే 3న మణిపూర్‌లోని మైతీ, కుకీ తెగల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణలు కొన్ని నెలలపాటు కొనసాగాయి.

ఈ హింసాత్మక ఘటనల్లో మొత్తం 182 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 50వేల మంది నివాసాలను కోల్పోయారు. ఈ ఘర్షణల కట్టడి కోసం ఆ రాష్ట్రంలో భారీగా బలగాలను మోహరించారు. ఇంటర్నెట్ సేవలపై కూడా నిషేధం విధించారు. ఇటీవలే పరిస్థితి అదుపులోకి రావడంతో ఇంటర్నెట్ సేవలను తిరిగి పునరుద్ధరించారు. ఇంతలోనే మళ్లీ తెగల నడుమ ఘర్షణలు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది.





## కొండచరియలు విరిగిపడి 47 మంది మృతి

**టాంజానియా,డిసెంబరు 4 :** కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తూర్పు ఆఫ్రికా అతులా కుతులమవుతోంది. ఉత్తర టాంజానియాలో కురిసిన వర్షానికి వరదలు సంభవించాయి. రాజధాని డోడోమాకు ఉత్తరాన 300 వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కటేష్ పట్టణంలో మొన్నభారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా సంభవించిన వరదల ధాటికి కొండచరియలు విరిగి పడ్డాయి. ఈ ఘటనలో సుమారు 47మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 85 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. టాంజానియా అధ్యక్షురాలు సమియా సులుహు హస్సన్ ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్నారు. అక్కడ జరుగుతున్న కాప్ 28 పర్యావరణ సదస్సుకోసం ఆమె దుబాయ్ వెళ్లారు. ఇక దేశంలోని ప్రస్తుత పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలను కాపాడేందుకు తగినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# చౌహాన్‌కు మేలుచేసిన 'లాడ్లీ బెహానా'



**భోపాల్, డిసెంబరు 4:** మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ముచ్చటగా ఐదుసార్లు అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం ఈసారి శివరాజ్‌సింగ్ చౌహాన్ చేపట్టిన సంక్షేమకార్యక్రమాలేనని తెలుస్తోంది. ప్రత్యేకించి మహిళలకోసం ఏర్పాటుచేసిన లాడ్లీ బెహనా పథకం ఈ ఎన్నికల్లో చౌహాన్‌కు ఎంతో మేలుచేసింది. మహిళా ఓటుబ్యాంకు మొత్తం బిజెపికే పట్టంకట్టారు. లాడ్లీ బెహనా పథకంతో మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా నిలదొక్కుకునేందుకు ఉపకరిస్తుంది. ఈపథకమే ఇపుడు బిజెపిగెలుపునకు మాస్టర్‌స్ట్రోక్‌గా పనిచేయడంతోపాటు ఐదోసారి సీఎంగా చౌహాన్ పగ్గాలుచేపట్టేందుకు దోహదంచేసింది. ముఖ్యమంత్రి లాడ్లీబెహనా పథకం ఈఏడాది మార్చినెలలోనే ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈపథకం కింద 23-60 ఏళ్లమధ్యఉన్న మహిళలు ప్రతినెల వారి బ్యాంకు ఖాతాలకు వెయ్యిరూపాయలు చొప్పున పొందుతారు. ఈ మొత్తంక్రమేపీ మూడువేల రూపాయలు పెంచుతామని బిజెపి ప్రకటించింది. మహిళలను ఆర్థిక స్వతంత్రులుగాచేయడమే ఈ పథకం లక్ష్యమని వారి ఆరోగ్యం, పౌష్టికాహార అవసరాలను కూడా తీరుస్తుందని చౌహాన్‌ప్రభుత్వం ప్రకటించింది. వివాహితలు, 23-60 ఏళ్లమధ్యలో ఉన్న మహిళలు ఈపథకానికి అర్హులు. వితంతువులు, విడాకులు పొందినవారు, ఒంటరి మహిళలు వంటివారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. వారి వార్షిక ఆదాయం 2.5 లక్షలకు మించి ఉంటేవారు అర్హులు కాదు. ఈ పథకం కింద రాష్ట్రంలో 1.25 కోట్లమంది మహిళలు ఎంపికయ్యారు. వారికి 99శాతం పథకం సొమ్ము ఖాతాల్లో జమచేసారు. కేవలం 100 రోజుల్లోనే ఇదంతా పూర్తి చేస్తారు. ఇందుకోసం వందలాదిగా శిబిరాలు ఏర్పాటుచేసి మహిళల రిజిస్ట్రేషన్ పూర్తిచేసారు. ఆధార్ డేటాబేస్‌తో ఈపథకం పూర్తిచేసినట్లు ఎంపి రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఎండి అభిజిత్ అగర్వాల్ తెలిపారు. మధ్యప్రదేశ్‌లో 23 వేల పంచాయతీలు,ఏడువేలకుపైగా వార్డులున్నాయి. మూడునెలల్లోనే 40 మంది సభ్యుల బృందం ఈ ప్రనరకియను పూర్తిచేసింది. ఏటా పెంచుకుంటూ మూడువేల రూపాయలకు పెరుగుతుందని చెప్పారు. ఎన్నికల సంవత్సరంలో ఈపథకం చౌహాన్‌కు, బీజేపీకి బాగా ఉపయోగపడింది. 15-49 ఏళ్లమధ్యవయసు మహిళలు 23 శాతం మంది ఉన్నారు. 55శాతం మంది మహిళల్లో రక్తహీనత కనిపిస్తున్నది. వీరందరికి సంక్షేమం దృష్ట్యా ఇలాంటి పథకాలు ఉపకరిస్తాయని నిపుణులుచెపుతున్నారు. 40శాతం మహిళలకు సొంతంగా జాయింట్‌గా ఇళ్లున్నాయి. 38.5 శాతం మందికి సొంతంగా మొబైల్ ఫోన్లు ఉన్నాయి. కార్మికశక్తిలో పట్టణగ్రామీణప్రాంతాల్లో గణనీయంగా పనిచేస్తున్నారు. ఈపథకం కేవలం మహిళల కోసమేనని ప్రవేశపెట్టిన చౌహాన్ ప్రభుత్వం ఆ పథకం ఫలాలను ఎన్నికల్లో సాధించింది.




## మాల్దీవులు నుంచి దళాలు వెనక్కి

### అంగీకరించిన భారత్: మయిజు

**మాలే, డిసెంబరు 4:** ద్వీప దేశమైన మాల్దీవుల్లో మోహరించిన దళాలను వెనక్కి తీసుకునేందుకు భారత్ అంగీకరించినట్లు ఆదేశ అధ్యక్షుడు మహ్మద్ మయిజు వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియాకు తెలియచేశారు. దుబాయ్ వేదికగా పర్యావరణ సదస్సు కాప్-28 సమావేశాలు కొనసాగుతున్న విషయం విదితమే. అయితే ఈ సందర్భంగా భారత్ ప్రధాని మోడీ, మయిజు సమావేశం అయ్యారు. దీనిలో అభివృద్ధి, ఆర్థిక తదితర అంశాలపై చర్చలు జరిపారు. 'సదస్సులో భాగంగా ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చలు జరిపాం. అయితే మా దేశంలో ఉన్న భారత దళాలను వెనక్కి తీసుకోవాలని మరోసారి కోరాం. దీనికి ఢిల్లీ ప్రభుత్వం అంగీకరించింది. అంతేకాకుండా అభివృద్ధి ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించాం' అని మయిజ్జు పేర్కొన్నారు. కాగా ప్రధాని మోడీ మాల్దీవులు అధ్యక్షుడితో జరిపిన చర్చలను ఎక్స్ వేదికగా తెలిపారు. 'అధ్యక్షుడు మయిజు'తో సమావేశం సందర్భంగా అభివృద్ధి సహకారం, ఆర్థిక సంబంధాలతోపాటు భారత్-మాల్దీవుల సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించాం' అని తెలిపారు. ఇదిలా ఉండగా, భారత్‌కు చెందిన దాదాపు 70 మందితో కూడిన సైన్యం ప్రస్తుతం మాల్దీవుల్లోఉంటోంది. భారత్‌సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమానాల నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. తాను అధికారంలోకి వస్తే భారత్ బలగాలను వెనక్కి పంపిస్తానని మయిజు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే మాల్దీవులకు అధ్యక్షుడిగా మయిజు ప్రమాణం చేసిన ఒక రోజు వ్యవధిలోనే తమ దేశం నుంచి భారత దళాలను వెళ్లిపోవాలని, తాము పూర్తి స్వతంత్రంగా ఉండాలని భావిస్తున్నట్లు తెలిపారు.

# హమాస్ స్థావరాలపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్



**హమాస్, డిసెంబరు 4 :** ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులను ప్రారంభించింది. నిన్న ఒక్క రాత్రే వందల కొద్దీ హమాస్ స్థావరాలపై దాడులు చేసింది. మరోవైపు గాజా పరిస్థితిపై చర్చించేందుకు అమెరికాకు చెందిన కీలక సభ్యుల బృందం ఇజ్రాయెల్‌కు వెళ్లనుంది. హమాస్‌తో యుద్ధాన్ని పునఃప్రారంభించిన తర్వాత ఇజ్రాయెల్ దాడుల తీవ్రతను ఏ మాత్రం తగ్గించలేదు. నిన్న రాత్రి దాదాపు 200 హమాస్ లక్ష్యాలపై వైమానిక దళం బాంబింగ్ చేసింది. ఐడీఎఫ్ దళాలు చేపట్టిన భూతల ఆపరేషన్‌కు మద్దతుగా ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. దీనిపై ఐడీఎఫ్ స్పందిస్తూ.. తమ నెగెవ్ బ్రిగేడ్ గాజాలోని పలు హమాస్ స్థావరాలను ధ్వంసం చేసిందని పేర్కొంది. ముఖ్యంగా ఉత్తర గాజాలోని బెయిట్ హౌస్‌లో ఉన్న ఓ పాఠశాలలో హమాస్ స్థావరాన్ని గుర్తించారు. దీనిని ఇజ్రాయెల్ దళాలపై దాడులకు వాడుతున్నట్లు చెప్పారు. ఆ స్కూల్ కాంప్లెక్స్‌లోనే దళాలు రెండు సొరంగాలకు చెందిన ద్వారాలను కనుగొన్నాయి. వీటిల్లో ఒక దానిలో ఇజ్రాయెల్ దళాల కోసం ఏర్పాటు చేసిన ట్రాప్‌ను గుర్తించి నిర్వీర్యం చేశారు. క్షిపణులు, గన్స్‌తో సంచరిస్తున్న హమాస్ కార్లను తాము ప్రధానంగా లక్ష్యంగా చేసుకొన్నట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్ నౌకదళం కూడా గాజాతీరంలో హమాస్ అబ్జర్వేషన్ పోస్టులే లక్ష్యంగా దాడులు చేసింది. బందీగా ఉన్న యోనాతన్ సమారానో అనే యువకుడిని హమాస్ హత్యచేసినట్లు ఇజ్రాఎల్ దళాలు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశాయి. అతడి మృతదేహం ఇప్పటికీ హమాస్ ఆధీనంలోనే ఉందని పేర్కొన్నాయి. అక్టోబర్ 7న నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌పై హమాస్ దాడి చేసిన సమయంలో ఇతడిని కిడ్నాప్ అనంతరం అతడితో సంబంధాలు తెగిపోయాయి. కొన్నాళ్లకు అతడతోపాటు ఉన్న మిత్రుల మృతదేహాలు బయటపడ్డాయి. అతడిని కూడా హమాస్ కాల్చేసినట్లు తర్వాత తెలిసింది. యుద్ధం తర్వాత గాజా పరిస్థితిపై చర్చించేందుకు అమెరికాకు చెందిన ఓ బృందం ఇజ్రాయెల్‌కు వెళ్లనున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఆధ్వర్యంలోని బృందం ఇజ్రాయెల్‌లోని కీలక అధికారులు,వెస్ట్‌బ్యాంక్‌లోని పాలస్తీనా అథారిటీ నేత మహమూద్ అబ్బాస్‌తో భేటీ కానున్నారు.



## మ్యూనిచ్‌ను ముంచెత్తిన హిమపాతం


### స్తంభించిన జనజీవనం

**మ్యూనిచ్,డిసెంబరు 4 :** ఐరోపాలోని పలు దేశాల్లో విపరీతమైన మంచు కురుస్తోంది. హంగేరీ, స్వీడన్,జర్మనీ, స్విట్జర్లాండ్,ఎస్టోనియా, ఆస్ట్రియా, చెక్ రిపబ్లిక్ దేశాల్లో గత కొన్ని రోజులుగా భారీగా హిమపాతం కురుస్తోంది. రహదారులపై దట్టంగా మంచు పేరుకుపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా జర్మనీలో మంచు తుఫాను కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఇక్కడ నిత్యం రద్దీగా ఉండే మునిచ్ విమానాశ్రయం పూర్తిగా మంచులోకూరుకుపోయింది. దీంతో 760 విమాన సర్వీసులు రద్దయ్యాయి. మొదట 2,3తేదీలలో విమానాల రాకపోకలను నిలిపివేశారు.

మూనిచ్ నగరంలోని బస్సులు, రైలు సర్వీసులు కూడా పూర్తిగా నిలిచిపో యాయి. ఇక్కడి సెంట్రల్ రైల్వే స్టేషన్‌ను మూసి వేసినట్లు జర్మనీ జాతీయ రైల్వే కంపెనీ వెల్లడిం చింది. దీంతో ఇక్కడి సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో పెద్ద సంఖ్యలోప్రజలు చిక్కుకుపోయారు. మంచు తుఫాను ప్రభావంతో జర్మనీలోని చాలా ప్రాంతాలో విద్యుత్ సరఫరా కూడాఆగిపోయిది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక స్విస్ ఆర్థిక రాజధాని జ్యురిచ్‌లోకూ ఇదే పరిస్థితి.పలు విమా నాలు అధికారులు రద్దు చేశారు. తీవ్ర హిమపాతం కారణంగా ప్రముఖ ఫుట్‌బాల్ లీగ్ బుండెస్లిగలో బెరిన్ మునిచ్- యూనియన్ బెర్లిన్ మధ్య రెండవ తేదీన మ్యాచ్ కూడా హిమపాతం కారణంగా రద్దయింది. మ్యాచ్ ఆరంభానికి ముందేఐదున్నర గంటల ముందే మంచు తీవ్రంగా కురవడంతో భద్రత రీత్యా ఆటను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మ్యాచ్‌ను త్వరలో మళ్లీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.


## నా మాటలను బిజెపి వక్రీకరించింది..

### సనాతన వివాదంపై ఉదయనిధి



**చెన్నై, డిసెంబరు 4:** సనాతన వివాదంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోసారి స్పందించారు. కరూర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రధాని మోడీ, బిజెపిని తప్పు పట్టారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని తాను చేసిన ప్రకటనపై మరోసారి వివరణ ఇచ్చుకొన్నారు. తాను గతంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీవాడుకొన్నారని ఆరోపించారు. 'నేను నరమేధానికి పిలుపు ఇచ్చినట్లు ప్రధాని చెప్పారు. ఈ క్రమంలో నేను అనని మాటలు కూడా అన్నట్లు మోడీ ప్రజలకు చెప్పారు. కానీ నేను ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని మాత్రమే అన్నాను. దానిని వారు చిలువలు పలువలుగా వక్రీకరించారు. దీంతో దేశం మొత్తం నా వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి' అని పేర్కొన్నారు. 'నా తలపై ఓ బాబా రూ.5కోట్లనుంచి రూ.10కోట్ల బహుమతిని ప్రకటించారు. ప్రస్తుతం ఆ కేసు కోర్టులో నడుస్తోంది. నాకు న్యాయస్థానాలపై నమ్మకం ఉంది. వారు క్షమాపణ కోరారు. నేను మాత్రం అటువంటిదేమీ ఉండదని చెప్పాను. నేను స్టాలిన్ కుమారుడిని, కలైంజ్ఞర్ మనవడిని. వారి భావజాలాన్ని మాత్రమే గౌరవిస్తానని వెల్లడించాను' అని ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. సెప్టెంబర్ నెలలో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ, 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై దేశ వ్యాప్తంగా దుమారం చెలరేగింది. దీంతో ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ 262 మంది ప్రముఖులు భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఇందులో మాజీ న్యాయమూర్తులు, మాజీ ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

# నాసా కంటే ఎక్కువ డేటా ట్రాన్స్‌ఫర్!



**టోక్యో,డిసెంబరు 4 :** ప్రస్తుత పరిస్థితుల్లో ఏ చిన్న సందేహం వచ్చినా తెలుసుకునేందుకు ఇంటర్నెట్‌లో వెతుకుతుంటాం. సాంకేతిక అందుబాటులోకి వచ్చాక ఇంటర్నెట్ వినియోగం పెరిగిపోయింది. అందుకే వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందించేందుకు కంపెనీలు పోటీపడుతున్నాయి. తాజాగా జపాన్‌కు చెందిన పరిశోధకుల బృందం ప్రపంచంలోనే అధిక ట్రాఫిక్ కలిగిన ఇంటర్నెట్‌ను సరఫరా చేసి రికార్డు నెలకొల్పారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా సెకనుకు 22.9 జరిగిన యూరోపియన్ కాన్ఫరెన్స్ ఆన్ ఆప్టికమ్యూనికేషన్‌లో ఈ పరిశోధన నివేదికను సమర్పించారు. జపాన్‌కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ (ఎన్ఐసీటీ) సెకనుకు 22.9 పెటాబిట్‌ల (1పెటాబిట్ అంటే 10 లక్షల మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.ప్రపంచంలోనే అత్యధిక ట్రాఫిక్ కలిగిన డేటాను ఇంటర్నెట్ ద్వారా సరఫరా చేశారు. దీంతో ఇంటర్నెట్‌లోని మొత్తం ట్రాఫిక్‌ను సెకండ్ బై సెకండ్ 22 సార్లు ప్రసారం చేయవచ్చు. నాసా కూడా సెకనుకు 46 టెరాబిట్‌ల డేటాను మాత్రమే ట్రాన్స్ ఫర్ చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచం అత్యంత వేగంగా దాదాపు సెకనుకు 10 గిగాబిట్ డేటాను ట్రాన్స్ ఫర్ చేసే అవకాశం ఉంది. కానీ చాలా వరకు సెకనుకు వందల మెగాబిట్ డేటాను మాత్రమే సరఫరా స్పీడ్‌ను సాధించడానికి కొన్ని అభివృద్ధి చెందుతున్న సాంకేతికలను ఉపయోగించింది. డేటాను ప్రసారం చేయడానికి ఒక కోర్ ఛానల్‌కు బదులుగా, 38 ఫైబర్ కేబుళ్లను వినియోగించింది.

వీటిలో ఒక్కోటి 3 మోడ్‌ల చొప్పున మొత్తం 114 ఛానెల్‌ల ద్వారా డేటాను ప్రసారం చేశారు. ప్రతి ఛానెల్‌లోని ప్రతి మొడ్ ద్వారా 750 వేవ్‌లెంత్, 18.8 టెరాహెడ్జెస్ బ్యాండ్ విడ్త్‌తో ఈ డేటాను పంపించినట్లు తెలిపింది. అయితే కనెక్షన్‌లోని కొన్ని లోపాలు సవరించి ఆప్టిమైజ్ చేయడం వల్ల దాని ప్రస్తుత వేగం సెకనుకు 24.7 పెటాబిట్‌కు చేరుకోగలదని బృందం సభ్యులు తెలిపారు. అయితే, ఇకపై మనకు కావాల్సిన ఎంత డేటా అయినా సెకనులో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అనుకుంటున్నారేమో. ఈ డేటాను డీకోడ్ చేయడానికి సంక్లిష్టమైన సిగ్నల్ ప్రాసెసింగ్ ఉంటుందని చెప్పింది. దీనికి ఎంఐఎంఓ రిసీవర్లు అని పిలువబడే ప్రత్యేక పరికరాలు నెట్‌వర్క్‌లో ఇన్‌స్టాల్ చేయాలని వివరించింది. ప్రస్తుతం 4కోర్ వర్షన్ ద్వారా ఒక్కోమోడ్ విధానంలో సెకనుకు 1పెటాబిట్ డేటా ట్రాన్స్ ఫర్ చేసే అవకాశం ఉందని తెలిపింది.

## ఇండొనేసియాలో బద్దలైన అగ్ని పర్వతం

### 11 మంది పర్వతారోహకుల మృతి

**జకార్తా, డిసెంబరు 4:** ఇండోనేషియాలోని పశ్చిమ ప్రాంతంలో ఓ అగ్ని పర్వతం బద్దలైంది. ఈ ఘటనలో 11మంది పర్వతారోహకులు మృతి చెందారు. మరో 12 మంది ఆచూకీ గల్లంతైంది. సుమత్రా దీవిలో మౌంట్ మరపిలో ఉన్న అగ్నిపర్వతం విస్ఫోటనంచెందడంతో బూడిత ఆకాశంలో మూడు వేల మీటర్ల ఎత్తుకు వ్యాపించింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ బృందాలు ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. 'అగ్ని పర్వతం విస్ఫోటనం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో మొత్తం 75 మంది పర్వతారోహకులు ఉన్నట్లు మా వద్ద సమాచారం ఉంది. వారిలో 49 మందిని కాపాడాం. 11 మంది మరణించారు. మరో 12 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. కాపాడిన వారిలో కొందరు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. గల్లంతైన వారి ఆచూకీ కనుగొనేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి' అని పడాంగ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ అధిపతి అబ్దుల్ మాలిక్ తెలిపారు. ఇండోనేషియాలోని మౌంట్ మరపి ప్రాంతంలో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీచేశారు. వారాంతం కావడంతో పర్వతారోహ కులు ట్రెక్కింగ్ చేసే సమయంలో అగ్ని పర్వతం ఒక్కసారిగా విస్ఫోటనం చెందడంతో ప్రాణ నష్టం జరిగిందని అధికారులు తెలిపారు.

## ఉమాచంద్రమౌళీశ్వరునికి ప్రత్యేక పూజలు



జగదాంబ, డిసెంబర్ 4,ప్రభాతవార్త

దాబాగార్డెన్స్ టూటౌన్‌పోలీస్‌స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మదాయశాఖ శ్రీశివరామకృష్ణ దేవాలయంలో కార్తీకమాసం కార్తీకసోమవారంసందర్భంగా ఆలయ ఇఒ జివిరమాభాయి సారథ్యంలో ఉమా చంద్ర మౌళీశ్వరునికి శైవ ఆగమసాంప్రదాయంలో ఆలయ అర్చకులు గోపాజ్యోష్యుల భార్గవ్‌శర్మ అభిషేకాలు అర్చనలు ఉమాదేవి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ సన్నిదానంలో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు సుకుమార్,రాము, లక్ష్మీభవాని,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుఫాన్ తో గిరిజన రైతుల్లో ఆందోళన

### చేతికి వచ్చిన వరిపంట నష్టం - వాటిల్లకుండా ఉండాలంటూ దేవున్ని ప్రార్థిస్తున్న రైతులు





పాడేరు,డిసెంబర్4,ప్రభాతవార్త:

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీ మండలాల్లో సోమవారం ఉదయం నుంచి వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం చల్లబడింది.దీనికి తోడు చలిగాలులు వీస్తుండటంతో ప్రజలు ఇళ్లకే పరిమితిత అయ్యారు.ఇదిలా ఉండగా మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలతో గిరిజన రైతుల్లో ఆందోళన చెందుతున్నారు.వరిపంట చేతికి వచ్చి కోతలు కోయడం ప్రారంభం రావడంతో వర్షాలతో వరి పంట నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.తుఫాన్ ప్రభావంతో సోమవారం ఉదయం నుంచే వర్షం పడుతుండటంతో గిరిజన రైతులు కోసి పోలాల్లో నూర్పుకు ఉంచిన వరికంకెలు వర్షానికి తడవకుండా టార్పాలిన్లను కప్పుతూ జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమతంగా ఉన్నారు.కొన్ని ప్రాంతాల్లో నూర్చి ఉంచిన ధాన్యాన్ని కంగారు కంగారుగా ఆందోళన చెందుతూ బస్తాల్లో నింపుతూ రైతులు ఆదేపనిలో ఉన్నారు.నూర్చిన దాన్యం తడవకుండా పొలాల్లో టార్పాలిన్లు కప్పుతూ రైతులు కనిసిప్పున్నారు.ఈ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఏడాది పాటు ఎంతో కష్టపడి పండించే వరి పంట నష్టం వాటిల్లితే మాకు దిక్కెవరంటూ రైతులు గగ్గోలు పడేతున్నారు.ఏదిఏమైనా ఈ మిచౌంగ్ తుఫాన్ తీరందాటి రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చేయాలని గిరిజన రైతులు భగవంతున్ని ప్రార్ధిస్తున్నారు.తుఫాన్ ప్రభావంతో మన్యంలో ఉదయం నుంచి రాత్రి వరకూ వర్షం కురుస్తూ చలిగాలులు దీస్తూ ఉంది.దీంతో ప్రజలు వణుకుతున్నారు

## 200 ఎకరాల్లో కొనుగోలు చేయాల్సిన దాన్యం

రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలంలో 4800 ఎకరాల్లో వరి సాగు చేయగా ప్రస్తుతం 200 ఎకరాల్లో నూర్పిడి పూర్తయి అమ్మకానికి దాన్యం సిద్ధంగా ఉంది. తుపాన్ వలన కోతలు నిలుపుదల చేయాలని వ్యవసాయాధికారి రైతాంగానికి ముందస్తుగా సూచించారు. మండలంలో 20 ఎకరాల్లో వరి పంట కోసి పనలపై ఉంది. ప్రభుత్వ ఆరు దాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని ఏఓ అన్నారు. 75 కిలోలు ధాన్యం రూ.1,637లు అని తెలిపారు. 17 శాతం తేమ ఉండాలన్నారు.

## ఆదివాసీ వికాస్ పరిషత్ తాత్కాలిక కార్యవర్గం ఏర్పాటు

### పాత కార్యవర్గం తొలగింపు - ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు

పాడేరు,డిసెంబర్4,ప్రభాతవార్త:



ఆదివాసీ వికాస్ పరిషత్ ఎఎస్ఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యవర్గ సమావేశం పాడేరు లక్ష్మి ప్రసన్న వొకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు.ఈ సమావేశంలో 2020లో ఏర్పాటు అయినఅల్లూరి జిల్లా అధ్యక్షులు బూడిదె చిట్టిబాబు,మహిళా శాఖ అధ్యక్షురాలు తెడవారికి ముత్యాలమ్మ,జిల్లా ఉపాధ్యక్షురాలు రూడి రమణమ్మ,ప్రధానకార్యదర్శి బడంగి సూర్యకళ నిబంధనలకు విరుద్ధంగా వారివారి వ్యవహార శైలీ వలన ఆదివాసీ వికాస్‌పరిషత్‌కు ఆశయ లక్ష్యం వలన ఆదివాసీ వికాస్ పరిషత్‌కు చెడ్డపేరు రాకూడదనే భావించి ఆదివాసీ వికాస్ పరిషత్‌లో తొలగించడంకోసం ప్రవేశపెట్టిన తీర్మానం చేయగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని వికాస్‌పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు పేర్కొన్నారు.నూతన కార్యవర్గం ఏర్పాటే అయ్యేంత వరకు తాత్కాలిక కార్యవర్గం ఏర్పాటు చేసామన్నారు.తాత్కాలిక అధ్యక్ష,ఉపాధ్యక్షులుగా అడపా నాగేశ్వరావు,పాయిలా శంకర్‌రెడ్డి,కార్యదర్శులుగా పి.వందు,జె.శ్రీరాములుస్వర్ణ సావిత్రి,సూర్యకాంతం,కె.ఊర్వశీరాణి,వంతాల రాజకుమారి,వలాసి కుండమ్మ నియమించడం జరిగిందని ఈ తాత్కాలిక కార్యవర్గానికి ప్రతీ 15 రోజులకు కొకసారి వారు చేసిన కార్యక్రమాలు రాష్ట్ర అధ్యక్షులకు నివేదించాలని ఆయన స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరి పుత్రి అధ్యక్షులు లక్ష్మీ రత్నాబాయి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు చదివించే అలవాటు చేయాలి

### పుస్తకం అంటే ఓ చరిత్ర - సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త



పుస్తకాలను చదవడం ద్వారా మనలోని విజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు ప్రపంచ చరిత్రను తెలుసుకోవచ్చని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పుస్తకాల పఠనం పట్ల విద్యార్థులకు ఆసక్తి కల్పించాలని ప్రతి ఇంట్లో ఓ చిన్న లైబ్రరీ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇటువంటి ప్రదర్శనను పిల్లలు సందర్శించాలని పిల్లలను ఇక్కడ తీసుకొచ్చి వదిలేయాలని వారికి నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేసుకోనేందుకు తల్లిదండ్రులు అవకాశం కార్యక్రమంలో అరసం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, మేయర్ పిఎ రాజు,శ్యామ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు గంజాయి సాగు,రవాణాపై అవగాహన సదస్సు

పాడేరు,డిసెంబర్4,ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు పాడేరు సెబ్ సర్కిల్ఇన్స్పెక్టర్ ఎ.సంతోష్ ముంచంగిపుట్టు ఎస్ఐ సిబ్బందితో కలిసి స్థానిక రెసిడెన్షియల్ జూనియర్‌కళాశాల విద్యార్ధులకు గంజాయి త్రాగటం,గంజాయి పంట సాగుపై అనర్ధాలపై వారికి అవగాహన సదస్సు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని సిఐ సంతోష్ తెలిపారు.గంజాయి సాగుపై గంజాయి అక్రమ రవాణా ఎక్కడైనా జరిగినా సెబ్ టోల్ ఫ్రీ నెంబర్ 14500 సమాచారం ఇచ్చి న వారికి ఇచ్చిన సమాచారం ఇచ్చి వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచు తామని సెబ్‌సిఐ సంతోష్ స్పష్టం చేసారు.

వార్త
రిపోర్టర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్వర్క్‌ను మరింత పటిష్టపరచడంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తియున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా పనిచేసే అవకాశం కల్పిస్తోంది.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన
అనకాపల్లి స్టాఫ్ రిపోర్టర్, గాజువాక రూరల్ రిపోర్టర్
అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 12-12-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
ఎన్‌ఆర్‌ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెం. 98483 06312, 90521 42215, 85002 97996

## నూతన సామాజిక , సచివాలయం భవనంలను ప్రారంభించిన కె కె రాజు



విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డు శాంతినగర్లో 49లక్షల 70వేలు రూపాయల వ్యయంతో మూడు అంతస్తులు నూతన సామాజిక భవనం నిర్మించి ఒక అంతస్థులో 1086264 సచివాలయం రెండవ అంతస్తులో దాన ఫౌండేషన్ గ్రూప్స్ కి మూడవ అంతస్తులో డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చారు. అలాగే సంజీవయ్య కాలనీ 1 లో 15లక్షల 45వేలు రూపాయల వ్యయంతో సచివాలయంకు నూతన భవనం నిర్మించారు. ఈ భవనంలు ప్రారంభోత్సవ కార్యక్రమం డిప్యూటీ మేయర్ పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలులో భాగంగా మౌలిక వసతులు కూడా కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని అలాగే ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండే విధంగా నూతన సచివాలయం భవనాలను అంగనంపూడి భవనంలు సామాజిక భవనం లు కూడా నిర్మిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సేనపతి అప్పారావు డిఈ భరణి కుమార్, ఏఈ ఉమామహేశ్వరరావు 46వ వార్డు నాయకులు బలిరెడ్డి గోవింద్, కె చిన్న, దూది నరసింగరావు, కె రామారావు స్వామి నాయుడు, కె శ్రీను, యన్ ఈశ్వరరావు దుర్గా భవానీ, ఎస్ రామారావు, యన్ క్రిష్ణ, లావణ్య, కె ఈశ్వరరావు, సచివాలయం కన్వీనర్లు కార్యకర్తలు, మహిళలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన అన్నవరం...-సత్యదేవుని వ్రతాలు

### -తెల్లరిజామున ఒంటి గంట నుండే ప్రారంభం

అన్నవరం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



కాకినాడ జిల్లా అన్నవరం శ్రీవీర వెంకటసత్య నారాయణ స్వామి వారి సన్నిధి వేలదిగా వచ్చిన సత్య స్వాములు భక్తులతో కిక్కిరిసింది. కార్తీక మాసం సోమవారం పర్వదినం శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం మఖ నక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున ఒంటిగంటకు వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు గర్భాలయంలో ఉన్న శ్రీస్వామి అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కోల్పి తదుపరి అభ్యంగన స్నానం ఆచరింపజేసి మహాన్యాస రుద్రభిషేకం పంచామృతాలతో అభిషేకం నిర్వహించి నూతన పట్టు వస్త్రములు ధరింపజేసి వివిధ రకమల సుగంధ భరితమైన పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యఐస్వాములకు భక్తులకు రెండు గంటలకు శ్రీ స్వామి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. గత నెల స్వామివారి జన్మనక్షత్రం మఖ సందర్భంగా 27రోజుల దీక్ష చేపట్టిన సత్యస్వాములు ఇరుముడితో స్వామివారి కి ఇరుముడి సమర్పించి మాలాధారణ తీసివేయడం జరిగింది. తదనంతరం స్వాములు స్వామివారి వ్రత ఆచారించితదనంతరం స్వాములు శ్రీస్వామి వారి వ్రతం ఆచారించి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే కార్తీక సోమవారం పర్వదినం సందర్భంగా స్వామి వారి వ్రతం దర్శనార్థం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఆదివారం రాత్రి నుంచి వేలాదిగా రత్నగిరికి చేరుకున్నారు. రద్దీ దృష్ట్యా గమనించిన దేవస్థానం అధికారులు తెల్లవారు జామున ఒంటిగంట నుంచి వ్రతముల టకెట్లు ఇవ్వడం ప్రారంభించారు దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ ఈఓ రామచంద్రమోహన్ వ్రత మండపాలను దర్శనం క్యూలైన్లను ఎప్పటికపు ్పడు పర్యవేక్షిస్తూ భక్తులు ఇబ్బంది పడకుండా చూడమని సిబ్బందికి తగు సూచనలు సూచించారు. దర్శనానంతరం భక్తులు రావిచెట్టు వద్ద శ్రీ సత్యదేవుని నామస్మరణ శినామస ్మరణ చేస్తూ దీపారాధనలు చేశారు. వచ్చిన భక్తులకు అన్నదానం విభాగం వారిచే పులిహార దద్దోజం వితరణ గావించారు.

## 10న జర్నలిస్టుల కార్తీక వనసమారాధన

### -శివాజీ పార్కులో నిర్వహణ -ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు



విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 10న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులతో కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు సమాఖ్య జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అర్బన్ అధ్యక్షుడు పి నారాయణ్ లు తెలిపారు. సోమవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్ లో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు పాత్రికేయులతో మాట్లాడుతూ కార్తీక వనసమారాధనకు సబందించిన వివరాలను వెల్లడించారు. శివాజీ పార్కు యోగా ఆడిటోరియం ఆదివారం ఉదయం నుంచి అల్పాహారంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం మౌనిక అండ్ బృందంచే విభిన్న రూపాలతో కూడిన సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. తదుపరి లక్కీడీప్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అతిథుల ప్రసంగాలు సీనియర్ పాత్రికేయులు సత్కారం విందు భజనంతో పాటు రకరకాల ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. కావున జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు కార్తీక వనసమారాధన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాసరావు, ఏపీ బ్రాడ్‌కాస్ట అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు కె మురళీకృష్ణ బొప్పన రమేష్, ఆర్గనైజింగ సెక్రటరీలు డి రవికుమార్, ఎ సాంబశివరావు మధురవాడ యూనియన్ ప్రతినిధి డి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యం ప్రారంభం



విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త

హెల్త్‌కేర్ యూకెస్‌బిలిటీ , ఏజ్‌కేర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఎంవీపీ కాలనీలో వృద్ధాప్య,పాలియేటివ్ కేర్ కోసం ఉచిత వైద్యం ప్రారంభించారు. ఏసీఎఫ్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎన్ఎస్‌రాజు మాట్లాడుతూ వృద్దులకు నిత్యావసర సేవలు అందించేందుకు ఫౌండేషన్ కట్టుబడి ఉంటుందని సంస్థ సభ్యులు తెలిపారు. క్లీనిక్ నిర్ణీత రోజున వారానికి ఒక సారి సేవలను అందిస్తుందని, వృద్దులకు మెమరీస్క్రీనింగ్, వృద్దులకు చిత్తవైకల్యం ఉన్న వ్యక్తుల బహుళ ప్రత్యేకతలలో సంప్రదింపులను ఏర్పాటు చేస్తూన్నాట్లు తెలిపార. ఈ కార్యక్రమంలో ఆంధ్రా మెడికల్ కళాశాల న్యూరాలజీ విభాగం ఎమిరిటస్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు , చైర్మన్ జి.సాంబశివరావు పాల్గొన్నారు.

## 'సూపర్‌వేల్యూడేస్‌తో క్రిస్మస్ షాపింగ్‌సంతోషంగా చేయండి

జగదాంబ, డిసెంబర్ 4,ప్రభాతవార్త

క్రిస్మస్ సీజన్ ఆరంభమవ్వడంతో అమేజాన్‌ఫ్రెష్‌పై ఈనెల 7వరకు కొనసాగే సూపర్‌వేల్యూడేస్ సమ యంలో మీ కిరాణా అవసరాలు తీరేలా నిర్ధారించండి. శీతాకాలం సీజన్ ఆస్వాదించండి.తమకు ఇష్టమైన ఆన్‌లైన్ షాపింగ్ గమ్యస్థానం నుండి కిరాణా, నిత్యావసరాలు,ప్యాకేజ్డ్ ఆహారాలు, స్నాక్స్, పానీయాలు, రోజూ వాడే వస్తువులు సహా ప్రసద్ధిచెందిన బ్రాండ్‌సయైన నివియా, డెల్‌మాంటే, ఏరి యల్, ఐటిసి సఫోలా వంటి వాటి నుండి కొన్ని ఉత్తేజభరితమన ఆఫర్‌సతో విస్తృత శ్రేణి ఉత్పత్తులపై 45 శాతం వరకు తగ్గింపు పొందండి.రూ300 వరకు డిస్కొంట్స్‌లు పొందవచ్చు.కొత్త వినియోగ దారులు తమ మొదటి నాలుగు ఆర్డర్‌సపై మొత్తం రూ400 వరకు క్యాష్ బ్యాక్‌పొందవచ్చు. ప్రైమ్‌రిపీట్‌కస్టమర్‌స రూ.200 వరకు క్యాష్‌బాక్ రివార్డ్స్‌తో ఈ పండగ సీజన్‌లో మెగా ఆదాలు ఆనందించవచ్చు.

## కళ్ళద్దాలు పంపిణీ చేసిన వార్డు అధ్యక్షుడు దశంద్ర

అగనంపూడి, డిసెంబర్ 4, ప్రభాతవార్త

విశాఖ పర్లామెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనస భ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం క్లస్టర్ 2 ఇంచార్జి కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో పెద్దమడక రామాలయం కమ్యూనిటీ హాల్ దగ్గర గీతం మెడికల్ కాలేజీ ఎం వి వి ఎస్ మూర్తి సేవా ట్రస్ట్ ద్వారా శ్రీభరత్ సౌజన్యం తో గత నెలలో ఎవరికైతే కళ్ళద్దాలు కావాలో డాక్టర్ల సూచనలు మేరకు ఉచితంగా ప్రత్యేకమైన కళ్ళద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా దశేంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారా మరి ప్రజలందరికీ ఉచితంగా వైద్యం అందించాలని ఉద్దేశంతో మెడికల్ కా ్యంపు ను గత నెలలో నిర్వహించడం జరిగిందని దానిలో ప్రజలు అనేక రకాల వైద్యసే వలు అందుకోవడం జరిగిందని మరి తెలుగుదేశం పార్టీ ద్వారా ఇంకా మరిన్ని సేవలు ముందు ముందు అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు డొక్కా రమేష్, కత్తి తిలక్ ఈగల పోలినాయుడు, ఎల మంచిలి రమణ, సతీష్, ప్రసాద్ ఎదూరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## మూడో కార్తీక సోమవారం భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

### వేకువ జామునుండే స్వామివారికి ప్రత్యేక అభిషేకములు



విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త

కార్తీక మాసం మూడో సోమవారం పరమశివుని దర్శనం కోసం శివాలయాలవద్ద భక్తులు క్యూ కట్టారు. శివాల యాలలో వేకువజామునుండే మహాశివుని కి ఆలయ అర్చకులు పాలు, పలుపండ్ల రసాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. స్వామిదర్శనం చేసుకొనేందు భక్తులు క్యూకట్టారు ఆలయ గంటస్థాంభాలవద్ద భక్తులు ఉసిరికాలపైన , నేతి దీపాలు వెలిగించి మెక్కులు తీర్చుకు న్నారు. రెండో సోమవారం కావడంతో మహిళలు పెద్దమొ త్తంలో ప్రత్యేక పూజలు చేసి ఉదయం నుండి ఉపవాసములు కూడా చేసి సాయంత్రం కూడా పూజలు చేసి ప్రసాదములు స్వీకరించారు. కొన్ని శివాలయాలకు విద్యుత్ అలంకరణ , పూలతో , మామిడి ఆకులతో అలంకరణ చేసి శోభాయమానంగా అలంకరించారు. పరమశివునితో పాటు అమ్మవారిని కూడా భక్తులు పూజలు చేశారు. అల్లిపురం , శంకరమఠం . కేఆర్ఎం కాలనీ శివాలయంలో , పోర్టుసాలిగ్రా మపురం కొండపై ఉన్నా శివాలయం, వన్‌టౌన్ లో ఉన్న శివాలయం తోపాటు అన్ని శివాల యాలలో పూజలు చేశారు. తమను ఏకష్టం రాకుండా చల్లగా చూడాలని ఆ భగవంతుని ప్రార్థించారు. నేతి దీపాల అలంకరణ తో ఆలయాలు దేదీప్యమానంగా కనిపించాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆయా ఆలయాలలో సిబ్బంది తగిన చర్యలు తీసుకున్నారు.

## మృత్యు'ద్వారం'..బూదరాళ్ల 'మార్గం'..!

### అతిపెద్దగొప్పులు,అందునా మలుపులు..హడలెత్తుతున్న ప్రయాణీకులు





కొయ్యూరు, డిసెంబర్4, ప్రభాతవార్త

అతిపెద్దగొప్పులు, అందునా ఇరుకుమలుపులుతో మృత్యుద్వారంగా మారిన బూదరాళ్ల-పెదవలస ఘాట్‌రోడ్డు మార్గమంటేనే ప్రయాణీకులు హడలెత్తిపోతున్నారు. మండలంనుండి జిల్లాకేంద్రమైన పాడేరు వెళ్లేందుకు గతంలో కృష్ణదేవిపేట, రంపులమీదుగా ప్రయాణం చేయాల్సి వచ్చేది. అయితే ఇటీవల బూదరాళ్ల నుండి పెదవలస వరకు ఘాట్‌రోడ్డు కొత్తగా నిర్మించడంతో మండలంనుండి పాడేరు వెళ్లేందుకు దూర,సమయభారం బాగా తగ్గిపోయింది. దీనితో మండలానికిచెందిన ప్రయాణీకులేకాక రాజవొమ్మంగి, వై.రామవరం, అడ్డతీగల, రంపచోడవరం తదితర అల్లూరిజిల్లాలోని ఈ ప్రాంతవాసులంతా జిల్లాకేంద్రమైన పాడేరు వెళ్లేందుకు ఈ బూదరాళ్ల మీదుగా ప్రయాణం సాగిస్తున్నారు. దీనితో నిర్మించిన కొద్దిరోజుల్లో భారీసంఖ్యలో వాహనాలు తిరిగే రోడ్డుగా బూదరాళ్లఘాట్ రోడ్డు రికార్డు సృష్టించింది. సాక్షాత్తూ జిల్లాకలెక్టర్, ఐటిడిఎపిఒ, తదితర ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు వంటి ప్రజాప్రతినిధులు కూడా కొయ్యూరు మండలాన్ని తదితర జిల్లాలోని మండలాలను పర్యటించడానికి ఈ ఘాట్‌రోడ్డు మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారు. అయితే ఇరుకుమలుపులుతో, అతిపెద్ద గొప్పులతో నిర్మించిన ఈ ఘాట్‌రోడ్డులో తరచూ ప్రమాదాలు సంభవించడం ప్రయాణీకులను హడలెత్తిస్తుంది. రోడ్డునిర్మించిన తక్కువసమయంలోనే ఎక్కువ ప్రమాదాలు సంభవించి, ఎక్కువమంది మృత్యువాత పడ్డ రికార్డుకూడా ఈ రోడ్డు సొంతం చేసుకోవడం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. అయితే ఘాట్‌రోడ్డులో గొప్పుల ఎత్తును తగ్గించేందుకుగాను ఘాట్‌రోడ్డు పొడవును పెంచి, విశాలంగా మలుపులను నిర్మించి, రక్షణగోడలు ఏర్పాటుచేస్తే ప్రమాదాలు పూర్తిగా తగ్గుముఖం పడతాయని ఈ ప్రాంతవాసులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయమై ఇటీవల స్పందనలో జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఎంపిపి బడుగురమేష్ స్వయంగా విన్నవించి, ఈ ఘాట్‌రోడ్డు పునవిస్తరణ పనులకు నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు.ఈ ఘాట్‌రోడ్డు పునవిస్తరణకు ఉన్నతాధికారులు ఎప్పుడు చర్యలు చేపడతారోనంటూ ఈ ప్రాంతప్రజలు ఎదురుచూస్తున్నారు.

## బాబుమౌనం..తెలంగాణా భవిష్యత్ మార్గం!

### కాంగ్రెస్ విజయంపట్ల మండల టిడిపినేతల హర్షం



కొయ్యూరు, డిసెంబర్4, ప్రభాతవార్త

ఓ మేధావి మౌనం, ఓ రాష్ట్రభవిష్యత్‌కు మార్గమయ్యిందని, అహంకారం పోయి, ప్రజామోదమైన, ప్రజాయోగ్యమైన అధికారమార్పిడి జరిగిందంటూ తెలంగాణాలో కాంగ్రెస్ గెలుపుపై మండల టిడిపి నేతలు హర్షం వ్యక్తంచేసారు. టిడిపి అధినేత చంద్రబాబు మౌనం దాల్చి పరోక్షకంగా తెలంగాణాలో కాంగ్రెస్ విజయానికి దోహదంచేసారని, రాజకీయంలో శత్రువును ఓడించాలంటే యుద్ధమే మార్గం కాదని, మేధావి మౌనంకూడా కొన్నిసార్లు ఎదుట శత్రువును ఓడిస్తుందని చంద్రబాబు రుజువుచేసారని టిడిపినేతలు కొనియాడారు. 2024సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా వార్ వన్‌సైడ్ అవు తుందని, టిడిపి గెలుపుతధ్యమని, పాడేరు నియోజకవర్గంలో కూడా అంతా ఏకతాటిపైకివచ్చి ఇప్పటి నుండే టిడిపికార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మండల టిడిపినేతలు హితవుపలికారు. ఈ కార్యక్ర మంలో మాజీఎఎంసిచైర్మన్ డి.చిట్టిబాబు, మాజీజెడ్పీటిసి గాడిశ్రీరామ్మూర్తి, మాజీఎంపిపి గొలిసింగి సత్యనారాయణ, అనిశెట్టిచిరంజీవి, లోతాభీమరాజు, బి.శివరామరాజు, ఐటిడిపి ఇన్‌ఛార్జి కురుజు శ్రీనుబాబు, కొర్రురామమూర్తి, పొత్తూరుదేవుడు, కాకూరుచంద్రరావు, పాంగిరాజుబాబు పాల్గొన్నారు.

## శరభన్నపాలెంలో 'వై నీడ్స్ ఎపి జగన్'

కొయ్యూరు, డిసెంబర్4, ప్రభాతవార్త



మండలం లోని శరభన్న పాలెం-1 లో సోమవారం మండల వైసిపినేతలు 'వై నీడ్స్ ఎపి జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి బడుగురమేష్, మండలపార్టీ అధ్యక్షులు జల్లిబాబులు, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, నేతలు గాడిసత్యనా రాయణ, సడ్డాసావిత్రి, ఎంపిటిసి సోమగాంధీ, సర్పంచ్ కిముడు సత్యనా రాయణ, తదితరులు పాల్గొని వైసిపిప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్ మాట్లాడు తూ-గతంలో అధికారంచేపట్టిన టిడిపినేతలు ప్రజలకు ఏమీ ఒరగబెట్టలేక పోయారని, కాని ఇప్పుడు సంక్షేమపథకాలను నూటికినూరుశాతం అమలుచేస్తున్న వైసిపిప్రభుత్వంపై బురద జల్లుతున్నారన్నారు. ఏదిఏమైనా 2024ఎన్నికల్లోనూ రాష్ట్రానికి మరలా సిఎంగా జగన్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయనన్నారు. అనంతరం సంక్షేమపథకాల బోర్డుప్రారంభించి, జెండావిష్కరణ చేసారు.

## కళ్ళజోళ్ళు పంపిణీ



రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాములో వైయస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో మందికి సోమవారం సర్పంచ్ చీడి శివ కళ్ళజోళ్ళను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, మంతెన ముసల య్య, కనిగిరి రాజబాబు, కలవలపల్లి రాంబాబు, వీరంరెడ్డి కాశీ, మల్లిరెడ్డి అర్జున్,.నక్కా రాజు పాల్గొన్నారు.

## విశాఖలో స్కూజో ఐస్ ఓ మ్యాజిక్ రెండు కొత్త ఫ్రాంచైజ్ అవుట్‌లెట్‌ల ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



భారతదేశపు మొట్టమొదట లైవ్ పాప్సికల్ కాన్సెఫ్ట్ డెజర్ట్ కేఫ్ అయిన స్కూజో ఐస్ ఓ మ్యాజిక్ విశాఖ లో బీచ్ రోడ్డు ద్వారకా నగర్ రెండు చోట్ల కొత్త ఫ్రాంచైజ్ అవుట్‌లెట్‌ల ప్రారంభిం చింది. బీచ్ రోడ్డు ఫ్రాం చైజీ ప్రారంభోత్యసవంలో ఎంపీ ఎంవివి సత్య నారాయణ చమట్టీ ఇన్ ఫ్రా ఎండి జయలక్ష్మీ ఏజెన్సీస్ చైర్మన్ ఎం హనుమంతరావు, ఎంకేఎస్ అసోసి యేట్స్‌లో న్యాయ వాది ఎం సత్యవెంకటేష్ హాజరయ్యారు ఈసందర్భంగా స్కూజో ఐస్ ఓ మ్యాజిక్ వ్యవస్థాపకుడు డైరెక్టర గగన్ ఆనంద్ మాట్లాడుతూ విశాఖలో ప్రత్యేకంగాబీచ్ రోడ్డు ద్వారకానగర్‌లోని శక్తివంతమైన ప్రదేశాలలో మా కొత్త శాఖ లతో ఈ నగరంలో ప్రజలకు స్వీట్లు డెజర్ట్‌ల పట్ల ఉన్న ప్రగాఘమైన ప్రేమ మా దృష్టికి సరిగ్గా సరిపోయేలా చేస్తుందన్నారు.

## తుఫాను కారణంగా లెజెండ్స్ మ్యాచ్‌రద్దు

### - క్వాలిపై అయిన జట్లు తదుపరి మ్యాచ్‌లు ఆడేందుకు సూరత్ పయనం - మ్యాచ్ నిర్వాహకుల వెల్లడి

విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త



లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా పీఎం పాలెం లో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ ఏసిఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో సోమవారం రాత్రి 7 గంటలకు మణిపాల్ టైగర్స్,అర్బన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు మధ్య జరగాల్సిన మ్యాచ్ మిచౌంగ్ తుఫాన్ కారణంగా రద్దు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. టోర్నమెంట్‌లో భాగంగా తదుపరి మ్యాచ్‌లు ఆడేందుకు క్వాలిపై అయిన గుజరాత్ జైంట్స్ మణిపాల్ టైగర్స్, అర్బన్ రైజర్స్ హైదరాబాద్ , ఇండియా క్యాపిటల్ జట్లు సూరత్ కు బయలుదేరి వెళ్లాయి అని తెలిపారు. ఈ నెల 2 వ తేదీన ఇండియా క్యాపిటల్ - మణిపాల్ టైగర్స్ , 3న గుజరాత్ జైంట్స్- సదరన్ సూపర్ స్టార్స్ జట్లు తలపడిన విషయం తెలిసిందే..

మహా విశాఖ నగర పాలక సంస్థ
రహదారి అభివృద్ధి ప్రణాళిక పై పౌరుల అభ్యంతరాలు / సూచనలు
RC No.10/2009/ACP-VI, Dt. 04-12-2023
మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం వారు తోలిపావంచ నుండి ఆడివివరం జంక్షన్ వరకు సర్వే నెంబర్లు 41/పి, 42/పి, 48/పి, 49/పి, 56/పి, 58/పి, 64/పి, 65/పి, 66/పి, 68/పి, 69/పి, 70/పి, 71/పి, 72/పి, 73/పి, 74/పి, 78/పి, 79/పి, 81/పి, 82/పి, 83/పి, 198/పి, 199/పి, 200/పి, 201/పి, 202/పి, 204/పి, 206/పి, 207/పి, 208/పి, 210/పి, 211/పి, 213/పి, 215/పి, 220/పి మరియు 275/పి తయారు చేయడమైనది. ఆమోదింపబడిన మాస్టర్ ప్లాన్-2041 నందు సదరు రోడ్డు 60 మీ. జి.వో. ఎం.ఎస్. నెం.136, తేది. 08.11.2021. ఈ కార్యాలయము తరపున ప్రస్తుతము ఫేజ్ - I క్రింద 30 మీ. (100 అడుగులు), పొడవు 2.20 కి.మీ రహదారి అభివృద్ధి ప్రణాళిక (RDP) No. 18/2023/ACP-VIII/GVMC ఆమోదించడమైనది మరియు ఆర్.టి.యస్. రోడ్డు వెడల్పు చేయుటలో కోల్పోయిన నిర్వాసితులకు టి.డి.ఆర్. ఇచ్చుటకుగాను పబ్లిక్ నోటీసు ఆర్. సి. నెం. 10/2009/ఏసిపి- 6, తేది. 14.11.2023 న తెలుగు (విశాలాంధ్ర దినపత్రిక) మరియు ఇంగ్లీష్ (టైమ్స్ ఆఫ్ ఇండియా దినపత్రిక) న్యూస్ పేపర్ల నందు అభ్యంతరములు / సలహాలు స్వీకరించుట కొరకు ప్రచురించుట జరిగినది.
సదరు విషయముపై ప్రజల వద్దనుండి 142 అభ్యంతరములు / సలహాలు స్వీకరించడము జరిగినది. ప్రభుత్వము వారు నూతనముగా జారీచేసిన Govt Memo.No.2250050/M2/2023, dt.30.10.2023 ప్రకారము పరిశీలనా కమిటీ వారిచే పరిశీలించబడి తుది జాబితాను 7 రోజుల వరకు ప్రజల సమాచారం కొరకు GVMC ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయం, వేపగుంట మరియు GVMC వెబ్‌సైట్ నందు పొందుపరచడమైనదని తెలియజేయడమైనది.
Sd/- కమీషనర్, జి.వి.యం.సి.

## సచివాలయ నూతన భవనం ప్రారంభం


8లో

విద్యుత్ ప్రమాదాలపట్ల

## ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి


8లో

ఎప్పటికప్పుడు టెలికాన్ఫరెన్స్ ద్వారా సూచనలు -కంట్రోలు రూములు ఏర్పాటు చేశాం -ఈపిడిసిఎల్ సిఎండి పృధ్వీతేజ్ ఇమ్మడి

## తెలుగు ప్రజలకు అత్యంత ఆనందదాయకం కానున్న 2024


8లో

ఏపీలో రూ.667 కోట్లతో డామ్‌ల పునరుద్ధరణ -కోటి 30 లక్షల మందిని విమానం ఎక్కించిన ఉడాన్ -రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి జవాబు

# మిచాంగ్ తీవ్రరూపం


విశాఖలో ఉధృతమైన హోరుగాలులు -తీరంలో ఎగిసిపడుతున్న అలలు -తీరం వెంబడి గంటకు 80 నుంచి 100 కి.మీల వేగంతో గాలులు -తుపాను తీరం దాటాక ఉత్తరాంధ్ర వైపు పయనం


8లో

## యుద్ధ వీరులకు నివాళులర్పించిన ఈఎన్‌సి


8లో





ఎట్ సీ వార్ మెమోరియల్ వద్ద నేవీ డే వేడుకలు

## ఆంధ్రప్రదేశ్‌కు జగన్ చేసిందేమిటీ?


8లో

రైల్వేజోన్ కార్యకలాపాలను

## తక్షణమే అమలు చేయాలి

### కేంద్రాన్ని కోరిన బీజేపీ ఎంపీ జీవీఎల్



విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖపట్నం రైల్వేజోన్ సంబంధిత కార్యకలాపాలను వెంటనే అమలు చేయాని కేంద్రాన్ని బీజేపీ ఎంపీ జీవిఎల్ నర్శింహారరావు సోమవారం పార్లమెంట్‌లో కోరారు. రెండు నెలల్లో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే జోన్ ఏర్పాటుపై అనేక సంవత్సరాలుగా ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల ప్రధాన డిమాండ్ అని అన్నారు. విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టు రైల్వే జోన్ ఏర్పాటు ప్రతిపాదనకు 2019, ఫిబ్రవరి 28న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. కొత్త రైల్వే మిగతా 8లో

## రైలు ట్రాక్‌ల సబ్‌వే నిర్మాణాలు



విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త

రైలుట్రాక్ రోడ్డు క్రాస్‌ంగ్ వద్ద సబ్ వే నిర్మాణాలు చేపట్టారు. రైలు పట్టాలపై ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు క్రాసింగ్ వద్ద రోడ్డు పై నడిచే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా ఇటువంటి చర్యలు చేపట్టారు.

## తుఫాన్ కారణంగా విమాన సర్వీసులు రద్దు

విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త



తుఫాన్ ప్రభావం కారణంగా పలు విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఇండిగో సంస్థ ప్రకటించింది. విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్ళాల్సిన రెండు విమాన సర్వీసులను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. విశాఖ నుంచి హైదరాబాద్ బయలుదేరాల్సిన రెండు సర్వీసులు, ఒక విజయవాడ సర్వీసును రద్దు చేసినట్లు తెలియజేసారు. తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడుతోనూ కనిపిస్తోందని దాంతో కోయంబత్తూరు-చెన్నై మధ్యలో రెండు విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఇండిగో వెల్లడించింది. చాలా విమానాలను చెన్నై ఎయిర్ పోర్టు నుంచి బెంగళూరులోని కెంపెగౌడ విమానాశ్రయానికి మళ్లించారు. ఇప్పటి వరకు దాదాపు 11 విమానాలను దారి మళ్లించినట్లు సమాచారం ఇచ్చారు.

## సెయింట్ జోసెఫ్స్‌లో ఉత్కర్ష్ సేనోటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ క్యాంపెయిన్



8లో

## మిచాంగ్ తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోనాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు


8లో

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం

## హుండీ లెక్కింపు


8లో

పుణ్య స్నానాలకు వెళ్ళి శారదానదిలో

## ఇద్దరు మహిళలు మృతి

### జోగారావుపేటలో విషాదం



కశింకోట డిసెంబరు 4 ప్రభాతవార్త

కార్తీక మాసం పురస్కరించుకొని పుణ్యస్నానాలకు శారదా నదిలోకి దిగిన ఇద్దరు మహిళలు నీటి ప్రవాహంలో చిక్కుకొని మృతి చెందిన ఘటన అనకాపల్లి జిల్లా కశింకోట మండలం జోగారావుపేటలో చోటు చేసుకుంది. కశింకోట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కార్తీక సోమవారం మూడవ వారం కావడంతో జోగారావుపేటకు చెందిన 5గురు మిగతా 8లో

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఆదారి ఆనంద్‌కుమార్


8లో

## తెలుగు ప్రజలకు అత్యంత ఆనందదాయకం కానున్న 2024

విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి

సీఎం జగన్ నాయకత్వంలో 2024 ఎన్నకటికీ మరవలేని ఆనందదాయక సంవత్సరంగా నిలిచి పోతుందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సోషల్ మీడియా ద్వారా పలు అంశాలను ప్రస్తావించారు. అంతే కాదు, వచ్చే ఏప్రిల్-మే మధ్యకాలంలో లోక్‌సభ 18వ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్ శాసనసభ 16వ ఎన్నికల్లో ఏపీ పాలకపక్షం మరోసారి చరిత్రాత్మక విజయం సాధించి తెలుగువారికి మరింత ఉజ్వలల భవిష్యత్తు అందించడానికి రంగం సిద్ధమైందన్నారు.55 మాసాలుగా ఏపీ ప్రజలకు మునెన్నన్నడూ కనీవినీ ఎరగని సంక్షేమ పాలన అందించడం, బడుగు, బలహీన వర్గాలను రాజకీయంగా చైతన్యపరచడం వైఎస్సాఆర్ కాంగ్రెస్ సాధించిన గొప్ప విజయాలు న్నారు. వచ్చే ఏడాది మార్చి 12న ఈ యువ రాజకీయపక్షానికి 13 సంవత్సరాలు నిండితాయని, ఆ తర్వాత రెండు నెలల్లో జరిగే శాసన సభ, పార్లమెంట్ ఎన్నిల్లో వైఎస్సార్సీపీ అద్వితీయ విజయం సాధించి రెండోసారీ మే నెలలో అధికారం చేపట్టడం పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, నాయకులకే గాక తెలుగు ప్రజలందరికీ గొప్ప పండుగకాబోతోందన్నారు. తెలుగునాట సుపరిపాలనకు 2024 మే 30న శ్రీకారం చుట్టిన వైఎస్సార్ కాంగ్రెస్, ఏపీ పాలకపక్షానికి, తెలుగు ప్రజలకు కీలకమైన సంవత్సర మన్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఉభయ సభల్లో మొత్తం 31 సభ్యులతో జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ రాజకీయపక్షం, వచ్చే ఏడాది తిరుగులేని రాజకీయ విజయాలు సాధించి తెలుగు ప్రజల సర్వతోముఖాభివృద్ధికి పునంరితమవుతుందన్నారు. విమాన ప్రయాణం గురించి కలలో కూడా ఆలోచించని సామాన్య ప్రజలు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉడాన్ యోజన్ వల్ల విమాన ప్రయాణం చేయగలుగుతున్నారని, ఉడాన్ యెజాన్ కింద ఇప్పటివరకు కోటి 30లక్షల మంది విమాన ప్రయాణం చేశారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా వెల్లడించారు. ఉడాన్‌యోజన కింద దేశ వ్యాప్తంగా ప్రభుత్వం కేటాయించిన రూట్లలో మూడేళ్ల కన్సెషన్ గడువు దాటిన తర్వాత కేవలం ఏడు శాతం రూట్లు అంటే 54 రూట్లలో మాత్రమే కార్యకలాపాలు సాగుతున్నట్లుగా కాగ్ నివేదిక వెల్లడిస్తోందన్నారు. మిగిలిన రూట్లు కన్సెషన్ గడువు వరకు కూడా ఎందుకు మనుగడ సాగించలేకప యాయి అంటూ సోమవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి జవాబుఇచ్చారు. భారత దేశ చరిత్రలో పౌర విమానయాన మ్యాప్‌లో కనిపించని 76 ఎయిర్‌పోర్టులు ఉడాన్ యోజన్ కారణంగా ఈరోజు మళ్లీ ఆ మ్యాప్‌లో ప్రత్యక్షమయ్యా న్నారు. ఉడాన్ స్కీం కింద ఇప్పటివరకు కోటి 30 లక్షల మంది సామాన్య ప్రజలకు విమాన ప్రయాణం చేసే యోగ్యం కలిగిందన్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వయబిలిటీ గ్యాప్ ఫండగింగ్ కారణంగా ఇప్పటి వరకు 2కోట్ల 75లక్షల విమాన ప్రయాణాలు జరిగాయన్నారు. విమానయాన ప్రయాణానికి దూరంగా ఉన్న ఈశాన్య రాష్ట్రాలు దేశంలో ప్రధాన నగరాలతో అనుసంధా నం అయ్యానన్నారు. ఈశాన్య రాష్ట్రాలలో కొత్తగా 9 ఎయిర్ పోర్టుల నిర్మాణం జరిగిందని కేంద్ర మంత్రి వివరించారని విజయసాయి రెడ్డి తెలిపారు. ఉడాన్ యోజన్ పథకం కింద ఆయా రూట్లల్లో విమానాలు నడిపూ సంస్థలకు మూడేళ్లపాటు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ను చెల్లించాలని ప్రతిపాదించడం జరిగింది. మూడేళ్లు తర్వాత గిట్టుబాటు కాని రూట్ల స్థానంలో కొత్త రూట్లును ఉడాన్ సీ్కం కింద గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి వివరించారు. ఇందులో 74 రూట్లలో మూడేళ్ల కాలవ్యవధి తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగుతున్నాయని మంత్రి చెప్పారు. ప్రజలు విమాన ప్రయాణానికి అలవాటు పడుతున్న కొద్దీ ఈ రూట్ల సంఖ్య కూడా పెరుగుతుంటుందన్నారు. 2030 నాటికి విమాన ప్రయాణికుల సంఖ్య 42 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారని విజయసాయి రెడ్డి తెలియజేశారు. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఆనకట్టల పునరుద్ధరణ, అభివృద్ధి ప్రాజెక్టు కింద ఆంధ్రప్రదేశ్‌లో 667 కోట్లతో 31 డామ్‌ల పునరుద్ధరణకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర జలశక్తిశాఖ సహాయమంత్రి బిశ్వేశ్వర్‌తుడు వెల్లడించారని ఎంపీ విజయసాయి చెప్పారు. డ్రిప్ ఫేజ్ 2 కింద శ్రీశైలం, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్, రావాడ రిజర్వా యర్, ఎర్రకాలువ, ఏలేరు రిజర్వాయర్, పంపా రిజర్వాయర్, గుండ్లకమ్మ రిజర్వాయర్, రాళ్లపాడు ప్రాజెక్టు, సోమశిల రిజర్వాయర్, తమ్మిలేరు ప్రాజెక్టులు, అలాగే డ్రిప్ ఫేజ్-3 కింద గొట్టా బ్యారేజ్, తాటిపూడి రిజర్వాయర్, కోనాం రిజర్వాయర్, ఆంధ్ర రిజర్వాయర్, పెద్దేరు రిజర్వాయర్, కొవ్వాడ కాలువ ప్రాజెక్టు, జీఎంటీ జల్లేరు, ఆవుకు రిజర్వాయర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, బైరవానితి ప్ప ప్రాజెక్టు, వెలుగోడు బ్యాలెన్సింగ్, గాజులదిన్నె సంజీవయ్య సాగర్ ప్రాజెక్టు, ఆలగనూరు బ్యాలె న్సింగ్ రిజర్వాయర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి సుంకేసుల ప్రాజెక్టు, బ్రాహ్మణ సాగర్, వెల్లిగల్లు ప్రాజెక్టు, మైలవరం రిజర్వాయర్, చెన్నరాయస్వామి గుడి ప్రాజెక్టు, మిడ్ పెన్నార్ స్టేజ్, పెన్నా అహో బిలం ప్రాజెక్టుల పునరుద్ధరణ అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపిందని వివరించారు. కేంద్రం ఆమోదిం చిన మొత్తం 31 ప్రాజెక్టుల్లో సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్, శైలం ప్రాజెక్టు,రైవాడ రిజర్వాయర్లకు సంబం ధించి ప్రభుత్వం పునరుద్ధరణ ప్రణాళికలను రూపొందించి ఇప్పటికే ప్రపంచ బ్యాంకు ఆమోదం కోసం సెంట్రల్ వాటర్ కమిషన్‌కు సమర్పించినట్లు మంత్రి తెలిపారు. డ్రిప్ ప్రోగ్రాం కింద పునరుద్ధరణ కోసం డామ్‌లను ఎంపిక చేసే బాధ్యత ఆయా రాష్ట్రాలు, ప్రాజెక్టును అమలు చేసే ఏజెన్సీలదేనని మంత్రి తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికను పునర్నిర్మాణ పనులు చేపట్టి లీకేజీలను అరికట్టి తదుపరి నష్టాన్ని నివారించిందన్నారు.రాయల చెరువు డామ్‌కు సంబంధించి శాశ్వత పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ 25.20 కోట్ల బడ్జెట్‌తో ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఏపీ ప్రభుత్వం తెలిపిందన్నారు.

## రాజ్యసభ వైస్‌చైర్మన్ ప్యానెల్‌లో విజయసాయిరెడ్డి కొనసాగింపు

### విజయసాయిరెడ్డి సహా 8 మందితో వైస్‌చైర్మన్ ప్యానెల్ -సగం మంది మహిళలే

జగదాంబ, డిసెంబర్ 4,ప్రభాతవార్త

రాజ్యసభ వైఎస్ చైర్మన్ ప్యానెల్‌ను పునర్వ్యవస్థీకరించినట్టు సోమవారం రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్‌కడ్ రాజ్యసభలో ప్రకటించారు. దీనిలో భాగంగా రాజ్యసభ చైర్మన్‌గా జగదీప్‌ధన్‌కడ్, డిప్యూటి చైర్మన్ హరివంశ్‌నారాయణ్, వైస్‌చైర్మన్ ప్యానెల్ సభ్యులుగా విజయసాయిరెడ్డి, డాక్టర్ సుస్మిత్‌పాత్ర, సుఖేందు శేఖర్‌రాయ్, కార్తికేయశర్మ, ఫులోదేవి నేతమ్, ఫాంగ్నోన్ కొన్యాక్, దర్శన సింగ్, 8.సోనాల్ మాన్సింగ్‌లు ప్యానెల్‌లో ఉన్నారు.

## మిచాంగ్ తీవ్రరూపం..

విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి

మిచాంగ్ తుపాను ప్రభావం విశాఖను అలుముకుంది. ఈ తుపాను వాయుగుండం ప్రభావంతో గాలులు ఆదివారం రాత్రి నుంచి ప్రారంభమయ్యాయి. ఆదివారం తుపాను బలపడటంతో గాలుల తీవ్రత అధికమైంది. గాలుల తీవ్రత ఆదివారం రాత్రి నుంచి హోరుగా వీస్తూనే ఉన్నాయి. సోమవారం నాటికి తీవ్ర తుపానుగా మారడంతో ఈదురుగాలులు తీవ్రత మరింత పెరిగింది. ప్రస్తుతం గంటకు 45-55 కి.మీ.ల వేగంతో జిల్లా వ్యాప్తంగా ఈదురుగాలులు వీస్తున్నాయి. సోమవారం ఉదయం నుంచి గాలులు తీవ్రతతో చలి వాతావరణం నెలకొంది. పగటి పూట మేఘాలు ఆవరించాయి. తీరం వెంబడి బలమైన గాలులు వీయడంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మంగళవారం వీటి వేగం 80 నుంచి 100 కి.మీలకు చేరుకుంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.మరోవైపు మిచాంగ్ తుఫాన్ మంగళవారం తీరాన్ని దాటనున్నది. అనంతరం అది ఉత్తరాంధ్ర వైపు కదులుతుంది. ఆరవ తేదీవరకు తీవ్రవాయుగుండం, వాయుగుండం, అల్పపీడనంగా క్రమంగా బలహీనపడుతూ ఉత్తరాంధ్ర వరకు పయనించనున్నదని వాతావరణ శాఖ పేర్కొంది. దీని ప్రభావం కూడా విశాఖపై ఎక్కువగా ఉం టుంది. తుఫాన్ ప్రభావంతో సోమవారం నుంచి ఉమ్మడి జిల్లాలో వర్షాలు ప్రారంభమయ్యాయి. ఐఎండీ నివేదిక ప్రకారం సోమ, మంగళ, బుధవారాల్లో విశాఖతోపాటు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తుతం శీతాకాలం కావడంతో ఈదురుగాలులకు చలిగాలులు కూడా తోడై శీతల వాతా వరణాన్ని ఉధృతం చేస్తోంది. మరో వైపు సముద్రంలో వేటకెళ్లిన బోట్లు తీరానికి చేరుకుంటున్నాయి. బలమైన ఈదురుగాలులతోపాటు అలలు ఎగిసి పడుతుండడంతో వేటకు వెళ్లవద్దని ఇప్పటికే ఐఎండీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే వేట సాగిస్తున్న బోట్లన్నీ సోమవారానికి తీరానికి చేరుకున్నాయి.

## యుద్ధ వీరులకు నివాళులర్పించిన ఈఎన్‌సి

విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త

నేవీ దినోత్సవం సందర్భంగా సోమవారం యుద్ధ వీరులకు ఈఎన్‌సీ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో గల అమరవీరుల స్మారకంవద్ద నివాళులర్పించారు. విక్టరీ ఎట్ సీ వార్ మెమోరియల్ వద్ద వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లి కార్జున, పోలీసు కమిషనర్ సాయికాంత్ వర్మ, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ,మాజీ వైస్ ప్రెసిడెంట్ నేవీ ఫౌండేషన్ వైజాగ్ చాప్టర్ ఎవీఎంటి సుధాకర్ అనంతరం ప్రముఖులు మాట్లా డుతూ 1612లో సూరత్‌లో మొదటి నావికా స్థావరం స్థాపించబడినప్పుడు భారత నౌకాదళ యొక్క ప్రయా ణం తరువాత బ్రిటీష్ ఇండియా కంపెనీతో ముడిపడి ఉండెదని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ భార తదేశం యొక్క సముద్ర వారసత్వం తోపాటు సముద్రయాన వారసత్వం 10,11వ శతాబ్దాలలో చోళ సామ్రాజ్యం నాటివి అని మరాఠా నౌకాదళ శతాబ్దాలుగా పరిపక్వతకు ఇటీవల ఉదాహరణ అని అన్నారు ప్రారంభ రోజుల నుండి నేటి ఆధునిక సాంకేతికంగా అభివృద్ధి చెందిన శక్తి వరకు భారత నౌకాదళ అద్భుతమైన వారసత్వాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ట్రఫాల్గర్ యుద్ధం జ్ఞాపకార్థం నేవీ డే (అప్పటి రాయల్ ఇండియన్ నేవీ) యొక్క మొదటి పునరావృత్తం 21 అక్టోబర్ 1944 న జరుప బడిందని చెప్పారు. 1972 నేవీ సీనియర్ నేవల్ అధికారి కాన్ఫరెన్స్ సందర్భంగా నేవీ డే ప్రస్తుత అవతార్‌లో ఉండేదని నేవీ డే అప్పటి నుండి 1971 నాటి భారతదేశం - పాకిస్తాన్ యుద్ధంలో అరే బియా సముద్రం బంగాళాఖాతంలో జరిగిన అత్యంత విజయవంతమైన నౌకాదళ చర్య జ్ఞాపకార్థం జరుపుకుంటారని వివరించారు. దీని ప్రభావం నేవీ వీక్ ప్రతి ఏటా డిసెంబర్ 1 నుండి 7 వరకు నిర్వహించబడు తుందని అయితే డిసెంబర్ 4న నేవీడేగా గుర్తించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ఈఎన్‌సీలోని సిబ్బందితోపాటు సేవ సేవకు మాజీ ఉద్యోగులు అధికారులు, అనాధికారులు పాల్గొన్నారు.

## పుణ్య స్నానాలకు వెళ్ళి శారదానదిలో...

7వ పేజీ తరువాయి..

మహిళలు నదిస్నానానికి సోమవారం తెల్లవారుజామున శారదానదికి వెళ్ళారు.నదిలో స్నానాలు చేసి దీపా లు వెలిగించి నదిలో వదులుతున్న సమయంలో నలుగురు మహిళలు కాలుజారి నదిలో పడడంతో అక్కడ లోతు ఎక్కువగా ఉండడంతో ఒక మహిళ తేరుకొని ఒడ్డుకు చేరుకుంది.మిగతా ముగ్గురు మునిగిపోతుండగా ఒడ్డున ఉన్న ఆమె చీర అందించి ఒకరిని రక్షించగా ఒడ్డుకు లాగి కాపాడకలిగింది. ఈమె అప్పటికే స్పృహ కోల్పోయింది.వారిలో మారేడుపల్లి లక్ష్మి(40),అడ్డు మంగ(35) మృతి చెందారు.మృతులు వ్యవసాయ కుటుంబాలకు చెందినవారు.విషయం తెలుసుకున్న కశింకోట ఆడనపు ఎస్ఐ జె.నాగేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు జగన్ చేసిందేమిటీ?

విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

ఏ ముఖ్యమంత్రికైనా పరిపాలన కాలం 5ఏళ్ళే మరి 5ఏళ్లలో పరిపాలనలో ఒకముఖ్యమంత్రి గా ఏం చేయవచ్చో ఎలా చేయవచ్చో ఎంత చేయవచ్చో ఎలా చేయవచ్చో ఎంత చేయవచ్చో ప్రత్యక్షంగా చేసి చూపించారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గతంలో బడ్జెట్ అంటే నీకెంత నాకెంత అన్న స్థాయి నుంచి బడ్జెట్ అంటే గణాంకాలు కాదు ప్రజల జీవన ప్రమాణాలను మార్చే గ్రోత్ ఇంజన్ అని ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేసి నిరూపించారు. ఏటా మన రాష్ట్ర బడ్జెట్ 2లక్షల కోట్లు అంటే ఐదేళ్ల పరిపాలన కాలంలో ఈ సొమ్ము అంతా ఏమైంది ఎవరి పాలైంది? మారిందేంటి? మార్చిందేంటని ఆలోచిస్తే మారింది నాయకుడు మార్చింది ప్రజల బాగోగులి నిశితంగా పరిశీలిస్తే ఎవరికైనా అవగతమవుతుంది. 5ఏళ్ళలో ప్రజలకు ప్రత్యేక్ష లబ్ధి ద్వారా దాదాపు 3లక్షల కోట్లు మొత్తంగా దాదాపు 5లోల కోట్లు ప్రజల బాగు కోసం ఖర్చుచేసి వారి జీవన ప్రమాణాలు పెంచిన మాట వాస్తవం రాష్ట్రంలో ఐదున్నర కోట్ల మంది జనాభా ఉంటే దాదాపు 90శాతంమంది ప్రజలకు ఏదో ఒక రూపంలో సంక్షేమం అందిన మాట వాస్తవం ఏటా సంక్షేమ క్యాలెండర ముందుగానే ప్రకటించి అనుకున్న సమయానికి లంచాలు, వివక్షకు తావు లేకుండా అరుహలందరికీ సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలవుతున్న విషయం అందరికీ విదితమే విద్య, వైద్యం ఉచితంగా అందించిన మాట వాస్తవమో కాదో లబ్ధిపొందిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అక్కచెల్లెమ్మలతో అన్నదమ్ములను ఆవ్వాతాతలను అడిగితే తెలుస్తుంది డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్ తో సహా 3, 257వైద్య ప్రక్రియలకు ఉచితంగా చికిత్యలు అందించడంతో 46,12,892 మంది ప్రజలు రూ 9,194కోట్ల విలువైన వైద్యసేవలు పొందారు. ఆసుపత్రిలో అప్పటికే ఉన్న రోగులకే ఏం చేయని వారు వారైతే చికిత్స సమయంలోనే కాదు చికిత్స అనంతరం కూడా ఆరోగ్య అసరా ద్వారా రూ. 1,190కోట్లతో ఇప్పటివరకు 19,74,040 మంది రోగుల బాగోగులను పట్టించుకున్న నాయకుడు జగన్ ప్రతిసారి మేనిఫెస్టోలో మహిళా సంక్షేమం అని మహిళలకే పట్టం కడతామని చెప్పిన నాయకులు కోకొల్లలు కానీ మహిళలకు పట్టం కట్టిన ఏకైక నాయకుడు జగనే నాలుగున్నరేళ్లలో కేవలం మహిళా సంక్షేమం కోసం మాత్రమే చేసిన ఖర్చు రెండున్నర లక్షల కోట్లు కేబినెట్ లో మంత్రి పదువులు నామినేటెడ్ పనులు నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్టులలో 50శాతం రిజర్వేషన్ ఇచ్చిన నాయకుడు ఎవరున్నారో చరిత్రను తిరగేయండి మీకే తెలుస్తుంది. తాను చరిత్రలోకి ఎక్కాలని కాదు తాను చేసిన మంచి చరిత్రకెక్కాలని ఆలోచించే నాయకుడు జగన్. అక్కచెల్లిమ్మలకు ఉద్యోగ, రాజకీయ సాధికారత కల్పించే ఏకైక ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలిచి ఆదుకొంటుంది జగనన్న ప్రభుత్వం. అంతే కాదు అమ్మ కడుపులోని బిడ్డ నుంచి అప్యాయంగా ఆశీర్వదించే అవ్వల వరకు అక్కచెల్లమ్మలకు అన్ని దశల్లోనూ అండగా నిలిచి ఆదుకోంటుంది. జగనన్న ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలిచింది జగన్, అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే దాదాపు ఆరున్నర లక్షల ఉద్యోగాలనను కల్పించిన నాయకుడు జగన్ ఉద్యోగాల కల్పనతో వారి కుటుంబాల భవిష్యత్తు మార్చింది జగన్. భూ సంస్కరణలో కొత్త శకానికి తెరతీసి భూ వివాదాలకు చరమగీతం పాడి భూ లావాదేవీలు సులభతరం చేసి భూమున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూమి హక్కు పత్రం జారీ చేసి ఇకపై మీ భూములు మీ ఆస్తులు సురక్షితం అని భరోసానిచ్చిన నేత జగన్. వందేళ్లలో ఏ నాయకుడు కూడా ఇంత సాహసం ఎందుకు చేయలేకపోయారో జగనన్నే ఎందుకు చేశాడో ఆలోచించండి నాలుగున్నరేళ్ల పాలనలో కరువ మండలాల్లో వలసలకు స్వస్తి పలికారు నవరత్నాల అమలుతో ఇంటింటా ఆనందం ఊరూరా సంతోషం తెచ్చారు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అగ్రవర్ణాల పేదలకు కొండంత అండగా నిలిచారు కరోనా విపత్తు సమయంలో యావత్ దేశం ఏపీ వైపు చూసేలా చేసిన ఘనత జగన్ ది కరోనా సమయంలో ప్రజలకు తోడుగా నిలబడింది సంక్షేమ పథకాలని ఉచితాలను తప్పుబట్టిన వారికి తెలియదా? ఆయన సృష్టించిన వాలంటీర్ వ్యవస్థ కుల మత ప్రాంత, పార్టీ, వర్గాలకు అతీతంగా తమ పరిధిలోని ప్రజలకు అన్ని విధాలుగా చేయూతనందిస్తూ అక్కున చేర్చుకున్నారు.

### జగనన్న చేసిన అభివృద్ధి

రాష్ట్రంలోని ప్రతి ఊళ్లో మన కళ్ళముందే కనిపించే పాత బడిన 45,975 స్కూళ్లరూపురేఖలను రూ. 17,805కోట్లతో సమూలంగా మార్చారు. మన పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదువుకునేలా చేశాడు. వారు ఇంటర్నేషనల్ స్థాయికి ఎదగాలని కృషి చేస్తున్నారు రోజుకో మెనుతో మధ్యాహ్నం భోజనంతో పౌష్టికాహారం పెట్టి మన పిల్లల ఆరోగ్యానికి పెద్దపీట వేశారు. పిల్లలు ఉండాల్సింది బడి బయట కాదు బడిలో అని తల్లులను ప్రోత్సహించేలా ఏటా రూ. 15వేల చొప్పున తల్లుల ఖాతాల్లో అమ్మఒడి సాయం చేశారు. రూ. 16,852 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రులు రూపురేఖలు మార్చారు. జగన్ 10,132విలేజ్ హెల్త్ క్లినిక్ లు 542అర్బన్ హెల్త్ క్లినిక్ లు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా దాదాపు 2,10 కోట్ల మందికి ఇంటి ముంగిటకే వెళ్లి వైద్య సేవలు అందించారు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా దాదాపు 1.44 కోట్ల కుటుంబాలకు 6.41కోట్ల రాపిడ్ టెస్ట్‌లు, వైద్య చికిత్సలు అందించింది. జగనన్న ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖలో ఏ ఒక్క పోఐస్టూ ఖాళీగా ఉండకూడదనే లక్ష్యంతో 53,126మంది వైద్య సిబ్బందిని నియమించారు. 1704 వాహనాలు 104, 108 సేవల కోసం 2204 తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ వైద్య వాహనాలు ఇలా చెప్పుకుంతూ పోతే ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోషానిస్తూ వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు కంకణం కట్టుకున్న నాయకుడు జగన్ చేసిన అభివృద్ధి అందరికీ కనపడాలి కదా వార్షికాదాయ పరిమితిని రూ. 5లక్షలకు పెంచడం ద్వారా రాష్ట్ర జనాభాలోని 90శాతం ప్రజలు ఆరోగ్య శ్రీ క్రింద కార్పొరేటర్ వైద్యాన్ని ఉచితంగా అందుకున్నారు.జగన్ ప్రజల బాగోగులను మాత్రమే పట్టించుకుంటారు. సుపరిపాలన మాటల్లో కాదు చేతల్లో చూపించారు ధాంబికాలకు పోకుండా ప్రజల గుమ్మాల వద్దకే పాలనను తీసికెళ్లారు. దాని కోసం 15,004గ్రామ వార్డు సచివాలయాలను స్థాపించారు. పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట తప్పలేదు. ఇచ్చిన అంశాలను కూడా అమలు చేశాడు. అదీ జగన్ అంటే అధికారంలోకి వచ్చి రాగానే పెండింగ్ ఉన్న విజయవాడ కనకదుర్గ ఫైఓవర్ బెజవాడ బెంజి సర్కిల్ మొదటి ఫైఓవర్ పూర్తి చేశాడు. సీఎం జగనే మొదలుపెట్టి ఆయన ఏడాదిలో పూర్తి చేశారు. కృష్ణా నది రిటైనింగ్ వాల్ సీఎం జగనే స్టార్ట్ చేసి పూర్తి చేశాడు రెండో వైపు కూడా స్టార్ట్ వేశారు. వైజాగ్ ఎన్ఏడి ఫై ఓవర్‌కూడా సీఎం జగన్ వచ్చి పూర్తి చేశారు. తిరుపతిలోని శ్రీనివాస సేతు ఫైఓవర్ పూర్తి చేసి అందంగా తీర్చిదిద్దింది జగనే. అనంతరం టవర్ క్లాక్ బ్రిడ్జి సీఎం జగనే మొదలుపెట్టి పూర్తి చేశారు, భోగాపురం ఎయిర్‌పోర్టుకి అన్ని అనుమతులు సాధించి సీఎం జగనే మొదలు పెట్టి పనులు చేయిస్తున్నారు వెలిగొండ 18కి.మీ మొదటి టెన్నాల్ ఐసీఎం జగన్ పూర్తి చేశారు. రెండో టెన్నెల్ కూడా త్వరలోనే జగనే పూర్తి చేయబోతున్నారు. చేస్తారు. ఒక రూపు లేని పోలవరాన్ని కూడా సీఎం జగనే ఒక రూపుకు తెచ్చాడు. స్పిల్ వే, అప్పర్ లోయర్ కాఫర్ డ్యాములు సీఎం జగనే పూర్తి చేశారు. అప్రోచ్ స్పిల్ ఫైలట్ ఛానెళ్ళు కూఆ సీఎం జగనే పూర్తి చేశారు. నిర్వాషితులకు వేల ఇళ్లు జగనన్న ప్రభుత్వమే కట్టించింది. గడిచిన దాదాపు 100ఏళ్లఓ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు 11ఉంటే జగనన్న ప్రభుత్వం నాలుగేళ్ళలో రూ. 8,480 కోట్లతో కొత్తగా 17మెడికల్ కాలేజీలు కడుతున్నారు. ఇప్పటికే 5 పూర్తి అయ్యాయి. మిగతా కాలేజీల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే ఉన్న 11మెడికల్ కాలేజీల ఆధునీకీరణ 3,820కోట్లు మల్టీస్పెషాలిటీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల కసం రూ. 518కోట్లు ఖర్చు చేశారు. ఇవే గాక పలాస కిడ్నీ సెంటర్ అంగన్‌వాడీలో గ్రోత్ మోనిటరింగ్ పరికరాలు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పెన్షన్ లు వైఎస్సార్ కంటివెలుగు తదితర కార్యక్రమాలపై కోట్లాది రూపాయలు ఖర్చు చేసింది. జగనన్న ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 4పోర్టులు 10ఫిషింగ్ హార్బర్లు సీఎం జగనే మొదలుపెట్టాడు సీఎం జగన్ కాబట్టే ఇవనీన చేస్తున్నారు. అక్కచెల్లెమ్మల పేర్ల మీదే 3065 లక్షల ఇళ్లపట్టాలు ఇచ్చారు. లక్షల్లో ఇళ్లు కట్టిస్తున్నారు. 15,004సచివాలయాలు 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్స్ 10,778 రైతు భరోసా కే ంద్రాలు వందలాది డిజిటల్ లైబ్రరీలు సీఎం జగనే మొదలు పెట్టి పూర్తి చేశారు. అర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయలేదన్నారు. ఏకంగా 50వేల కు పైగా ఉద్యోగులకు లబ్ధిచేసి చూపించారు. ఇప్పుడు ఈ విధానమే పక్క రాష్ట్రాలు ఆవలంభించాయి. సీపీఎస్ రద్దు చేయలేదన్నారు. పీఆర్సీ ఇవ్వలేదన్నారు. అనుకున్నదానికన్నా ఎక్కువే ఇచ్చి చూపించారు ఇలా చెప్పుకుంటూ పోతే 5ఏళ్లలో ప్రజల కోసం వేలాది అభివృద్ధి పనులు లక్షలాది సంక్షేమ లబ్ధి కోట్లది ప్రజాధనం ప్రజలకే వెచ్చిందని ఘనత జగనన్నది. అందుకే ఏదైనా జగన్ చేయగలడు జగనే చేసాడు జగనే చేస్తాడు అన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉంది. అందుకు సామాజిక సాధికార బస్సు యాత్ర పేరిట తలపెట్టిన సభలకు కదంతొక్కి వస్తున్న జనాలే నిదర్శనం 54నెలల కాలంలో విద్యా రంగంపై రూ.69289కోట్లు, వైద్య రంగంపై రూ. 2,101425కోట్లు ఖర్చు చేసింది. జగనన్న ప్రభుత్వం అంతేగాక విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ నిర్వహించి లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత జగన్‌కే దుక్కతుంది ఐదేళ్లలోనే ఇంత చేస్తే మరో అవకాశమిస్తే ఎంత చేస్తాడో ప్రజలే ఆలోచించాలి చివరిగా చెప్పేదక్కటే చెప్పిదే చేస్తాం, చేసేదే చెప్తాం ఇది గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు.

## మిచాంగ్ తుఫాన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొనాలి

విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త

హుద్ హుద్ లాంటి పెద్ద తుఫానును ఎదుర్కొన అనుభవం అధికారులకు ఉందని మిచౌంగ్ తుఫాను ను సమర్ధవంతంగా ఎదుర్కొని ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి అన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి తుఫాన్ ప్రభావం ఉన్న జిల్లాల కలెక్టర్లతో సోమవారం మీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫానుపై ప్రభుత్వం అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా జిల్లా కలెక్టరు సత్వర చర్యటు చేపట్టాలన్నారు. పశువుల ప్రాణ నష్టం రాకుండదన్నారు. కోతకు వచ్చిన ఖరీఫ్ పంటను కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో గంటకు 110 కిలో మీటర్ల వేగంగా గాలులు వీస్తాయని వాతావరణశాఖ తెలిపిందన్నారు. తేమ,రంగు వంటి అంశాలను పట్టించుకోకుండా ప్రాతిపదికన దాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ సిబ్బంది సేవలు వినియోగించుకోవాలని చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఎస్పీ తుహిన్ సిన్హా ,డి.ఆర్.ఓపి అంబేద్కర్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్ నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్‌కుమార్‌రావు, పౌర సరఫరాల శాఖ డిఎం.బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేజోన్ కార్యకలాపాలను...

7వ పేజీ తరువాయి..

జోన్ ఏర్పాటు ఈ ప్రాంత రైల్వే కార్యకలాపాలకు సంబంధించి పూర్తి అనుకూలతలకు తెస్తుందని, అంతేకాక ఈ ప్రాంత ప్రజల దీర్ఘకాల ఆకాంక్షలను తీర్చడానికి కూడా ఉపయోగపడుతుందని అప్పటి ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అందువల్ల 106 కోట్ల రూపాయలతో సౌత్ కోస్టు రైల్వే జోన్ ప్రధాన కార్యాలయాన్ని నిర్మించడానికి రైల్వే బోర్డు గత నెలలో సమగ్ర అంచనాలను మంజూరు చేసిందని ఆయన వెల్లడించారు. ఆయా డిజైన్లు ఖరారైన తర్వాత కొత్తగా రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణ పనులను ఈస్టు కోస్టు జోన్ అధికార్లకు అప్పగిస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపీ జీవీఎల్ సభకు గుర్తు చేశారు. అయితే జోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ముడసర్లలోవ 52 ఎకరాల భూమిని అప్పగించడంలో విపరీతంగా జాప్యం చేస్తోందని ఆయన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యను పరిష్కరించి, రెండు నెలల్లో రైల్వే జోన్ ప్రధాన కారా ్యలయ నిర్మాణాన్ని ప్రారంభించాలని రాజ్యసభలో ఆయన కోరారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

62వ వార్డు పరిధి త్రినాధపురంలో స్పిరట్ ఆఫ్ యూనిటీ పాస్టర్స్ ఇవాంజి లిస్ట్ ఫెలోషిప్ చైర్మన్ పాస్టర్ చింతా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఫ్యామిలి క్రిస్మస్ వేడుకల్లో వైయస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కులం మంతం తేడా లేకుండా పరిపాలన సాగిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ అందరూ బాగుం డాలని ఎప్పుడు ఒకరి మంచిని కోరుతూ ప్రార్ధనలు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి మరల ముఖ్యమంత్రిగా వస్తేనే మన భవిష్యత్తు బాగుటుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆయన క్రైస్తవ సభ్యులకు బట్టలు (వస్త్రాలు) పంపిణీ చేశారు. 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, 40వ వార్డు కార్పొరేటర్ గుండెపో నాగేశ్వరరావు, స్పిరిట్ ఆఫ్ యూ నివర్సిటీ పోస్టర్స్ ఇవాలంజిలిస్ట్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్ బి సింగ్, రెవరెండ్‌లు భూషణరావు, ఇస్రాయిల్ రాజు విశాఖ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అద్దేపల్లి రవిబాబు, పశ్చిమ నియోజకవర్గం యూత్ లీడర్ సూరాడ అనుదీప్ ఫెలోషిప్ సభ్యులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్స్‌లో ఉత్కర్ష్ సేనోటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ క్యాంపెయిన్

విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విశాఖలోని జ్ఞానపురంలోని సెయింట్ జోసెఫ్స్ కాలేజీ ఫర్ ఉమెన్ లో సోమవారం ఉత్కర్ష్ సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ క్యాంపెయిన్‌లో పర్యావరణాన్ని పరిరక్షిస్తానని పర్యావరణ అనుకూలమైన జీవితాలను గడుపుతామని విద్యార్థుల సముద్రం ప్రతిజ్ఞ చేసింది. రిసోర్స్ పర్సన్ ఎం శ్రీనాద్, జి ప్రాసెస్ అసోసియేట్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఇండియా యూత్ ఫర్ సొసైటీ మనం చెప్పాలి. ప్లాస్టిక్ కాలుష్యం, సరైన వ్యర్థాల నిర్వహణ ఆవశ్యకత గురించి వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర సీనియర్ షైజీ పిడి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఫైడా గ్రూప్ ఆఫ్ కాలేజీస్ చైర్మన్ ఫైడా కృష్ణప్రసాద్ ప్రెసిడెంట్ ఏపి ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ ఇండస్ట్రీ ఫెడరేషన్, సభ్యుడు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ కమిటెడ్ ఆన్ స్టాండర్డైజేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన తెలివైన మాటలతో విద్యార్థులను ఉత్తేజ పరిచారు. మా ప్రియమైన స్పాన్సర్ టిజివి గ్రూప్ వారి మద్దతు కోసం మేము కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం...

విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 24రోజులకు అనగా నవంబర్ 8నుంచి డిసెంబర్ 4 వరకు హుండీలో వచ్చిన నగదు బంగారం, వెండి తదితర కానుకలు సోమవారం లెక్కించారు. హుండీలో వచ్చిన కానుకల వివరాలు నగదు హుండీ రూ.17,62,400 బంగారం 45గ్రాముల 900మిల్లి గ్రాములు, వెండి 349గ్రాములు, ఫారెన్స్ కరెన్సి యునిటైడ్ స్టేట్ ఆఫ్ అమెరికా 47డాలర్స్, కత్తర్ సెంట్రల్ బ్యాంక్ రియెల్ ఈ కార్యక్రమానికి ఉపకమిషనర్ కార్యనిర్వహణాధికారి కె శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కె సింహాచలం, ధర్మకర్తలు ఎం ధనలత, బి అనురాధ, కెవి మారుతి ప్రసాద్, ఎస్ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం, సహాయ కార్యనిర్వహణాధికారి కె తిరుమలేశ్వరరావు, బి వసంతకుమార్, తనికీదార్ దేవదాయధర్మదాయ శాఖ, విశాఖ శ్రీ హరిసేవ సంఘం సభ్యులు డి ప్రశాంత్, మేనేజర్ యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా జి భాస్కరరావు గోల్డ్ స్మిత్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంత రం మార్గశిరమాసోత్సవముల 2023సందర్భంగా పోస్టర ఆవిష్కరించారు. శ్రీ అమ్మవారి దేవస్థానం నందు ఈనెల 13నుంచి జనవరి 11వరకు జరుగు మార్గశిరమాసత్సవములు పోస్టరును దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేస్‌కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గశిరమాసోత్సవములు అత్యంత వైభవంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా ఏర్పట్లు చేసిఉత్సవములను జయప్రదంగా నిర్వహించాలని సూచించారు.

## విద్యుత్ ప్రమాదాలపట్ల...

జగదాంబ, డిసెంబర్ 4,ప్రబాతవార్త

మిచాంగ్ తుఫాను ప్రభావతంతో వర్షాలు, గాలుల కారణంగా కలిగే విద్యుత్ ప్రమాదాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని వినియోగదారులకు ఎపిఇపిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ డైరెక్టర్ ఫ్రుద్వీతేజ్ ఇమ్మడి విజ్ఞప్తిచేసారు. ప్రమాదాలు అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్‌ఫ్రీ నెంబర్ 1912కి తెలియచేయాలని సూచించారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయం నుంచి ఎప్పటిక ప్పుడు టెలీకాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తు విద్యుత్ పునరుద్దరణ చర్యలు చేపట్టేందుకు సంస్థ డైరెక్టర్లకు, ఐదు సర్కిళ్ల అధికారులకు అవసరమైన సూచనలుచేస్తున్నారు. తుఫాను సహాయక కేంద్రాలకు హిస్పిటల్లకు తప్పనిసరిగా విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం, విజయనగరం, విశాక పట్నం, రాజమండ్రి, ఏలూరు సర్కిళ్ల ఎస్ఇలకు ఆదేశించారు. తుఫానుప్రబావానికి తగిపడే విద్యుత్ వైర్లను, విద్యుత్ స్తంభాలను, ట్రాన్సాఫర్మర్లను సరిచేయడానికి అవసరమైన యంత్రాగాన్ని పరికరాలను, సిబ్బందిని అప్రమత్తంగా అందుబాటులో ఉంచాలని సూపరింటెండెంట్ ఇంజనీర్లకు సియండి ఆదేశాలి చ్చారు. డైరెక్టర్ ఆపరేషన్స్ బి.రమేష్‌ప్రసాద్ రాజమండ్రి సర్కిల, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఎవివి సూర్యప్రతాప్ ఏలూరు సర్కిల్‌లో పునరుద్దరణ చర్యల ఏర్పాట్లను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.

### కంట్రల్ రూమ్‌లు ఏర్పాటు

వినియోగదారుల నుంచి వచ్చే విద్యుత్ అంతరాయాల ఫిర్యాదులను, సమస్యలను నమోదుచేసు కునేందుకు ఐదు జిల్లాల్లో కంట్రోలురూమ్‌లు ఏర్పాటు చేసామని సియండి ఫృద్వీరాజ్ తెలిపారు. తెగిపడిన విద్యుత్‌లైన్లు, పడిపోయిన విద్యుత్‌స్తంభాలపైన లైన్‌లపైనపడిపోయిన చెట్లు,చెట్ల కొమ్మలపైన ట్రాన్స్‌ఫార్మర్లపట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, వాటి సమాచారాన్ని టోల్‌ప్రీనెం.1912, వాట్సాప్ చాట్ నెంబర్ 8500001912 కంట్రోలు రూమ్‌ఫోన్‌నెంబర్‌లకు ఫోన్‌చేసి తెలియచేయాలని సియండి విజ్ఞప్తిచేసారు.టోల్‌ఫ్రీనెంబర్లు విజయనగరం 94906 10102, విశాఖపట్నం 738229 9975, రాజమండ్రి 7382299960, ఏలూరు 94409 02926లో ఫిర్యాదు చేయాలని కోరారు.

## 2024లో దక్షిణాది వ్యక్తి ప్రధాన మంత్రి కావాలి

### జగన్ బండారం ఢిల్లీలో బయటపడతా : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త

దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తి దేశ ప్రధానమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అభిప్రాయపడ్డారు. సోమవారం భీమిలీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో రాజీవ్‌గాంధీ మరణానతరం పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా పనిచేసినప్పటికీ ఆయనకి ఎలాంటి గౌరవం లభించిందో అందరికీ తెలిసిందేనని ఎద్దేవా చేశారు. జగన్ బండారం ఢిల్లీలో బయటపడతానని ఆయన స్పష్టం చేసారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ జరగ బోయే ఎన్నికలలో ఓటమి తప్పదని గ్రహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అక్రమంగా ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. దీనికి సంబంధించి తగిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని ఆ ఆధారాలు ఉన్నాయని ఢిల్లీలో బయట పెడతానని ఆయన తెలిపారు. గరుడ యప్ ద్వారా రాష్ట్రంలో అనేక మంది పేర్లు ఓటర్లు జాబితా నుంచి గల్లంతయ్యాయని అందుకు కారణమైనది సీఎం అని జైలుకు వెళ్ళక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గంటా నూకరాజు, విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, 3వడివిజన్ కార్యదర్శి కొక్కిరి అప్పన్న, డాక్టర్ పపూర్ నికుంజ్, డివిజన్ ఉపాధ్యక్షుడు మారోజు సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ళలో వ్యాధులు నివారణకు వ్యాక్సిన్ డా.తరుణ్‌కుమార్

రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల అన్ని గ్రామాల్లో కోళ్ళకు తరుచుగా వచ్చే పారుడు వ్యాధి, ఇతర తెగుళ్ళ నివారణకు ఆర్‌డిఎఫ్ వ్యాక్సిన్ 17 వేల డోసులు వచ్చాయని డా.తరుణ్‌కుమార్ తెలిపారు. అన్ని గ్రామాల్లో 42 వేల కోళ్ళు, పిల్లలు ఉన్నట్లు డా.తరుణ్‌కుమార్ వెల్లడించారు.

## టీడీపీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి



శృంగవరపుకోట, డిసెంబర్ 4 ప్రభాతవార్త

టీడీపీ ప్రకటించిన మిని మేనిఫెస్టోలో భాగంగా బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో నిర్వహిస్తున్న భవిష్యత్‌కు గ్యారంటీ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఎస్.కోట టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్‌కు గ్యారంటీ రిజిస్ట్రేషన్‌లను ప్రారంభించి సుమారు 40 రోజులు పైగా కావస్తుందని ఇప్పటి వరకు 18,900 మంది ఇళ్ల వద్దకు వెళ్ళి రిజిస్ట్రేషన్లు చేశామని ఆమె తెలిపారు. భవిష్యత్‌కు గ్యారంటీ రిజిస్ట్రేషన్ల నమోదు చేయడంలో రాష్ట్రంలోనే ఎస్.కోట నియోజకవర్గం 56 స్థానంలో ఉందని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ల నమోదు ప్రక్రియను బూత్‌యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జిలు నిరంతరం నిర్వహిస్తున్నారని వారి సేవలను అబినందిస్తూ టీడీపీ పార్టీని మరింత బలోపేతం చేయాలని రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోళ్ళ తెలిపారు.

## భక్తులతో పోటెత్తిన శివాలయాలు



శృంగవరపుకోట, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కార్తీకమాసం మూడో సోమవారం కావడంతో మండలంలో పలు శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. ముఖ్యంగా ఎస్.కోట పుణ్యగిరి, దర్మవరం శ్రీసన్యాసేశ్వరస్వామి ఆలయాలకు మండలంతో పాటు మండల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజామునే భక్తులు ఆయా ఆలయాలకు చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకపక్క తుఫాన్ కారణంగా వర్షం పడుతున్నా సరే లెక్క చేయకుండా ఆయా ఆలయాలకు భక్తులు రద్దీ తగ్గలేదు. అదేవిధంగా కొత్తూరు, తాటిపూడి, వెంకటరమణపేట, గోపాలపల్లి, రాజీపేట అలాగే మండల పరిధిలో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న కాశీపట్నం శివాలయాలకు కూడా భక్తులు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం మీద కార్తీక మాసం మూడో సోమవారం కావడంతో శివాలయాలకు భక్తులు పోటెత్తారు.

## విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే వ్యవసాయం పట్ల అవగాహన



గరుగుబిల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక తోటపల్లి జట్టు ట్రస్టులో సోమవారం జరిగిన రచయితల వర్క్‌షాప్‌లో నైనా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ పి.జ్యోతిబసు, డాక్టర్ పి.దివ్య పాల్గొన్నారు. ఆర్‌వైఎస్ఎస్ సీనియర్ కన్సెల్టెంట్ డాక్టర్ డి.పారినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో రచయితలు రాసిన వివిధ రచనలను పరిశీలించి తగు సూచనలిచ్చారు. భవిష్యత్ తరాల ఆరోగ్యం బాగుండాలంటే ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కలిగి ఉండటం అవసరమని సూచించారు. అందుకు కృషి చేస్తున్న రచయితలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బెలగాం బీమేశ్వరరావు, రౌతు వాసుదేవరావు, ఆర్‌వైఎస్ఎస్ సిలబస్ కన్సెల్టెంట్ టి.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

రామభద్రపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త



రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందదర్భంగా లూయి బ్రెయిలీకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక అవసరాల పాఠశాల సహాయకురాలు ఎ.కళావతి ఆధ్వర్యంలో జరిగింది. అంధుల పాలిట లూయి బ్రెయిలీ గొప్ప మార్గదర్శకుడు అని ఇన్‌చార్జి ప్రదానోపాధ్యాయుడు ఎం.నాగభూషణరావు తెలిపారు. బ్రెయిలీలిపి అంధులకు ఒక వరమని సీనియర్ ఉపాధ్యాయులు దాలినాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరామ్, ప్రభాకర్, రాజ్‌మాస్టర్, సీనియార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మూడు లీటర్ల నాటు సారా స్వాధీనం



కొత్తవలస, డిసెంబర్ 4 ప్రభాతవార్త

స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్.వెంకటరావు ఆదేశాల మేరకు కొత్తవలస స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలో సోమవారం జోడు మెరక, తమన్నమెరక, అప్పన్నదొరపాలెం గ్రామాలలో విస్తృత దాడులు నిర్వహించగా జోడు మెరక గ్రామంలో జోడు రామకృష్ణ అనే వ్యక్తి మూడు లీటర్ల నాటుసారాతో పట్టుబడగా నదరు వ్యక్తిని కొత్తవలస ఎస్ఈబీ పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కి తరలించడం జరిగిందని. అలాగే నాటుసారా తయారీ అమ్మకపు దారులపై కఠినచర్యలు తప్పవని సబ్‌ఇన్స్‌పెక్టర్ పి.నరేంద్ర కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో ఇసి సి.హెచ్ సంతోష్‌కుమార్ జి.మనోజ్‌కుమార్, వి.వి.వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూ సమస్య పరిష్కారం చేయాలి

గరుగుబిల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు 36 గంటలు దర్నా ఆక్రేడ్ వంటవాలు కులవివక్ష పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా నాయకులు రెడ్డి వేణు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.ఈశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ్వాం దళితులు 14 మందికి ప్రభుత్వం 22 ఎకరాల ప్రభుత్వ ఇచ్చి ఆ భూమిని దళితులు సాగు చేసుకుంటున్నారు. దశాబ్దాలు గడచిన తరువాత శివ్వాంలో కొత్తమంది పెత్తందారులు దళితుల భూమిపై పడి దళితులు భూమిని దౌర్జన్య ఆక్రమించుకున్నారు. కోర్టులో తమకు అనుకూలంగా భూమిపై ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నదని, దళితులను నయవంచనకు మోసం చేసారు కానీ దళితులకు ఇచ్చిన భూమి సర్వే నెంబర్ 20,40లో ఉంటే వీళ్లు వచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ 102 సర్వే నెంబర్‌కు ఉంది దళితులు భూమికి ఇంజక్షన ఆర్డర్ ఉన్న భూమికి సంబంధం లేదని కానీ రెవెన్యూ అధికారులు అదని అదని నాటకమాడారు. ఇప్పుడు ప్రభుత్వం సమగ్ర భూ సర్వే జరిపి ఎవరు భూమిని వారికి హక్కులు స్థిరపరుస్తున్న సమయంలో ఈ భూమికి వెనుక అడంగుల ఉన్న హక్కులు ఉన్న ఈ భూమికి హద్దులు ఫిక్స్ ఏసి సర్వే చేసి ఇవ్వాలని రెవెన్యూ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అందువల్ల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 36 గంటలు దర్నా జరుగుతుంది ఇప్పటికైనా భూ సమస్య పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ దర్నాకి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, శివ్వాం గ్రామ భూమి బాధితులు ఎల్లయ్య, లక్ష్మణరావు, పకీర్ అమ్మ, శివ, అప్పలస్వామి, సింహాచలం, నాని తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతాపార్టీ విజయోత్సవ సంబరాలు




కొత్తవలస, డిసెంబర్ 4 ప్రభాతవార్త

గత నెలలో ఐదు రాష్ట్రాలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నిన్న వెలువడిన సందర్భంగా సోమవారం ఎస్.కోట నియోజకవర్గం కన్వీనర్ యలమంచిలి ప్రసాద్, కో కన్వీనర్ బొక్కాకుల అప్పారావు సూచనల మేరకు కొత్తవలస మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు తమటపు రాముడు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి బాణాసంచా పేల్చి విజయోత్సవ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎస్.దానేష్, ఉపాధ్యక్షుడు జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పేద ప్రజలకు ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలు అలాగే విశాలమైన భారతదేశంలో మౌలిక సదుపాయాలు కల్ప, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం వంటి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు మెరుగైనటువంటి పరిపాలన అందించడం ద్వారా నిన్న జరిగిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో మూడు రాష్ట్రాలలో విజయం సాధించాం, రానున్న 2024 సంవత్సరంలో అందరూ కష్టపడి మళ్ళీ కేంద్రంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చేటట్టు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మద్దాల దేవుడు, వెన్నుకోట గణేష్, కొత్తవలస మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వేపాడ గోవింద, కార్యదర్శి కోళ్ల కృష్ణ, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పోలపర్తి శివకుమార్, వెన్నుకోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెంచూరియన్ యూనివర్సిటీలో చాయచిత్రాలు పెయింటింగ్ పోటీలు

నెల్లిమర్ల, డిసెంబర్ 4 ప్రభాతవార్త



వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సోమవారం చాయాచిత్ర, పెయింటింగ్ పోటీలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ ససిధియేల్, ఐక్యూఎస్ డీన్ ప్రొఫెసర్ రమణారావు, డాక్టర్ శ్రావణి, ఆయనతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం : డిప్యూటీ సీఎం



సాలూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మిచాంగ్ తుఫాన్ పట్ల గ్రామ, మండల జిల్లాస్థాయి అధికార యంత్రాంగం రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన స్థానిక విలేకర్లకు చరవాణి వాట్సాప్ ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో వివరాలు డిప్యూటీ సీఎం మాటల్లో తుఫాన్ నేపథ్యంలో రెవెనూ య, పంచాయతీరాజ్, వ్యవసాయశాఖ, ఇరిగేషన్, ఐటిడిఎ, ఆర్‌డబ్ల్యుఎస్ తదితరశాఖల అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలందరినీ సురక్షత ప్రాంతాలకు తరలించాలని, వారిక అవసరమైన వసతులను కల్పించాలన్నారు. అలాగే ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్టుల నీటిమట్టం ఎప్పటికప్పుడు నీటిమట్టం పరిశీలించానలి ఆయకట్టు కాలువలు చెరువులు గండి పడకుండా అ ప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఆర్.అండ్.బి నేషనల్ హైవే సంబంధిత శాఖల అధికారులు అలాగే పోలీసులు రహదారులపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రెవెన్యూ , వ్యవసాయ శాఖాధికారులు పంట నష్టాలు సంభవిసే ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజలకు సమస్యలు వస్తే సచివాలయ ఉదోయగులు కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని సంబంధిత అన్ని శాఖల అధికారులు అందరూ అలెర్ట్‌గా ఉండాలని ఆదేశించారు.

## జగన్నాదపురంలో గడప గడపకు ఎమ్మెల్యే

బొబ్బిలి, డిసెంబర్4ప్రభాతవార్త



మండలంలో జగన్నాథపురం గ్రామంలో శంబంగి సోదరులు శంబంగి వెంకటచినఅప్పల నాయుడు, శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిపి శంబంగి లక్ష్మి ఆధ్వర్యంలో గడగడపకు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రతీ ఇంటికి వెళ్ళి మీకు వైఎస్ఆర్ ప్రభుత్వం నుంచి లబ్ది ఎ ంత వచ్చింది ,ఎవిధంగా వచ్చింది . ఏప్రభుత్వం ఇచ్చింది అన్ని లబ్ధిదారులకు పత్రాలు చూపి అడిగి తెలుసు కొన్నారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి వాటిని కొన్ని అధికార్లుకు చెప్పి చేయించారు. కొన్ని తరువాత తెలియ జేయాలని తెలిపారు. పేదల సంక్షేమంకోసం వైఎస్ జగన్ మోహనరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతీ సమస్యపై మీకు పర్కిరించడం మాలక్ష్యమని అన్నారు. వచ్చే ఎన్నిలకలలో మన కుటుంబాలకు జగన్‌మోహనరెడ్డి ఆనేక సంక్షేమ పథకాలు పెట్టి అన్ని సౌకర్యాలు కల్పిస్తాడని అన్నారు.ఎంపిడిఒ రవి కుమార్, తాహాశీల్దార్ డోల రాజేశ్వరరావు, ఇతర అధికార్లు, సర్పంచ్ బొద్దల పద్మావతి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు



విజయనగరం అర్బన్ , డిసెంబర్ 4 ప్రభాతవార్త

మధుర గాయకులు పద్మశ్రీ ఘంటసాల 101వ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని అయ్యకోనేరు వద్ద గల శ్రీ మారుతీ భక్తమండలి ఘంటసాల విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా ఘంటసాల స్మారక పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.బీష్మరావు, దవళసర్వేశ్వరరావు కలిసి అక్కడే ఉన ్న శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో శ్రీవారికి క్షీరాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రముఖ హరికధకులు ఘంటసాల అభివృద్ధికి ప్రోత్సహించిన స్వర్గీయ చొప్పల్లి సూర్యనారాయణ భగవతార్ విగ్రహానికి కూడా పూలమాలలు వేశారు. కళాపీఠం నెలకొల్పి ఘంటసాల విగ్రహానికి క్షీరాభిషేకం, పూలదండలు వేసిన కళాఫీఠం అధ్యక్షుడుతో పాటు సభ్యులు కళాకారులు పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అద్యక్షుడు దవళసర్వేశ్వరరావు మాట్లాడుతూ ఘంటసాల పేరిట ప్రతినెల సినీ సంగీత విభావరి నిర్వహించడంతో పాటు కళాకారులకు సన్మానాలు ప్రోత్సహించడం చేస్తున్నామన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసన

విజయనగరం అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం విజయనగరం కలెక్టరేట్ వద్ద ఆవేదన దీక్ష అనే కార్యక్రమం ఉద్యోగులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని పెద్దఎత్తున డిమాండ్ చేయడంతో జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి దీక్షా శిబిరం వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. తక్షణమే మూడు నెలల బకాయి పడిన జీతాలు చెల్లించాలంటే ఉద్యోగులు డిమాండ్ చేయడంతో వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఏపి సమగ్ర శిక్ష అవుట్ సోర్సింగ్ రాష్ట్ర అద్యక్షుడు బి.కాంతారావు, ప్రధాన కార్యదర్శి కె.గురువులు, పలువురు ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.

## ఈ నెల 9న జాతీయ లోక్‌అదాలత్



విజయనగరం అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

జాతీయ లోక్‌అదాలత్ ఈ నెల 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి కల్యాణ్ చక్రవర్తి, జిల్లా న్యాయసేవా కార్యదర్శి బి.హెచ్.వి లక్ష్మీకుమారి తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో బ్యాంకులకు సంబంధించిన కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, సెక్షన్ 138 ఎన్ఐ యాక్ట్‌కు సంబంధించిన కేసులు, ఎక్సైజ్‌కేసులు, కుటుంబ వివాదాలు, కార్మిక సంబందిత కేసులు, విద్యుత్, నీటి పన్నుకు సంబంధించి కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. పూల్‌బాగ్ కాలనీ హనుమాన్ నగర్‌లోని ఎం.ఆర్.వి.ఆర్.జి.ఆర్ పి.జి బోయ్స్ హాస్టల్ ప్రాంగణంలో ఉన్న నూతన కోర్టు భవనంలో 9వ తేదీన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను పునరుద్దరించాలి : టీడీపీ డిమాండ్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త




విజయనగరం మున్సిపాలిటికీ సంబంధించి ద్వారపూడి గ్రామం వద్ద గల కొండపై అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత ప్రభుత్వాలు మారిన నేపథ్యంలో ఆ ప్లాంట్‌ను పట్టించుకున్న నాదుడే లేరని తెలుగుదేశంపార్టీ శ్రేణులు ఆరోపించారు. సోమవారం గ్రీవెన్స్ గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలంలో కేంద్రమంత్రిగా పని చేసిన పూసపాటి అశోక్‌గజపతిరాజు కృషితో ఐదు కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఈ ప్రభుత్వం వచ్చాక నిర్వీర్యం చేశారని అన్నారు. గతంలో రెండు పర్యాయాలు అధికారులకు వినతులు అందజేశామని ఫలితం మాత్రం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సోలార్‌కు సంబంధించిన జనరేటర్, సోలార్ ప్లేట్‌లు మటుమాయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ ప్లాంట్‌ను పాలకులు గుణపూర్‌పేట వద్ద ప్రారంభిస్తామని తెలియజేయడంతో మళ్ళీ ఈ ప్లాంట్‌ను పునరుద్దరిస్తే సరేసరి లేకపోతే కొత్తగా ప్లాంట్ కోసం నిధులు కూడా మంజూరు చేశామని ప్రకటనలు ద్వారా తెలుసుకున్నామన్నారు. అయితే వారం రోజుల్లో ప్లాంట్‌ను పునరుద్దరించిన సరేసరి లేకపోతే కొత్తప్లాంట్ తయారైన సరే లేనిచో జనాన్ని సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని తెలుగుదేశంపార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రదాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, పట్టణ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మీప్రసాద్, కార్యదర్శి ఆల్తి బంగారు బాబు, మండల పార్టీ అద్యక్షుడు బొద్దుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## గొలుసు దుకాణాలను వెంటనే ఎత్తివేయాలి

### జనసేన నాయకులు లోకం మాధవి

విజయనగరం, అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త



పూసపాటిరేగ అల్లాడపాలెం గ్రామంలో ఉన ్న బెల్ట్‌షాపును తక్షణమే ఎత్తివేయాలని నెల్లిమర్ల నియోజకవర్గం జనసేనపార్టీ కన్వీనర్ లోకం మాధవి డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్‌షాపుల్లో మద్యం ఏరులై పారుతుందని ఆక్షేపించారు. తినేందుకు తిండిలేక ఒకవైపు గ్రామాల్లో ప్రజలు అల్లాడుతుంటే వీధి మధ్యలో బెల్ట్‌దుకాణాలను ఏర్పాటు చేసి సామాన్య మధ్యతరగతి ప్రజల బతుకులను ఛిద్రం చేస్తోందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అంతేకాకుండా మద్యం రాష్ట్రంలో ఏరులై పారుతోందని వీటిని నియంత్రించకపోతే పేదవాడు పేదవాడుగానే ఉంటాడని ఈ మద్యం సేవించి కుటుంబాలను సర్వనాశనం చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం విరమించుకోకపోతే జనసేనపార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు. జనసేనపార్టీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## బొద్దిడిలో మూడు వేల మంది భక్తులకు అన్నసమారాధన



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కార్తీక మూడవ సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని బొడ్డిది పంచముఖేశ్వర ఆలయ ప్రాంగణంలో మూడు వేల మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట, లేవిడి, గుమ్మ, ఇరిడి, కొత్తగూడ, కుక్కిడి, తాడికొండ, దుమ్మంగి, రెల్ల, కేదారిపురం, నోంద్రుకో, పెదకర్జ తదితర గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైశ్య సంఘం అధ్యక్షుడు డోకి నాగరాజు ఆధ్వర్యంలో పలు గ్రామాల వైశ్య కుల వర్తకులు, బొద్దుడి గ్రామస్తులు సహాయ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## అత్యవసరమైతే బయటకు రండి! : కలెక్టర్ విజ్ఞప్తి



పార్వతీపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మిచాంగ్ తుఫాన్ తీవ్రత దృష్ట్యా మంగళ, బుధవారాలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తుఫాన్ త్రీవత దృష్ట్యా జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. తుఫాన్ తీవ్రత ఎదర్కొనుటకు అన్ని చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. మిచాంగ్ తుఫాన్ ఏర్పాట్లపై సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ దాన్యం యుద్ద ప్రాతిపదికన మిల్లులకు తరలించామని చెప్పారు. దాన్యం ఎక్కడ ఉన్నా, ఇతర పంటలు ఉన్నా వ్యవసాయ సహాయకులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. తుఫాన్ పట్ల రైతు భరోసా కేంద్రాలలో రెండు దఫాలుగా అవగాహన సమావేశాలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అయినా ప్రజలు రెండు రోజులకు సరిపడే నీటిని నిల్వ చేసి ఉంచాలని ఆయన ఆయన సూచించారు. రహదారులపై చెట్లు, స్తంబాలు కూలితే తక్షణమే తొలగించుటకు జిల్లా విపత్తుల స్పందన శృాఖ నుంచి 13, రహదారులు, భవనాలశాఖ నుంచి 15 బృందాలు సిద్దం చేశామని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఉన్న 39 పెట్రోల్ బంకులు పూర్తి సామర్థ్యంతో ఉండాలని, మొబైల్ సేవలకు అంతరాయం కలుగకుండా పవర్ బ్యాక్ ఆప్ నిర్వహించాలని మొబైల్ ఆపరేటర్లకు ఆదేశించినట్లు తెలిపారు. అన్ని ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు అంతరాయం కలుగకుండా జనరేటర్లు ఇతర బ్యాక్ ఆఫ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని, గత అనుభవాల దృష్ఠా ప్రమాదం సంభవించుటకు అవకాం ఉన్న 78 నదీ పరివాహక గ్రామాలు, కొండ శిఖర గ్రామాలను గుర్తించి వాటికి 79 పునరావాస కేంద్రాలను గుర్తించి సిద్ధం చేస్తున్నామన్నారు. విద్యుత్ స్తంభాలు పడిపోతే వాటిని వెంటనే పునరుద్దరణ చేయుటకు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండుటకు 54 జనరేటర్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని ఆయన అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు 2872 బ్లీచింగ్ బస్తాలు సిద్దంగా ఉన్నాయని చెప్పారు. గ్రామాల్లో వాలంటీర్, దండోరా ద్వారా తుఫాన్ సమాచారం తెలియజేయడం జరిగిందని జిల్లా కలెక్టర అన్నారు.

## కోడి పందాలపై పోలీసులు దాడి .. ఇద్దరు అరెస్టు



వేపాడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కోడి పందాలు నిర్వహిస్తున్న శిబిరంపై మెరుపుడాడి నిర్వహించి ఇద్దరు వ్యక్తులను అరెస్ట చేసినట్లు వల్లంపూడి ఎస్.ఐ రాజేష్ సోమవారం సాయంత్రం విలేకర్లకు తెలిపారు. వేపాడ మండలం అరిగిపాలెం గ్రామానికి సమీపంలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పకడ్బందీగా వ్యూహం పన్ని ఐదు కోడి పుంజులను స్వాదీనం చేసుకుని, కోడిపందాలు ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్.ఐ తెలిపారు.

## సేవలపై సొంత మ్యానిఫెస్టో విడుదల చేసిన నాగార్జున

గరివిడి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే చేయబోయే సేవలు, అభివృద్ధిపై సొంతంగా మ్యానిపెస్టోని చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున విడుదల చేశారు. మ్యానిఫెస్టో ప్రతిని సోమవారం చీపురుపల్లిలో గల నీలకంఠశ్వర ఆలయంలోని శివుని పాదాలు చెంతన, అయ్యప్పస్వామి సన్నిదిలో ఉంచి ఆశీస్సులు పొందారు. తనను గెలిపిస్తే చేస్తున్న అభివృద్ధి, సేవలకు సంబంధించిన అంశాలను మ్యానిపెస్టోలో పొందుపరిచారు. చీపురుపల్లి నియోజకవర్గంలో విద్యావకాశాలు మెరుగు పరుస్తామన్నారు. చీపురుపల్లిలో స్టడీ సెంటర్‌లు ఏర్పాటు చేసి ప్రపంచస్థాయి లైబ్రరీ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. గరివిడి, చీపురుపల్లి పట్టణాలు ఆధునీకరణ, చిరువ్యాపారులపై ఆశీలు, ఇతర రుసుము వసూలు చేయకుండా చర్యలు చేపడతామని హామీఇచ్చారు. క్రీడాకారులకు వసతి ప్రోత్సహ ఇస్తానని పేర్కొన్నారు. అలాగే ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దృష్టి, రైతు బతుకుల్లో వెలుగు నింపే లక్షాధికారులు చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని నాగార్జున సొంత మేనోఫెస్టోలో పేర్కొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కార్తీకమాసం మూడో సోమవారం పురస్కరించుకుని మండలంలోని పలు శివాలయాల భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఏజెన్సీలో పుట్టు దేవుడిగా పేరొందిన బొద్దిడి శ్రీ పంచముఖేశ్వరస్వామి ఆలయంలో గుమ్మ లక్ష్మిపురం గ్రామంలో గల శ్రీ నామాలేశ్వర ఆలయం, శ్రీ కైలాసనాధస్వామి ఆలయంలో అలాగే భద్రగిరి శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు తెల్లవారుజామునే చేరుకుని క్యూ కట్టారు. ఈ మేరకు భక్తులు శివునికి అబిషేకాలు నిర్వహించి భక్తి శ్రద్దలతో పూజలు జరిపారు.

## భారతీయ జనతాపార్టీ విజయంపై సంబరాలు

పార్వతీపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఇటీవల మధ్యప్రదేశ్, చత్తిస్‌గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా స్థానిక భారతీయ జనతాపార్టీ శ్రేణులు నియోజవర్గ బిజెపి కన్వీనర్ సొండి సంజీవి మాస్టార్ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు జరుపుకున్నాయి. సంతోష సూచకంగా పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి, ర్యాలీ నిర్వమిస్తూ ప్రజలకు స్వీట్లు, కేకులు పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా రాష్ట్రాల్లో బిజెపికి ప్రజలు ఇచ్చిన తీర్పు దేశ ప్రధాని నరేంద్రమోడి పరిపాలన దక్షతను చాటే చెప్పాయన్నారు. ఫలితాతో ఆయా రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు సూచనలు మేరకు బిజెపి అగ్ర నాయకత్వానికి, రాష్ట్ర రథసారథలు బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా రంజికమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందివ్వడంలో మన ప్రదాన మంత్రి మోడీకి సాటిలేరని సంజీవి మాస్టార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.సి మోర్చా అధ్యక్షుడు ఎస.ఆనందరావు, ఒబిసి మోర్చా అధ్యక్షుడు కృష్ణమూర్తి, జిల్లా ట్రెజరర్ ప్రభాకరరావు, పట్టణ అద్యక్షుడు ఎ.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిక

భోగాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ప్రస్తుత పాలనతో విసిగిపోయి జనసేన పార్టీ రావాలి, పవన్ కల్యాన్ అధికారంలో రావాలి, ప్రజలకు మంచి జరగాలి పేదోడికి న్యాయం జరాగాలని పూసపాటి రేగడ రెల్లివలస గ్రామానికి చెందిన సుమారు 75 మంది జనసేన నేత లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె జనసేన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు



సంతబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కార్తీకమాసం మూడో సోమవారం పర్వదినం సందర్భంగా సంతబొమ్మాళి మండలంలోని పలు శివాలయాలు హరహర మహాదేవ శంభోశంకరా అంటూ శివనామ స్మరణతో మార్మోగాయి. సంతబొమ్మాళి శ్రీఉమాపాలేశ్వరస్వామి ఆలయంలో వేకువ జాము నుంచే శివునికి పూజలు ప్రారంభమయ్యాయి. కాపు గోదాయవలస శివాలయంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఆకాశ లక్కవరం శ్రీఉమామల్లికేశ్వరస్వామి ఆలయంలో భక్తులు శివునికి పూజలు చేశారు. ఏటా కార్తీక మాసం మూడో సోమవారం నాడు సంతబొమ్మాళి, ఆకాశలక్కవరం ఆలయాల్లో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదం ఆరగించారు. అలాగే మూలపేట ముక్తేశ్వరస్వామి ఆలయంలో వందలాది మంది భక్తులు శివునికి అభిషేకాలు చేశారు. నౌపడ, బోరుభద్ర, వడ్డివాడ, దండుగోపాలపురం, కొల్లిపాడు, జగన్నాధపురం తదితర గ్రామాల్లో హరహర మహాదేవ శంశోశంకరా అంటూ భక్తులు శివునికి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉమాపాలేశ్వరస్వామి ఆలయంలో యువకులు సేవలు అందించారు.

## మేఘవరంలో వై ఏపీ నీడ్స్ జగన్



సంతబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనే మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా కావాలని కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి అన్నారు. మండలంలోని మేఘవరం పంచాయతీలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును కృపారాణి, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలోనే ప్రతి కుటుంబం అభివృద్ధి చెందిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, పొందల రామకృష్ణ, పార్టీ అధ్యక్షులు జీరు బాబూరావు, సచివాలయం కన్వీనర్ మోడి భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సూరాడ రాజారావు, పరపటి మీనకేతనరెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఇండియన్ ఆయిల్ ప్రోత్సాహం

### ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య -పారా ఆర్చర్ శీతల్ దేవికి స్వాగతం

ఎల్.ఎన్.పేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త

దేశంలోని క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఇండియన్ ఆయిల్ ముందుంటుందని ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య తెలిపారు. వరల్డ్ నెంబర్ వన్ పారా ఆర్చర్ శీతల్ దేవిని ఇండియన్ ఆయిల్ కుటుంబంలోకి స్వాగతం పలికారు. ఈ ఈవెంట్‌లో శీతల్ దేవికి పదవీకాల లేఖను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ దేశంలోని క్రీడా ప్రతిభకు మద్ధతు ఇవ్వడంలోనూ ప్రపంచస్థాయి చాంపియన్‌లను ప్రోత్సహించడంలోనూ ముందుందన్నారు. శీతల్‌దేవి ఇండియన్ ఆయిల్ స్పోర్టింగ్ గెలాక్సీలో షైనింగ్ స్టార్ అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి చేతులు లేని ఆర్చర్‌గా ఆమె ప్రయాణం మెచ్చుకోదగినదన్నారు. ఆమె కలలను సాకారం చేయడంలో మరిన్ని అవార్డులు గెలుచుకోవడంలో ఆమెకు కంపెనీ సపోర్టు ఉంటుందన్నారు.

## సంగమేశ్వరుని దర్శించుకున్న సభాపతి తమ్మినేని సీతారాం

### సభాపతి తమ్మినేనికి స్వాగతం పలికిన ఆలయ అధికారులు



ఆముదాలవలస, డిసెంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రఖ్యాత శివాలయంగా పేరు గాంచిన సంగమేశ్వరాలయాన్ని సోమవారం ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం సతీ సమేతంగా దర్శించుకున్నారు. వంగర మండలం సంగాం గ్రామానికి చేరుకున్న సభాపతికి దేవాదాయ శాఖ అధికారులు ఆయనకి సాదర స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలోకి సభాపతిని తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రయుక్తంగా సభాపతి దంపతులకు, ఆలయ పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు అభిషేకాలను జరిపించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను సభాపతికి అందజేశారు. అనంతరం సభాపతి మాట్లాడుతూ దేశంలో త్రివేణి సంగమం వద్ద ప్రఖ్యాత శివాలయాలు రెండు చోట్ల ఉన్నాయన్నారు. ఉత్తర భారతదేశంలో అలహాబాద్ వద్ద గంగా, యమునా, సరస్వతి నదులు కలిసిన చోట త్రివేణి సంగమం ఎంతో ప్రసిద్ధి గాంచిందన్నారు. దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయనగరం జిల్లా వంగర మండలం సంగాం గ్రామం వద్ద నాగావళి, సువర్ణముఖి, వేగావతి త్రివేణి సంగమం చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగి ఉందన్నారు. సంగమేశ్వర దేవాలయానికి శతాబ్దాల కాలంగా చారిత్రాత్మకమైన ప్రశస్తి కలిగి ఉందన్నారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపితే అద్భుతమైన అనుగ్రహం పొందవచ్చన్నారు. కార్తీక మాసంలో పవిత్రదినంగా భావించే మూడవ సోమవారం సంగమేశ్వర స్వామివారిని దర్శించుకోవడం తనకు ఆనందంగా ఉందన్నారు.

## టెక్కలిలో అగ్రిగోల్డ్ బాధితులు సత్యాగ్రహ దీక్ష

టెక్కలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

టెక్కలిలో అగ్రిగోల్డ్ బాధితులు సోమవారం సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ మరియు ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. తమకు ఎవరైతే న్యాయం చేస్తారో వారికి తమ ఓట్లు వేస్తామని నినాదాలు చేశారు. ఈ దీక్ష సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది.

## ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్

టెక్కలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



టెక్కలి మండలం పెద్దసాన సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి పాల్గొన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆమె ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. అనంతరం పెద్దసాన సచివాలయం పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపను సందర్శించి జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆ కుటుంబానికి ఎటువంటి లబ్ది చేకూరిందో వివరించి ఆ కుటుంబం యొక్క మద్దతును నమోదు చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగన్మోహన్‌రెడ్డి యొక్క అవసరాన్ని, ఆవశ్యకతను వివరించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అందించిన కరపత్రాలను కుటుంబ సభ్యులకు అందజేసి అందులో ఉన్న అంశాలను వివరించాలన్నారు. పిఎసిఎస్ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు, జెసిఎస్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచ్‌లు, వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కన్వీనర్లు, సంబంధిత మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వన్ ధన్ వికాస్ కేంద్రం ఆధ్వర్యంలో జీడి మామిడి రైతులకు అవగాహన

కొత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త



కొత్తూరు డివిజన్ కొత్తూరు క్లస్టర్ లబ్బ యూనిట్ పరిధిలోని ఓండ్రుజోల పంచాయతీలో వన్‌ధన్ వికాస కేంద్రం ఆధ్వర్యంలో జీడిమామిడి రైతులకు ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు జీడి మామిడి సాగులో నాణ్యమైన దిగుబడులు సాధన కోసం చెట్టు మొదళ్లలో ద్రవ జీవామృతం పోయాలని పూతదశలో పుల్లటి మజ్జిగ ద్రావణం లాంటి ద్రావణాలు వాడకం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చునని మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ రైతులకు తెలిపారు. కార్యక్రమంలో లెవెల్ 1 పెంటయ్య, లెవెల్ 2 కె.గోవిందరావులతో పాటు జీడిమామిడి రైతులు పాల్గొన్నారు.



కార్తీకమాసం మూడో సోమవారం సందర్భంగా శ్రీశ్రీశ్రీ ఎండల మల్లికార్జునస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి. ప్రభాతవార్త-టెక్కలి

## కాంట్రాక్టర్ నారాయణరెడ్డిపై దాడి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ గుజ్జు నారాయణరెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు తీవ్రంగా దాడి చేశారు. పాతాలేశ్వరాలయానికి వెళ్లే దారిలో నూతనంగా నిర్మించుకున్న ఇంటిలో ఒక్కడే నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి చొరబడి దాడి చేసి రెండు సెల్‌ఫోన్లు, స్కూటీని ఎత్తుకుని వెళ్లారు. అక్కడే ఉన్న కొన్ని ఇళ్లకు బయటకు గడియ పెట్టడంతో ఎవరు రాలేని పరిస్థితి. కొద్దిసేపటి తర్వాత నారాయణరెడ్డి కిందకు వచ్చి కింద గొడౌన్‌లో ఉన్న మేస్త్రీని లేపారు. మేస్త్రీ రూంకు కూడా బయట నుంచి గడియ పెట్టారు. మేస్త్రీ సాయంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కంటిపై, తలపై బలమైన గాయాలయ్యాయి. కాంట్రాక్ట్ లావాదేవీలు, మరే ఇతర కారణాలు అయి ఉండవచ్చునని, లేదా ఇటీవల జిల్లాలో వరుస చోరీలు జరుగుతుండడంతో ఆ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. టౌన్ ఎస్సై కె.గోవిందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 'వై ఏపీ నీడ్స్ జగన్' పై నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఉద్యమంలా సాగుతున్న వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంపై నిర్లక్ష్యం వహిస్తే వలంటీర్లపై చర్యలు తప్పవని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి హెచ్చరించారు. ఈ కార్యక్రమంపై కౌన్సిల్ హాలు ఆవరణలో పురోగతిపై సమీక్ష నిర్వహించారు. 85 శాతం సర్వే పూర్తయ్యిందని, మిగిలిన 15 శాతం సర్వే పూర్తి చేయాలని కోరారు. సచివాలయం సిబ్బంది, వలంటీర్లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, కన్వీనర్ సాలిన ఢిల్లీ, ఎంఎల్‌ఓ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



ఇచ్ఛాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 75 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు మరియు అల్పాహారాన్ని అందించారు. అధ్యక్ష, కార్యదర్శులు లోపింటి నర్సింహమూర్తి, తిప్పన లక్ష్మణరెడ్డిల ఆధ్వర్యంలో సభ్యులు బాలకృష్ణ, సుబ్బారావు సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటరమణ, ఉమాశంకర్, గోపినాథ్‌రెడ్డి, బుజ్జి, సత్యమయ్య, యోగి, రవి, లోహిదాసు, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడు లేఖకు స్పందించిన రెవెన్యూ యంత్రాంగం

కోటబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



మండలం కొత్తపేట పంచాయతీలో సర్వే నెంబరు 117/1లో ఇళ్ల స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నవంబర్ 21న జిల్లా కలెక్టర్‌కు, టెక్కలి సబ్ కలెక్టర్‌కు లేఖలు రాశారు. ఆ లేఖలపై స్పందించిన రెవెన్యూ యంత్రాంగం సోమవారం ఆక్రమణల్లోని హద్దుల రాళ్లు తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ స్థలమని అక్రమ నిర్మాణాలు చేసినట్లయితే శిక్షార్హులని అట్టివారిపై క్రిమినల్ కేసులు పెట్టబడును. చట్టపరమైన చర్యలు తీసుకోబడునని టెక్కలి సబ్‌కలెక్టర్, తహశీల్దార్ కోటబొమ్మాళి పేర్లతో కూడిన బోర్డును పెట్టారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్.మధు, ఆర్ఐ శివ, విఆర్వో రాము, విఆర్ఎలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## శివలింగాలను దర్శించుకున్న బోయిన దంపతులు



కోటబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలోని పంచరామ క్షేత్రంలో శివలింగాలను సాయి మందిరాన్ని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ సోమవారం సతీసమేతంగా దర్శించుకున్నారు. అక్కడ ఉన్న అయ్యప్ప సన్నిదానం దర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. గురుస్వామి పూజారి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో దంపతులకు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

కోటబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



వికసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా మండలం గంగరాం గ్రామంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎంపీడీఓ కె.ఫణేంద్ర కుమార్ భారతీయ జనతాపార్టీ మండల శాఖ అధ్యక్షులు మెట్ట తిరుమలరావులు అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి ఆరోగ్య జన్‌యోజన కార్డులను మరియు 2024 కేలండర్ ఆవిష్కరణ, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ క్లస్టర్ జెఇ జి.హరిప్రసాద్, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, డాక్టర్ వైఎస్సార్ క్రాంతిపథం సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## మండలంలో రిఫ్రెష్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభం

మెళియాపుట్టి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రిఫ్రెష్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమం సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లుకు మెళియాపుట్టి మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు కలిసి పని చేయడం, జాబ్ చార్ట్స్, ఎస్‌డిజి గోల్స్, శ్రీరామచంద్ర మిషన్ వారి ద్వారా హార్ట్‌ఫుల్‌నెస్ టీంతో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణమోహన్, డిఎల్‌డిఓ డి.అలివేలు మంగమ్మ, ఎస్.లలితరాణి, పి.శాతవాహన, ఎంపిడిఓ చంద్రకుమారి, ఎంఓటిలు పాల్గొన్నారు.

## నదీ పరివాహక తీర గ్రామాల అభివృద్ధికి కృషి

### అవసరమైన గ్రామాల్లో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు -ముద్దాడపేట, పీర్‌సాహెబ్‌పేట గ్రామాల్లో రిటర్నింగ్ వాల్, మెట్ల పనులకు శంకుస్థాపన

ఆముదాలవలస, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఆముదాలవలస నియోజకవర్గంలో నాగావళి పరివాహక తీర గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సోమవారం కలివరం పంచాయతీ పరిధిలో ముద్దాడపేట, పీర్‌సాహెబ్‌పేట గ్రామాల్లో నాగావళి పరివాహక తీరంలో రిటర్నింగ్ వాల్, మెట్లు నిర్మాణానికి సంబంధించిన పనులకు సభాపతి శంకుస్థాపన చేశారు. సుమారు 96 లక్షలతో మూడు చోట్ల వీటి నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ తన సుధీర్ఘ 45 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో నియోజకవర్గ అభివృద్ధికి అలుపెరగని కృషి చేశానన్నారు. ప్రతి గ్రామంలోనూ మౌళిక వసతులు సమకూర్చుకోవడంలో ప్రధానంగా దృష్టి సారించారన్నారు. నాగావళి, వంశధార రెండు నది తీరాల మధ్య ఉన్న ఆముదాలవలస నియోజకవర్గంలో తీర ప్రాంతాల గ్రామాలు ప్రజానీకం ఎటువంటి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రవహిత జలాలు గ్రామాల్లో చొచ్చుకు రాకుండా ఉండేందుకు రిటరినంగ్ వాల్స్ నిర్మాణం తోడ్పాటు అందిస్తుందన్నారు. ముద్దాడపేట, పీర్‌సాహెబ్‌పేట గ్రామాల ప్రజలు నాగావళి నదీ జలాలు వరద ఉధృతి సమయాల్లో తాము పడుతున్న ఇబ్బందులను పలుమార్లు తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ఇందుకు శాశ్వత పరిష్కారం చూపించాలంటూ ప్రజలు కోరారన్నారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టిలో ఉంచానన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం కనుక్కొనేలా చూడాలని కోరారన్నారు. అధికారులు సిద్ధం చేసిన ప్రతిపాదనలకు తక్షణ ఆమోదం పొందేలా కృషి చేశామన్నారు. రిటర్నింగ్ వాల్ నిర్మాణంతో పాటు మెట్లు నిర్మాణాలు వీలున్నంత వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ సిబ్బందిని సభాపతి కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ పొన్నాడ సుధాకర్, ఎంపీడీఓ వాసుదేవరావు, స్థానిక నాయకులు గురుగుబెల్లి గిరి, చింతు జగన్నాధం, సిమ్మ అప్పారావు, కంచరాపు రమేష్, కంచరాపు సుదర్శనరావు, పైడి రమేష్, కంచరాపు గిరి, కంచరాపు రామకృష్ణ, మండల వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, దశరథ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## ఓం నమః శివాయః శంభో శంకర!

జలుమూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త



కార్తీకమాసం మూడవ సోమవారం ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగంలో భక్తులు ఓం నమఃశివాయః శంభోశంకర అంటూ వేకువజాము నుంచి స్వామివారిని దర్శించుకుంటున్నారు. తుపాన్ వలన వర్షం ఇబ్బంది పెట్టినా భక్తులు వాటిని లెక్క చేయకుండా పలు రాష్ట్రాలు నుంచి శ్రీముఖలింగేశ్వరున్ని దర్శించుకున్నారు. ప్రధాన దేవాలయం మధుకేశ్వరాలయంతో పాటు భీమునిచే ప్రతిష్టింపబడిన భీమేశ్వర ఆలయం, చంద్రునిచే ప్రతిష్టించబడిన సోమేశ్వర ఆలయాలు కలవు. దేశంలో అన్ని లింగాలు రాతితో లింగాకారంతో దర్శనమిస్తాయి. కానీ శ్రీముఖలింగంలో విప్పచెట్టు మొదలే గోముఖంగా కలిగి భక్తులకు దర్శనం ఇస్తుంది. డిఆర్‌ఢిఎ పీడీ చిట్టి రాజు స్వామి వారిని దర్శించుకున్నారు. వారాహి అమ్మవారికి పసుపు, కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా స్వామివారిని దర్శించుటకు సదుపాయాలు కల్పించినట్లు ఈఓ ప్రభాకరరావు తెలిపారు. ప్రసాద వితరణ, త్రాగునీరు, అన్న ప్రసాదం, దేవస్థానం అందించడం జరుగుతుంది. పోలీసు బందోబస్తు స్థానిక ఎస్సై పారినాయుడు వేకువజాము నుంచే తమ సిబ్బందితో ఏర్పాటు చేశారు. అర్చకులు అచ్యుతరావు సోమేశ్వరరావు, నాయుడుగారి రాజేశఖర్, త్రినాధ్, విఆర్వో విజయబాల పాల్గొన్నారు.

## మహాసింగిగూడలో ఏటిఎం పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం సాగు

కొత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త



మండలంలోని గిరిజన గ్రామమైన మహసింగిగూడలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో భాగంగా ఏటిఎం పద్ధతిని అలాగే పర్మినెంట్ ధ్రవజీవామృతం పిట్‌ను మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు జయమ్మ క్షేత్ర పరిశీలన చేసినట్లు మండల ఏపీసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ మాస్టర్ శిక్షకులు ఎస్ సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ప్రకటన రూపంలో తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఎలా ఆచరిస్తున్నారు, ఏఏ పంటలు వేసుకుంటున్నారు, పెట్టుబడి ఖర్చులు తగ్గాయా? ఆదాయం రోజూ వస్తుందా? మీ ఆరోగ్యాలు బాగున్నాయా? వంటి విషయాలను రైతుకి అడిగి ఆమె తెలుసుకున్నారు. అలాగే మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ మండల మహిళా సంఘం ఓబిలకు ఎటిఎం పద్ధతి వలన కలిగే లాభాలు గురించి వివరించారు. ఎంఎంఎస్ ఓబి జయమ్మ, మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు రమణమ్మ, శ్రీలతలతో సహా పలువురు రైతులు పాల్గొన్నారు.

## దళిత హక్కులు రక్షణ కోసం న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా

కొత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త



దళితులు హక్కులు రక్షణ కోసం దేశ రాజధాని న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద సోమవారం జరిగిన మహాధర్నా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఇల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దళితులు, బలహీన వర్గాల సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమైందని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని దళిత, ప్రజాసంఘాలు ఐక్యంగా భారత రాజ్యాంగం రక్షణ కోసం దళితులు హక్కులు కాపాడుకోవడానికి ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు సాధన కోసం భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సోమవారం జరిగిన ఛలో పార్లమెంటు కార్యక్రమంలో అఖిల భారత నాయకత్వం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిర్ల ప్రసాద్‌తో పాటు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, శేఖర్, మణి, వెంకటేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం



సారవకోట, డిసెంబర్ 4 ప్రభాతవార్త

సారవకోట మండలం గొర్రిబంద సచివాలయం పరిధి జగ్గయ్యపేట, కోనవానిపేట, అగుతుపురం, గొర్రిబంద గ్రామాల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఉపముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బకెట్లను లబ్ధిదారులకు అందించారు. సారవకోట మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లి సావిత్రి కృష్ణారావు, వైస్ ఎంపీపీ గుణుపూరు రామారావు, జెసిఎస్ నక్క తులసిదాసు, సర్పంచ్‌లు కె.బాబూరావు, కె.శంకరబాబు, బాడాన కృష్ణారావు, బి.రూప, టి.రాందాసు, పిఎసిఎస్ అధ్యక్షులు జి.వెంకటరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలాస జీడి రైతులను ఆదుకోవాలి

### పార్లమెంటులో ఎంపీ రామ్మోహన్‌నాయుడు డిమాండ్




కాశీబుగ్గ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

జీడి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారిని ఆదుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలి రోజునే రూల్ నెంబర్ 377 కింద జీడిపప్పు సమస్యను లేవనెత్తారు. పలాస ఉద్దానం ప్రాంతం నాణ్యమైన జీడిపప్పు ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన ప్రాంతమని తెలిపారు. అయితే ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో పాటు కనీస మద్ధతు ధర లేకపోవడంతో రైతులు ఏటా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర దేశాల్లో స్థానికంగా ఉత్పత్తి అయిన జీడిపప్పునే కొనుగోలు చేసేలా దిగుమతి సుంకం ఎక్కువగా విధిస్తున్నారని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని దేశంలో కూడా దిగుమతి సుంకాన్ని 2.5 శాతం నుంచి శాతానికి పెంచాలని కోరారు. అలాగే కనీస మద్ధతు ధర కల్పించడంతో పాటు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పలాస ప్రాంతంలో జీడి పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసి మరిన్ని ఉత్పత్తులు సాధించేలా రైతులకు సహకారం అందించాలని విన్నవించారు.

## ఉద్దాన ప్రాంత విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ కోర్సు

కాశీబుగ్గ, డిసెంబర్ 4 ప్రభాతవార్త




ఉద్దాన ప్రాంత విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో నీలావతి గ్రంథాలయంలో (పలాస మండలం) 6, 7, 8 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ కోర్సు ఇవ్వడం జరుగుతుంది. కావున ఆ కోర్సుకు సంబంధించిన పుస్తకాలు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ పుస్తకాలు పిల్లలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువివి అధ్యక్షులు ఇసాకోట జోగారావు, ప్రధాన కార్యదర్శి బొడ్డు చిన్నారావు, గ్రంథాలయ నిర్మాణ కమిటీ కన్వీనర్ కుత్తుం ప్రకాశరావు, గౌరవ ఉపాధ్యక్షురాలు పోతనపల్లి గీతమ్మ, ఆర్థిక కార్యదర్శి ఎంపల్ల కామేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు తెప్పల వాసుదేవరావు, అకాడమిక్ సెల్ కన్వీనర్ పి.బాలరాజు, ప్రచార కార్యదర్శి కుత్తుం వినోద్, గౌరవ సభ్యులు జినగ సీతారాం, పూర్వ కార్యదర్శి తంగుడు ఖగేష్, పోతనపల్లి మాధవ్, తామాడ మహేష్ పాల్గొన్నారు.



వర్షాన్ని లెక్క చేయకుండా మూడవ సోమవారం శ్రీముఖ లింగేశ్వరస్వామిని దర్శించుకోవడానికి బారులు తీరిన భక్తులు. ప్రభాతవార్త-జలుమూరు



# తాడిపత్రిలో ఉద్రిక్తత

## టిడ్కో లబ్దిదారులకు న్యాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ జెసి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ: పోలీసులతో జెసి ప్రభాకర్‌రెడ్డి వాగ్వాదం

**అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో**
తాడిపత్రి పుట్లూరు రోడ్డు ఆర్‌డిటి కాలనీలో నా ఇల్లు నాసొతం అనే కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి చేపట్టారు. తాడిపత్రి టౌన్‌లో టిడిపి కార్యకర్తలతో ర్యాలీ చేపట్టిన జెసి ప్రభాకర్‌రెడ్డిని ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులతో వాగ్వివాదం చేసి మరోసారి ఈ కార్యక్రమం చేపడతామంటూ టిడిపి కార్యకర్తలకు చెప్పి తన నివాసానికి వెళ్లిపోయారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాడిపత్రి మున్సిపల్ పరిధిలో ఉన్న లబ్దిదారులకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మొదటి విడుదల 3009, రెండో విడుదల 3520 గృహాలు మంజూరు చేసింది. లబ్దిదారులకు జి.ప్లస్ త్రీ అపార్ట్‌మెంట్ నిర్మించి గృహాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్దం చేశారు. ఇ ందులో మూడు రకాలుగా విభజించి 430 చదరపు అడుగుల ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు లక్ష రూపాయలు, 400 చదరగొడుగులు ఉన్న సింగిల్ బెడ్ రూమ్‌కి 50 వేల రూపాయలు, 370 చదరపులు అడుగులు ఉన్న గదులకు 500 రూపాయలు చెల్లించేలా ప్రతిపాదనలు సిద్దం చేసి లబ్దిదారుల నుంచి మొత్తాలను మున్సిపాలిటీకి కట్టించుకున్నారు. వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడ్కో గృహాల నిర్మాణాలను పట్టించుకోలేదు. తాడిపత్రిలో సుమారు 670 మంది లబ్దిదారులను తొలగించారు. త్వరలోనే గృహాలు ప్రారంభిస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు చెప్పిన అమలుకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో జెసి ప్రభాకర్‌రెడ్డి నా ఇల్లు నా సొతం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తాడిపత్రి పుట్లూరు రోడ్‌లోని ఆర్డిటి కాలనీలో ఉన్న టిడ్కో ఇళ్ల ముట్టడి కార్యక్రమానికి తాడిపత్రి టౌన్‌లో ర్యాలీగా బయల్దేరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసేందుకు వెళ్తుంగా పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లో ర్యాలీ చేయడానికి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డు కోవడంతో తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి కార్యకర్తలు బైఠాయించారు. పోలీసులతో కొద్దిసేపు వాగ్వివాదంచేసి జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలతో మా ట్లాడుతూ ఈ కార్యక్రమం మరోసారి చేపడదా మంటూ చెప్పి తన నివాసానికిబయల్దేరడంతో సమస్యసర్దు మణిగింది.

# రైతులు మనోధైర్యంతో ఉండాలి

## తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది: మంత్రి వేణు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** ప్రకృతి పరీక్షను ఎదుర్కొనేందుకు రైతులు మనోధైర్యంతో ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ అన్నారు. సోమవారం కాకినాడ జిల్లా కాజులూరు మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వరి పంటలు కోసి ధాన్యం రాశులు పోసిన ప్రాంతాలను మంత్రి తహసీల్దార్ , వ్యవసాయశాఖ అధికారులు, విఆర్ఓ రైతు నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాటా ్లడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్ల తడిసిన ధాన్యం రైతుల నుండి కోనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాల మేలు చేసే విధంగా చర్యలు చేపట్ట ిందని, రైతులు వద్ద ఉన్న ధాన్యం అంతా కోనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు రైతులు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. వర్షం కొంచెం తగ్గిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. సంచులు, కాంట్రాక్టర్లు, లారీలు అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఏ రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. ప్రకృతి మనకు ఒక పరీక్ష పెట్టి ందని ఆ పరీక్ష ఎదుర్కొనడానికి రైతులు మనోధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు. రైతు పక్షాన ప్రభుత్వం ఉందని ఆయన తెలిపారు. అందులో భాగంగా రైతుకు ఎటువంటి కష్టం కలగకుండా బాధ్యత తీసుకున్నామని మంత్రి తెలి పారు. రైతులు ఎవరూ కూడా ఇబ్బందులు పడకూ డదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు తహసీల్దార్ సాయి సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారి అశోక్, విఏఓ, వాలంటీర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## రాజ్యసభ వైస్‌చైర్మన్ ప్యానెల్‌లో విజయసాయిరెడ్డి కొనసాగింపు

**విశాఖపట్నం, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** రాజ్యసభ వైఎస్ చైర్మన్ ప్యానెల్‌ను పునర్వ్యవస్థీకరించినట్టు సోమవారం రాజ్యసభ చైర్మన్ జగదీప్ దణ్‌కడ్ రాజ్యసభలో ప్రకటించారు. దీనిలో భాగంగా రాజ్యసభ చైర్మన్‌గా జగదీప్‌ధన్‌కడ్, డిప్యూటిచైర్మన్ హరివంశ్‌నారాయణ్,వైస్‌చైర్మన్ ప్యానెల్ సభ్యులుగా విజయసాయిరెడ్డి,డా క్టర్ సుస్మిత్‌పాత్ర, సుఖేందు శేఖర్‌రాయ్, కార్తికేయశర్మ, పులోదేవి నేతమ్, ఫాంగ్నోన్ కొన్యాక్, దర్శన సింగ్, సోనాల్ మాన్సింగ్‌లు ప్యానెల్‌లో ఉన్నారు.

# ఎపిలో 667కోట్లతో డామ్‌ల పునరుద్ధరణ

## కోటి 30 లక్షల మందిని విమానం ఎక్కించిన ఉడాన్

## రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి జవాబు



**విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** విమాన ప్రయాణం గురించి కలలో కూడా ఆలోచించని సామాన్య ప్రజలు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉడాన్ యోజన్ వల్ల విమాన ప్రయాణం చేయగలుగుతున్నారని, ఉడాన్ యెజాన్ కింద ఇప్పటివరకు కోటి 30లక్షల మంది విమాన ప్రయాణం చేశారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో 667 కోట్లతో 31 డామ్‌ల పునరుద్ధరణకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర జలశక్తిశాఖ సహాయమంత్రి బిశ్వేశ్వర్‌తుడు వెల్లడించారని ఎంపీ విజయసాయి చెప్పారు. కేంద్రం ఆమోదించిన మొత్తం 31 ప్రాజెక్టుల్లో సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ , శైలం ప్రాజెక్టు,రైవాడ రిజర్వాయర్లకు సంబంధించి ప్రభుత్వం పునరుద్ధరణ ప్రణాళికలను రూపొందించి ఇప్పటికే ప్రపంచ బ్యాంకు ఆమోదం కోసం సెంట్రల్ వాటర్ కమిషన్‌కు సమర్పించినట్లు మంత్రి తెలిపారు. డ్రిప్ ప్రోగ్రాం కింద పునరుద్ధరణ కోసం డామ్‌లను ఎంపిక చేసే బాధ్యత ఆయా రాష్ట్రాలు, ప్రాజెక్టును అమలు చేసే ఏజెన్సీలదేనని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికను పునర్నిర్మాణ పనులు చేపట్టి లీకేజీలను ఆరికట్టి తదుపరి నష్టాన్ని నివారించిందన్నారు.రాయల చెరువు డామ్‌కు సంబంధించి శాశ్వత పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ 25.20 కోట్ల బడ్జెట్‌తో ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఏపీ ప్రభుత్వం తెలిపిందన్నారు.

# సకల శుభకరం సహస్ర లింగార్చన

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ సహస్ర లింగార్చనను కార్తీక సోమవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.



# తీవ్రరూపం దాల్చిన 'మిచౌంగ్'

## తుఫాన్‌పై జిల్లా కలెక్టర్లతో సిఎం సమీక్ష

## అప్రమత్తంగా ఉండాలంటూ ఆదేశాలు

## బాధిత కుటుంబాలకు రూ.2,500లు ఆర్థికసాయం

## ధాన్యం సేకరణలో జాగ్రత్తలు తీసుకోవాలి



అంబాజీపేట మండలం ఇసుకపూడిలో నీట మునిగిన వరిచేను, రోడ్లపై రకాలతో కప్పిన వరి కుప్పలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్4,ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుఫాన్‌గా రూపు దాల్చడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కోస్తాంధ్ర తీరప్రాంతం ఆనుకుని నెల్లూరు నుండి బందరు వైపు సాగుతున్న మిచౌంగ్ తుఫాన్ మంగళవారం మధ్యాహ్నం లోపే తీరం దాటే అవకాశమున్నట్లు ఐఎండీ తెలిపింది. అత్యంత సమీపంలో దీంతో తీరప్రాంతం అల్లకల్లోలంగా మారుతోంది.ప్రస్తుతం కోస్తాంధ్ర తీరానికి అత్యంత సమీపంలో ఉన్న మిచౌంగ్ తుఫాన్ తీరానికి సమాంతరంగా 10 కి.మీ వేగంతో ముందుకు కదులుతోంది.ఇది మంగళవారం ఉదయానికి మరింత తీవ్రంగా మారబోతున్నట్లు ఐఎండీ అంచనా వేస్తోంది.దీని ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు పడుతున్నాయి.దీంతో వరి చేలు నీటమునిగాయి.పెను తుఫాన్ తీరం దాటే సమయంలో భారీ విధ్వంసం తప్పదని అంచనా వేస్తున్నారు.ఇప్పటికే తుపాన్ ప్రభావిత జిల్లాలో పాఠశాలలకు శెలవు ప్రకటించారు.తుపాన్ పరిస్థితిని బట్టి తీరప్రాంతాల్లో మత్స్యకారుల్ని వేటకు వెళ్లకుండా అదేశాలు జారీచేసారు.తుపాన్ నేపధ్యంలో తుపాన్ ప్రభావిత జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. తూర్పుగోదావరి జిల్లాకు వివేక్ యాదవ్,కాకినాడ జిల్లాకు యువరాజ్,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు విజయలక్ష్మిలను ప్రత్యేక అధికారులుగా నియమించింది.తుపాన్ పరిస్థితులపై సీఎం జగన్మోహన్‌రెడి అధికారులతో సమీక్ష నిర్వహించారు.తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో తుపాన్ ప్రభావిత జిల్లా కలెక్టర్లతో పర్చువల్‌గా పరిస్థితిని సీఎం సమీక్షించారు. తీసుకోవాల్సిన సహాయ,పునరావాస చర్యలు, ముందు జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.తుఫాన్ పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు.బాపట్ల సమీపంలో మంగళవారం సాయంత్రం తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు చెప్తున్నారని,గంటకు 110 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని,7వ తేదీ నాటికి పరిస్థితులు కుదుటపడే అవకా శాలున్నాయని తెలిపారు.జిల్లా కలక్టర్ల ఇప్పటికే నిధులు విడుదల చేసామని,అత్యవసర ఖర్చులకు ప్రతీ జిల్లాకు రూ.2 కోట్లు చొప్పున నిధులి వ్వాలని ఆదేశాలు జారీ చేసామన్నారు.ప్రతీ జిల్లాకు సీనియర్ అధికారులను నియమిం చామని, వీరంతా జిల్లా యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలు పర్యవేక్షిస్తారన్నారు.తుపాన్ ప్రభావిత ప్రాంతాలలో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందని, పశువులకూ ఉలాంటి ప్రాణనష్టం జరక్కూడదని సూచించారు.కోతకు వచ్చిన ఖరీఫ్ పంటను కాపాడుకోవడం చాలా ముఖ్యమని, పంటకోయని ప్రాంతాల్లో వరి కోతలను వాయిదా వేసుకుంటే మంచిదని తెలిపారు.దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కోసిన ధాన్యాన్ని సేకరించడంపై అధికారులు దృష్టి సారించాలని,యుద్ధ ప్రాతిపదికన తేమ,రంగు లాంటి అంశాలను పట్టించుకోకుండా యుద్ధ ప్రాతిపధికన కొనుగోలు చేయాలన్నారు.తుపాన్ ప్రభావం ఉన్న ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.తుపాన్ ప్రభా విత ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలను రక్షించ డంలోనూ.తుఫాన్ వలన,భారీ వర్షాల వలన దబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వలంటరీ,సచివాలయ వ్యవస్థ, విలేజ్ క్లినిక్,ఆర్బీకేలను వినియోగించు కోవాలన్నారు. సహయక శిబిరాలలో త్రాగునీరు, మందులు, మంచి ఆహారం అందివ్వాలని, సదుపాయాల విషయంలో ఎటువంటి లోటూ రాకూడదన్నారు. క్యాంపు నుండి ఇంటికి వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరికీ రూ.1000లు లేదా కుటుంబానికి రూ.2,500 ఇచ్చి పంపించాలని సూచించారు. క్యాంపునకు రాకుండా ఇంటిలోకి నీరు చేరిన వారికి 25 కేజీల బియ్యం, కంది పప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు కెజీ చొప్పున అందించా లన్నారు. వర్షాలు,గాలులు వలన కూలిన గుడిశెలకు రూ.10 వేలు అందించాలని,తుఫాన్ తగ్గుముఖం పట్టిన 24 గంటల్లో వలంటరీ, సచివాలయ వ్యవస్థను ఉపయోగించుకుని బాధితులను గుర్తించి ప్రభుత సహాయాన్ని అందించాలని సీఎం ఆదేశించారు. తూర్పు గోదావరి, కాకినాడ,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు ఆయా జిల్లాలోని అధికార యంత్రాగాన్ని అప్రమత్తం చేసారు. రెవెన్యూ,పోలీస్, ఎన్డీఆర్ ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను సిద్దం చేసారు. మిచౌంగ్ తుఫాన్ వలన ఏర్పడే ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసారు.

### జిల్లాకు రెడ్ అలెర్ట్

### సిబ్బందిని అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్,ఎస్పీ..

### జిల్లా ప్రత్యేకాధికారిగా విజయలక్ష్మి

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ దూసుకువస్తోంది.బలమైన ఈదురు గాలులతో ఎడతెరపిలేని భారీ వర్షాలకు నీట మునిగిన పంటను చూసిన అన్నదాతలు కన్నీరుమున్నీరు అవుతున్నారు.ఇది మరింత బలపడి డాక్టర బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాపై తీవ్ర ప్రభావం చూసుతోందని





వాతావరణశాఖ హెచ్చరించడంతో జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించారు.మిచౌంగ్ తుఫాన్ జిల్లాపై తీవ్ర ప్రభావం చూపుతోందని బలమైన గాలులతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సముద్రం నుండి కెరటాలు ఉధృతంగా ఎగిసిపడుతున్నాయి.తుపాన్ హెచ్చరికలతో పాఠశాలలకు రెండు రోజులు శెలవులు ప్రకటించారు.సీనియర్ అధికారిణి విజయలక్ష్మిని తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేకాధికారిణిగా ప్రభుత్వం నియమించింది.తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. కంట్రోల్ రూం నుండి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా,ఎస్పీ శ్రీధర్‌లు పరిస్థితిని సమీక్షించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు.

### ఉప్పాడ- కాకినాడ బీచ్ రోడ్డు రాకపోకలు నిలిపివేత

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా దయ మత్స్యకారులు, అధికారులు అప్రమత్త ంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా అన్నారు. ఉప్పాడ తీరప్రాంత గ్రామాల్లో సోమవారం ఆమె పర్యటించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తీసుకు రావాలని, అన్ని వసతులు కల్పించాలని తహసీల్దార్ జీవిఎస్ ప్రసాద్‌ను ఆదేశించారు. తుఫాను కారణంగా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుసు ్తంది. దీంతో జనజీవనం స ్తంభించింది. సముద్ర కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. మండలంలోని తీర ప్రాంతం, మత్స్యకారుల గృహాలు కోతకు గురవుతుండటంతో మత్స్యకారులు భయాందోళనలు వ్యక్తం చేసు ్తన్నారు. ఉవ్వె త్తిన ఎగిసిపడే అలల కారణంగా ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్‌లో రాకపోకలను నిలిపివేశారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కొత్త ్తపల్లి ఎస్సై పీవీసీ స్వామి నాయుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్డులో రాకపోకలు పూర్తిగా నిలిపి వేసినట్లు తెలిపారు. ప్రయాణికులు, స్థానికులు సహకరించాలని కోరారు. బీచ్ రోడ్డుకు ప్రత్యామ్నాయంగా ఉప్పాడ-పిఠాపురం, కొత్త ్తపల్లి - పందూరు రోడ్డును వినియోగించాలని సూచించారు.

# సూర్యలంక తీరంలో ఎగిసిపడుతున్న అలలు

## 48 గంటలూ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సమీక్షలో బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా



సోమవారం బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష,ఎస్పీ వకుల్ జిందాల్

**బాపట్ల రూరల్ (బాపట్ల జిల్లా), డిసెంబర్ 4,ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాను ప్రభావం బాపట్ల పై ఉన్నందున ప్రజలు బయటకు వెళ్లరాదని జిలా ్ల కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. తుఫాను నేపథ్యలో సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష,ఎస్పీ వకుల్ జిందాల్, ఎమ్మెల్యే కోనా రఘుపతిలు సూర్యలంక సముద్ర తీర ప్రాంతంలో పర్యటించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ గుడిసెలలో నివాసముంటున్న వారిని తక్షణమే పునరాస కే ంద్రాలకు తరలించాలని అధికారులను అదేశించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసామన్నారు. పంట దెబ్బతినే అవకాశం ఉన్నందున అధికారులు తక్షణమే నష్ట అంచనా నమోదు చేయాలన్నారు. గాలులు అధికంగా వీచే అవకాశం ఉన్నందున ప్రజలు బయటకు రావద్దన్నారు. లోతట్టు ప్రాంతాలుగా గుర్తించి 111 గ్రామాల్లో అధికారులు పర్యటించాలన్నారు. తుఫాను కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫానుతో రాబోయే 48 గంటలు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని శాసన సభ్యులు కోనా రఘుపతి తెలిపారు. తుఫాను కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస జగన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులకు అదేశాలు ఇస్తున్నారన్నారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తతో సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. విపత్తులను ఎదుర్కోవడానికి యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. 35 మంది ఒక బృందంగా రెండు ఎన్డీ ఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముందస్తు ప్రణాళికతో అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రత్యేక బృందాలు,జేసిబి యంత్రాలను ,వాహనాలను సిద్దంగా ఉంచామన్నారు. ఆయన వెంట ఆర్డీవో జి.రవీందర్,వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# 15 మండలాల్లో వరికి తీరని ముప్పు

## పట్టణాల్లో ఎదురెక్కిన డ్రెయిన్లు

## ముసురుతో వనామీకి ఉసురు



సముద్ర తీర ప్రాంతం పెదమైనవాని లంక గ్రామంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ రాం సుందర్ రెడ్డి

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ:** మిచౌంగ్ తుఫాను ఏలూరు,పశ్చిమ జిల్లాల్లో తీవ్రతను చూపించింది. గత రాత్రి మొదలైన వర్షం సోమవారం ఉదయం భారీగా మారింది. కుండపోతగా వర్షం కురవడంతో రెండు జిల్లాల్లో గల 15 మండలాల్లో వరికి భారీ నష్టం వాటిల్లింది. అధిక మండలాల్లో కోతలు పూర్తికాకపోవడం, కోతల ముందు తుఫాను భారీ వర్షం వదలకపోవడంతో నష్ట తీవ్రత కూడా పెరిగింది. అటు నూజివీడు డివిజన్ నుండి ఇటు బంగాళఖాతాన్ని ఆనుకుని వున్న నరసాపురం మండలం వరకు కుండపోత వర్షం రైతును చావుదెబ్బతీసింది. అధికారులకు ముఖ్యమంత్రి తడిసిన ధాన్యాన్ని కొనమని, తేమ శాతాన్ని ఏ మాత్రం పట్టించుకోవద్దని క్షేత్ర స్థాయిలో ఆదేశాలు జారిచేసిన అవి అమలుకావడానికి చాలా నిబంధనలు అడ్డుపడుతున్నాయి. వర్షం ఒకటి, రెండు రోజుల్లో వదిలితే కనీసం 50 శాతం ఖర్చులైన వస్తాయని భావిస్తున్న తరుణంలో వాన జోరు వల్ల ఆశలు ఆవిరైపోయాయి. ఎకరాకు 25 వేలు పైగానే ఖరీఫ్‌లో రైతులు పెట్టుబడి పెట్టారు. మధ్య డెల్టాలో కోతలు పూర్తయ్యా రబీకి చాలా మంది ఆకుమడులకు విత్తనాలు జల్లుకున్నారు. ఈ పరిస్థితుల్లో అవి కూడా నామరూపాల్లేకుండా పోయాయి. ఉండి, వీరవాసరం, భీమవారం, ఆకివీడు, తాడేపల్లిగుడెం, తణుకు, పెరవలి మండలాల్లో కోతలు చాలా వరకు పుర్తై ధాన్యం రాశులపై వుంది. అకాల వర్షంతో బరకాల సమస్య కూడా రైతులకు ఇబ్బందిగా మారింది. అటు కృష్ణ జిల్లాల్లో వున్న పాత మండలాలు ఇప్పుడు ఏలూరు జిల్లాల్లో కలిసాయి. ఇటు బంగాళఖాతం ఆనుకుని నరసాపురం, భీమవరం, ఆకివీడు, మొగల్తూరు మండలాలు వున్నాయి. దీంతో తుఫాను ప్రభావం రెండు జిల్లాల మీద పడింది. జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ సుందర్ రెడ్డి, ఆర్డీఓ అంబరీష్ తీర గ్రామాల్లో పర్యటించారు. పెదమైనవా నిలంక, పేరుపాలెం, కే.పి.పాలెం ప్రాంతాల్లో సహాయ శిబిరాలు ఏర్పాటు చేసారు. ప్రాథమిక వైద్య కేంద్రాలను తెరిచారు. భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ ముదునూరి ప్రసాదరాజు పరామర్శించి ధైర్యం చెప్పారు. అవసరమైనచోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయమని ఆదేశించారు. కుండపోత వర్షం వల్ల పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి దయనియంగా మారింది. వర్షపు నీరు లాగకపోవడంతో మున్సిపల్ డ్రెయిన్లు పొంగి నీరు రోడ్లపై చెరువులుగా మారింది. ఆచంట, యలమంచిలి, పాలకొల్లు ప్రాంతాల్లో వర్షపాతం భారీగా నమోదయ్యింది. పాలకొల్లులో గత రాత్రి నుండి 13 సెంటిమీటర్లు, ఆచంటలో 9 సెంటిమీటర్లు, యలమంచిలిలో 7 సెంటిమీటర్లు, నరసాపురంలో 67.6 మి.మీ. వర్షపాతం నమోదయ్యింది.అత్యధికంగా పాలకొల్లు లో వర్షం పడడంతో డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తు న్నాయి. ఈ మండలంలో కనీసం 20 శాతం కూడా వరి కోతలు పూర్తికాలేదు. అధిక వర్షపాతం వల్ల యలమంచిలి, పోడూరు, పాలకొల్లు రూరల్ మండలాల్లో పంటలను నష్టపోయారు. ముసు రుతో, చలిగాలులతో వనామి చెరువులు కూడా దెబ్బతిన్నాయి.

## ప్రభుత్వ బాధ్యతారాహిత్యంతో

# రైతులకు కష్టాలు

## తెలంగాణ రాజకీయ పరిస్థితులపై జగన్ మైండ్ బ్లాక్

## మీడియాతో టిడిపి సీనియర్ నేత బుచ్చయ్య చౌదరి

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యం, చేతగానితనంతో రైతులు తీవ్రమైన కష్టాలు అనుభవిస్తున్నారని, వరదలు, తుఫాన్లు వచ్చినా, కరవు పరిస్థితులు తలెత్తినా రైతులను ఆదుకోవాలనే కనీస స్పృహ కూడ పాలకులకు లేకుండా పోయిందని



టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆరోపించారు.సోమవారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. తుఫాన్ ప్రభావం కంటే పక్క రాష్ట్ర రాజకీయాల ఎఫెక్ట్ జగన్‌రెడ్డికి బాగా తగిలిందని అన్నారు. గోదావరని నీటిని పట్టిసీమ ద్వారా రైతులకు అందించటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో నీరు అందక వరిపైరు ఎండిపోతోందన్నారు. ఆ ప్రాంతాల్లోనే కాదని, రాయలసీమకు కూడ జగన్ ప్రభుత్వం నీరు అందించలేకపోయిందన్నారు.. రైతుల గురించి ఆలోచించకుండా,వ్యవసాయం గురించి పట్టించుకోకుండా, నాగార్జునసాగర్ డ్యామ్‌పై కావాలనే నాటకాలు ఆడారని దుయ్యబట్టారు. నీటి కేటాయింపులకు సంబంధించిన ఇండెంట్ పెట్టకుండానే, పోలీసుల్ని డ్యామ్‌పైకి పంపి యుద్ధవాతావరణం సృష్టించారని ఆరోపించారు.

ప్రభుత్వం ఈ పని చేయకముందు, ప్రకాశం జిల్లాకు కనీసం మం చినీరు కూడ అందించలేకపోయిందన్నారు. ధాన్యం తడకుండా జగన్‌రెడ్డి రైతులకు టార్పాలిన్ పట్టాలు కూడ అందించలేదన్నారు. ఎన్ని ఆర్బీకేలు, ఎందరు అధికారులు రైతుల కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారో సిఎం చెప్పాలని డిమాండ్ చేశారు. తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై ఉందని, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టలేదన్నారు. యంత్రాంగాన్ని సమాయ తనతం చేయటంలో విఫలమైందని దుయ్యబట్టారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలకు కోటి రూపాయలు చొప్పున నిధులు విడుదల చేస్తే రైతుల సమస్యలు తీరిపోతాయా? అని ప్రశ్నించారు.. వరిపైరు కోతకొచ్చిందని, కొన్ని చోట్ల తుఫాన్ హెచ్చరికలతో రైతులు హార్వెస్టర్లతో ధాన్యం కుప్పలు పోసేశారని తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.